చదివేవానికి కథలు, సీరియల్స్
జ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సింధ్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్ర?
వెంటనే కొని చదవండి...
బాలల మనోరంజని బాలరంజని

సంపుటం: 77 సంచిక: 260 — విదయం * — హైదరాబాదు శుక్రవారం 21-12-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రి వది పైసలు అదనం)

కొత్తకాబినెట్ ప్రమాణం నేడే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్ రెడ్డి రేపు 24మంది మంత్రులను తొలివిడతగా చేర్చుకోనున్నట్లు తెలిసింది.

రేపు ఉదయం 12గంటలకు 24మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిసింది.

మొత్తం కాంగ్రెస్ శాసనసభ్యులను అందరిని రేపు ఉదయానికి నగరంలో ఉండవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది.

వివిధ జిల్లాలకు చెందిన 24మంది ఎమ్మెల్యేలను వెంటనే నగరానికి రావలసిందిగా సాధారణ పాలనశాఖ నుంచి టెలిఫోన్లద్వారా సమాచారం వెళ్ళినట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది.

ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి రేపు మంత్రుల ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేయవలసిందిగాను ఎమ్మెల్యేలందరిని హైదరాబాద్‌కు రప్పించడానికి వెంటనే చర్యలను తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

పార్టీ అధిష్టానవర్గంతో మంత్రివర్గసభ్యుల జాబితాను ఖరారుచేసిన వెంటనే ఈ రోజు రాత్రికిగాని లేక రేపు ఉదయానికి ముఖ్యమంత్రి నగరానికి రావచ్చునని అంటున్నారు.

ఈరోజు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో మంత్రివర్గం సభ్యుల విషయంపై సుదీర్ఘంగా చర్చించి ముఖ్యమంత్రి నగరానికి వస్తారు.

మంత్రివర్గంలో ఎవరెవరిని తీసుకోవాలనే విషయంపై మాజీ కేంద్రమంత్రులు శ్రీయుతులు పి.శివశంకర్, పి.వి.నరసింహారావు, జలగం వెంగళరావుతో ముఖ్యమంత్రి చర్చలు జరపడం పూర్తయిందని ఇక్కడకు సమాచారం అందింది. పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి, కావూరు సాంబశివరావు ప్రభృతులు కూడా ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ రెడ్డితో చర్చలు జరిపి తమ అనుయాయులను మంత్రివర్గం జాబితాలో చేర్చినట్లు పార్టీవర్గాల ద్వారా తెలిసింది. జిల్లాలో ఉన్న దాదాపు 30మంది శాసనసభ్యులు ఈరోజు ఉదయం నగరానికి వచ్చారు. మరో 45మంది శాసనసభ్యులు ఢిల్లీలో మంత్రి పదవులకై అధిష్టానవర్గంపైన, మాజీ కేంద్రమంత్రులపైన ఒత్తిడిచేస్తూ ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. ఢిల్లీలో ఉన్న దాదాపు 45 మంది శాసనసభ్యులలో దాదాపు 20మంది ఈరోజు నగరానికి వస్తున్నట్లు తెలిసింది. మిగిలినవారు శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు చేరుకుంటారు.

వివిధ జిల్లాల నుంచి శుక్రవారం ఉదయానికి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలంతా నగరానికి వస్తున్నట్లు తెలిసింది. పాత ఎమ్మెల్యేక్వార్టర్స్, న్యూఎమ్మెల్యే క్వార్టర్స్ అంతా ఎమ్మెల్యేల అనుయాయులు, మద్దతుదారులతో సందడిగా ఉంది.

రేపు ఉదయానికి జిల్లాలనుంచి టూరిస్టులస్సులలో మరికొంతమంది ఎమ్మెల్యేలు నగరానికి రావడానికి సన్నాహాలు

(మిగతా 7వ పేజీలో)

రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్‌తో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్ రెడ్డి.

షెవర్డ్‌నాడ్జె రాజీనామా

మాస్కో, డిసెంబరు 20: సోవియట్ విదేశాంగమంత్రి ఎడ్వర్ ఎ.షెవర్డ్‌నాడ్జె తమ పదవికి రాజీనామా చేశారు. సోవియట్ యూనియన్ స్వతంత్రప్రతిపత్తికల రాష్ట్రాల సమాఖ్యగా కలిపి ఉంచడానికి 'సుప్రీంసోవియట్' ప్రయత్నిస్తున్న సమయంలో అధ్యక్షుడు గొర్బచేవ్ కుడిభుజంగా వ్యవహరిస్తున్న షెవర్డ్‌నాడ్జె రాజీనామా చేయడం పలువురికి ఆశ్చర్యం కలిగించింది.

సోవియట్ యూనియన్‌లోనియంతృత్వం రాబ్యమేలనందని కాంగ్రెస్ ఆఫ్ పీపుల్స్ డిప్యూటీస్ రాజీనామాను ప్రకటిస్తూ షెవర్డ్‌నాడ్జె చెప్పారు. 'నియంతృత్వానికి మీరు అవకాశమిస్తే నియంత ఎవరు అవుతారో చెప్పలేము' అని ఆయన హెచ్చరించారు.

గోర్బచేవ్‌కు నియంతృత్వ అధికారాల నిచ్చే చట్టాలను ఆమోదించవద్దని షెవర్డ్‌నాడ్జె పార్లమెంటుకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనను తన జీవితకాలంలోనే అతి చిన్నదైన, విషాదకరమైన దానిగా ఆయన అభివర్ణించారు. సోవియట్ విదేశాంగమంత్రి ప్రకటనతో పార్లమెంటు సభ్యులందరూ నిశ్చేష్టులయ్యారు.

వోటింగ్ ఒటన్ వత్తిన వెంటనే అది గోర్బచేవ్ భవితవ్యాన్ని మాత్రమే కాక పెరిస్త్రోయికా, ప్రజాస్వామ్యాల స్థితిని కూడా తేటతెల్లం చేస్తుందని షెవర్డ్‌నాడ్జె అన్నారు. 'నేను గోర్బచేవ్ స్నేహితుణ్ణి ఆయన ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంస్కరణలను నేను సమర్థిస్తాను. అంతర్జాతీయ రంగంలో మేం

(మిగతా 7వ పేజీలో)

బోఫోర్స్‌విచారణకు సుప్రీంకోర్టు స్టే

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: బోఫోర్స్ సమస్యపై ఢిల్లీ హైకోర్టులో జరుగుతున్న విచారణ కార్యక్రమాలన్నింటిని సుప్రీంకోర్టు నిలిపివేస్తూ గురువారం ఉత్తర్వు చేసింది.

జనతాదళ్ న్యాయవాది శ్రీ ప్రశాంత్‌భూషణ్ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అడ్మిట్ చేసుకుంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రంగనాథమిశ్రా, న్యాయమూర్తి శ్రీ పి.బి.సావంత్ ఢిల్లీ హైకోర్టులో విచారణ కార్యక్రమాలను నిలిపివేస్తూ 'స్టే' ఉత్తర్వు జారీ చేశారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.కె.చావ్లా బోఫోర్సు కేసులో ఎఫ్.ఐ.ఆర్.ను కొట్టివేసే ప్రశ్నపై తనంతకు తానుగా జారీ చేసిన నోటీసుతో విచారణ కార్యక్రమాలకు పూనుకున్న సంగతి తెలిసిందే.

ట్రయల్‌కోర్టు విచారణల్లో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చావ్లా 'అక్రమాల' విషయంలో ఇచ్చిన తీర్పుపై కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 'స్టే' ఇచ్చారు. సంబంధిత పార్టీలకు నోటీసులు జారీ చేసి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కేసు విచారణను జనవరి 10కి వాయిదా వేశారు.

సీనియర్ న్యాయవాది శ్రీ రామ్‌జెఠ్మలానీ సుప్రీంకోర్టులో వాదిస్తూ, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చావ్లా పేర్కొన్న 'అక్రమాల'పై ఇచ్చిన తీర్పులను 'స్టే' చేయకపోతే వాటిని స్విస్ కోర్టులలో వాడుకోవడం జరుగవచ్చని, ఫలితంగా తుపాకుల కొనుగోలు వ్యవహారంలో దర్యాప్తుకు ఇబ్బంది కలుగవచ్చునని అన్నారు.

అందుమీదట సుప్రీంకోర్టు న్యాయమూర్తులు హైకోర్టు న్యాయమూర్తి తీర్పులపై 'స్టే' ఇచ్చారు.

అసెంబ్లీసమావేశపర్చండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20: నగరంలో పెచ్చరిల్లిన హత్యాకాండ, తదనంతరం రాష్ట్ర ప్రభుత్వంలో జరిగిన మార్పుల దృష్ట్యా రాష్ట్ర శాసనసభను వీలయినంత తొందరలో సమావేశపర్చాలని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. నేడు తెలుగుదేశం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కూడా ఎదో కంటితుడుపు వ్యవహారంలా పాతబస్తీని పర్యటించి వెంటనే ఢిల్లీకి వెళ్లిపోయారని ఆయన విమర్శించారు.

'దేశం' డిమాండ్

నిత్యావసర వస్తువుల పంపిణీలో జరిగిన లోపాలపై తామునిన్న జరిపిన ధర్నా తర్వాత పరిస్థితికాస్త మెరుగుపడిందని ఆయన అన్నారు. బాధితులందరికీ ఒక నెలరేషన్ ఉచితంగా ఇవ్వాలని ఆయన పార్టీ రాష్ట్ర కార్యవర్గం శ్రీ ఎన్టీఆర్ అధ్యక్షతన సమావేశం అయిందనీ, ఆ సమావేశంలో నగర పరిస్థితిని సమీక్షించడం జరిగిందనీ ఆయన తెలిపారు.

నగరంలో పరిస్థితి క్రమంగా చల్లబడుతుంటట్ల శ్రీ చంద్రబాబు నాయుడు వార్తం ప్రకటించారు. అయితే పాతబస్తీలోని కర్ఫ్యూ ప్రాంతాల్లో నిత్యావసరవస్తువుల పంపిణీ సక్రమంగా జరగడంలేదనీ, ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందనీ నూతన ముఖ్యమంత్రి శ్రీ డిమాండ్ చేశారు.

పాతబస్తీలో అరెస్టయిన గుండాలను విడిపించడానికి ఇప్పటికే కొందరు కాంగ్రెస్‌వారు పోలీసులపై వత్తిడి తెస్తున్నారనీ శ్రీ చంద్రబాబునాయుడు తెలిపారు. అలాగే పాతబస్తీలో ఆయుధాల స్వాధీనం పూర్తిగా జరగలేదనీ, గుండాలు వాడినవాహనాలవల్ల వారు కాంగ్రెస్ నాయకుల అనుచరులని తెలుస్తున్నదనీ, ఈ విషయంపై పోలీసులు పూర్తి వివరణ ఇవ్వాలనీ ఆయన డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనలపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీ చెన్నారెడ్డి ఒక్క ఏడాదిలో చేసిన అక్రమాలపై బత్కమ్మకుంట, పాకేటేట, మహబూబ్ మేన్షన్ తదితర కుంభకోణాలపై ముఖ్యమంత్రినికలిసి ఫిర్యాదు చేస్తామనీ, ఈ విషయాలన్నీ ఒక నెలలో పరిష్కరించాలనీ, చెన్నా అవినీతి అక్రమాలన్నీ, బెటాలియన్లనీ శ్రీ చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీయుతులు అశోకగజపతిరాజు, కళావెంకట్రావ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో సజీవదహనం

హైదరాబాద్, డిసెంబర్ 20: బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలంరాయ్ ఈఎస్ఐ సమీపంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తిని కొందరు దుండగులు పెట్రోలుపోసి కాల్చివేసినట్టు పోలీసులు తెలిపారు.

మృతదేహం బాగా కాలిపోవడంతో ఎవరైనది గుర్తించడం కష్టంగా వుందని ఇన్‌స్పెక్టర్ శ్రీ కరుణవీరన్లా తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఇది ఇలా వుండగా బాలంరాయ్ ప్రాంతంలో గత మూడురోజుల కాలంలో వరుసగా రెండు సంఘటనలు జరగడంతో ఆ ప్రాంతప్రజలు భయాందోళనలు వెలిబుచ్చారు. మూడురోజుల క్రితం నిద్రపోతున్న శ్రీ మధు అనే వ్యక్తిని ఇద్దరు దుండగులు తాళ్ల వెంకటేష్, సుభాకర్ అనే ఇరువురు దుండగులు ఇనుపచువ్వలతో దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు.

వంకాయలు కే.జీ. ఎంత...?
"కాస్సేపాగండి! రేడియోలో గల్ఫ్ సంక్షోభం వార్తలు వచ్చాక రేటు చెబుతా...!"

నక్సల్స్‌పై కాల్పులు ఆరుగురుహతం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20(నవవార్త): అచ్చంపేటలో నక్సలైట్లు తలపెట్టిన బహిరంగసభను విఫలం చేసే ప్రయత్నంలో భాగంగా పోలీసులు పాలిశెట్టిపల్లి వద్ద నక్సల్ సానుభూతిపరులపై కాల్పులు జరిపినట్లు అనధికారవర్గాల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఈ కాల్పులలో ఆరుగురు చనిపోయారని, నల్లురు గాయపడ్డారని ఆ వర్గాలు వివరించాయి. ఇదిలా వుండగా కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధంలోవున్న ముగ్గురు రైతుకూలీ సంఘం కార్యకర్తలను విడుదలచేయించడానికి మూడు వేలమంది ఆ పోలీస్‌స్టేషన్‌పై దాడిచేసినట్లు తెలియవచ్చింది. వారు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వున్న ఒక జీప్‌ను, ఒక స్కూటర్‌ను దగ్ధం చేశారు. అయితే అధికారవర్గాలు ఈ సమాచారాన్ని ఇంకా ధృవీకరించవలసి వుంది.

కానిస్టేబుల్ కిడ్నాప్

నేటి ఉదయం పీపుల్స్‌వార్ నక్సలైట్లు మహబూబ్‌నగర్ జిల్లాలోని "మద్దుల్" గ్రామానికి చెందిన ఒక పోలీస్ కానిస్టేబుల్‌ని అపహరించుకుపోయారు. అయితే తమ నిర్బంధంలో వున్న వంగూరు మండలంలోని ఒక గ్రామసర్పంచ్ శ్రీ సుబ్బారెడ్డిని తెల్లవారుఝామున విడుదల చేశారు. ఆయన చేతవారు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్.వి.సుబ్రహ్మణ్యాన్ని ఉద్దేశించి ఒక లేఖ పంపారు.

ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తే తమ వద్ద బందీలుగా ఉన్నవారిని హతమా

(మిగతా 7వ పేజీలో)

జాతివివక్షకు స్వస్తి చెప్పండి!

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 20: దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష విధానాన్ని అంతమొందించవలసిందిగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తెల్ల జాతి ప్రభుత్వ నాయకులకు పిలుపునిచ్చింది. ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంఘం జాతి వివక్ష విధానానికి వ్యతిరేకంగా రూపొందించిన నాలుగు పేజీల ముసాయిదా తీర్మానాన్ని 159 దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన ఎనిమిది తీర్మానాలలో రెండింటికి ఏకాభిప్రాయ ఆమోదం లభించగా, ఆరింటికి ఓటు ద్వారా ఆమోదం లభించింది. వీటన్నింటిని భారతదేశం ఆమోదించింది. కొన్నింటి ప్రతిపాదితులలో భారత్ కూడా వుంది.

జాతి వివక్షలేని సమైక్య ప్రజాస్వామిక సమాజం ఏర్పాటుకు దక్షిణాఫ్రికా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి అసెంబ్లీ తన మద్దతును పునరుద్ఘాటించింది.

జాతివివక్ష విధాననిర్మూలనకు ప్రిటోరియా సూచనలను అసెంబ్లీ ప్రస్తావించింది. తమ దేశంలో సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకునేందుకు దక్షిణాఫ్రికా ప్రజలు చేస్తున్న ప్రయత్నాలకు అసెంబ్లీ పూర్తి మద్దతును ప్రకటించింది.

దక్షిణాఫ్రికా పాలకవర్గానికి, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు మధ్య సంభాషణలు జరగడంవల్ల అసెంబ్లీ హర్షం వ్యక్తం చేసింది. ఈ రెండింటికీ మధ్య కుదిరిన ఒప్పందాలను శీఘ్రంగాను పూర్తిగాను అమలుపరచాలని అసెంబ్లీ పిలుపునిచ్చింది.

దక్షిణాఫ్రికాకు చమురు నిషేధం అమలుపరచాలని 13 దేశాలు చేసిన ప్రతిపాదనలకు 125 దేశాలు అంగీకారం తెలుపగా అమెరికా, బ్రిటన్ వ్యతిరేకించాయి. జపాన్, బోట్స్‌వానా, పోలండ్, రుమేనియాలతోసహా 19 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

దక్షిణాఫ్రికా నుంచి బొగ్గును, బంగారాన్ని దిగుమతి చేసుకోవడంపై నిషేధం విధించాలన్న 30 దేశాల ప్రతిపాదనను 115 దేశాలు అంగీకరించగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ జపాన్ లతోసహా 11 దేశాలు వ్యతిరేకించాయి. 19 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

దక్షిణాఫ్రికాకుగాను ఐక్యరాజ్యసమితి ధర్మవిధికి సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ 29 దేశాలు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఈ తీర్మానాన్ని ఓటుకు పెట్టకుండానే ఆమోదించారు. ఈ ప్రతిపాదనను మనదేశం కోస్పాన్సర్ చేసింది.

దక్షిణాఫ్రికాకు సమితి పిలుపు

మిలిటరీ ఇంటెలిజన్స్‌తోసహా కంప్యూటర్లుగాని, సాంకేతిక పరికరాలుగాని దక్షిణాఫ్రికాకు ఎగుమతి చేయడాన్ని నిషేధిస్తూ 26 దేశాలు చేసిన తీర్మానానికి అనుకూలంగా 116 ఓట్లు పడగా అమెరికా, బ్రిటన్‌లు వ్యతిరేకించాయి. స్వీడన్, ఇటలీ, బల్గేరియా, జెకోస్లోవేకియా, పోలండ్, రుమేనియాలతోసహా 29 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

దక్షిణాఫ్రికా, ఇజ్రాయిల్ మధ్య అణ్వస్త్ర సైనిక సహకారాలను ఖండిస్తూ 21 దేశాలుచేసిన ప్రతిపాదనకు అనుకూలంగా 99, వ్యతిరేకంగా 28 ఓట్లురాగా 19 దేశాలు తటస్థవిధానాన్ని అవలంబించాయి.

జాతివివక్షవిధానాన్ని బహిష్కరిస్తూ 42 దేశాలుచేసిన తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకించగా 113 దేశాలు ఆమోదం తెలిపాయి. 26 దేశాలు తటస్థంగా ఉన్నాయి.

స్వేచ్ఛారాజకీయ కార్యకలాపాలను అనుమతించి సంభాషణలతో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయవలసిందిగా ఐక్యరాజ్యసమితి దక్షిణాఫ్రికాను కోరింది.

అన్ని అణచివేత చట్టాలను రద్దుచేసి విచారణలేకుండా నిర్బంధంలోకి తీసుకోవడాన్ని నిషేధించాలని, అలాగే ప్రవాసంలోకి వెళ్లిన రాజకీయపార్టీలన్నీ తిరిగి రంగంలోకి రావడానికి వీలుకల్పించాలని అసెంబ్లీ ప్రిటోరియాకు విజ్ఞప్తి చేసింది.

రాజకీయ ఖైదీలందరినీ విడుదలచేయాలని, జాతి వివక్ష వ్యతిరేక ఆందోళన విరమణకు అవకాశం కల్పించాలని అసెంబ్లీ కోరింది.

అగ్నివేశ్ ఆరోపణ

కాంగ్రెస్ ఎమ్మెల్యేల కిరాతకం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: జంటనగరాల్లో జరిగిన మతకల్లోలాలగూర్చి పొరుగురాష్ట్రానికి చెందిన హైకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని బందువాముక్తి మోర్చా నాయకుడు స్వామి అగ్నివేశ్, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ కన్నాభిరాన్ రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌కు విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంకాలం జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మతకల్లోలాల సందర్భంగా పక్షపాతపైశాచిని అవలంబించిన పోలీసులచే నిర్బంధ పదవీవిరమణ చేయించాలని శ్రీ అగ్నివేశ్, శ్రీ కన్నాభిరాన్ కోరారు. ఈమేరకు వారు గవర్నర్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని కూడా సమర్పించారు. మతకల్లోలాలు జరుగుతున్న తరుణంలోనే ముఖ్యమంత్రి పదవి నుంచి శ్రీ చెన్నారెడ్డిని తప్పించడానికి కొందరు అసమ్మతివాదులు దౌర్జన్యకాండకు పాల్పడి పెక్కుమంది ప్రాణాలను బలిగొన్నారని శ్రీ అగ్నివేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్(ఐ)కి చెందిన శాసనసభ్యులు శ్రీ సుధీర్‌కుమార్, శ్రీ ముకేష్ తమ అనుచరులతో హింసాకాండను పుష్టించారని శ్రీ అగ్నివేశ్ ఆరోపించారు. వీరికి తోడుగా రంగారెడ్డి జిల్లాకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సుజాత్‌అలీ కూడా సహకరించారని ఆయన పేర్కొన్నారు. మతకల్లోలాలలో పెక్కుమంది ప్రాణాలు కోల్పోయినా ప్రధాని శ్రీ చంద్రశేఖర్ కేంద్రబృందాన్ని పంపకపోవడంవల్ల ఆయన విమర్శించారు.

ముషీరాబాద్‌లో మళ్లీకత్తిపోట్లు: ఒకనిమృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: ముషీరాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం జరిగిన కత్తిపోటు సంఘటనలో ఒకవ్యక్తి మరణించినట్టు పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధి ఆసుపత్రికి తరలించారు.

నివాసంన్యూఎమ్మెల్యేక్వార్టర్స్

అయ్యప్పదుస్తుల్లో పాతబస్తీ హంతకులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: పాతనగరంలో మారణకాండకు పాల్పడుతున్న దుండగులలో దాదాపు 20 మంది గత 15 రోజుల నుంచి స్వామిఅయ్యప్ప దుస్తులతో న్యూఎమ్మెల్యే క్వార్టర్సులో ఉంటున్నారని వారివద్దకు కాంగ్రెస్ నాయకులు రాత్రిసమయాలలో వచ్చి పోతున్నారని అసెంబ్లీలో సి.పి.ఐ. నాయకుడు శ్రీ పువ్వాడనాగేశ్వరరావు రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ వంకాసత్యనారాయణ ఆరోపించారు.

ఈరోజు వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్వామిఅయ్యప్ప దుస్తులతోవున్న దుండగులు న్యూఎమ్మెల్యే క్వార్టర్సులోని 5, 7, 9, 11 నెంబర్లుగల గదులలో ఉంటున్నారని జీపులు, కార్లలో వారు ఆయుధాలను తీసుకుని రాత్రిసమయాలలో రావడం, పోవడం జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ నాయకులు వారిని కలుస్తూ ఆహారం తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు.

ఈ విషయాన్ని తాము పోలీసుల దృష్టికి తీసుకువచ్చామని వారు చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న తరువాత పాతనగరంలో హింసాకాండ, కత్తిపోటుసంఘటనలు తగ్గిపోవడానికి గల కారణాలు ఏమిటని వారు ప్రశ్నించారు.

పాతనగరంలో మారణకాండకు బాధ్యులెవరో ప్రభుత్వం ఇప్పటివరకు గుర్తించలేక పోయిందని ఇందుకు బాధ్యులైనవారిని అరెస్టుచేయలేక పోయిందని, న్యాయవిచారణలో ఈవిషయాలు వెల్లడిఅవుతాయని వారు అన్నారు.

మతఘర్షణలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు ఆరోపించారు.

పాతనగరంలో తొలుత బి.జె.పి, మజ్లిస్ పార్టీలు కావాలని మతఘర్షణలు సృష్టిస్తే కాంగ్రెస్‌పార్టీలోని వర్గాలు మురాలు వాటికి ఆజ్యం పోసాయని వారు విమర్శించారు.

ప్రమాణస్వీకారం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 7 భి మంత్రుల జాబితా పార్టీ అంతర్గత వివాదాలవల్ల ఢిల్లి వెళ్ళి అక్కడేవుంటే రాష్ట్రంలో పరిపాలన శాంతిభద్రతలను ఎవరు చూస్తారని వారు ప్రశ్నించారు.

రాజకీయ న్యాయబుద్ధిగల వారినే మంత్రివర్గంలోకి తీసుకోవడం సముచితంగా ఉండుందని తాము ముఖ్యమంత్రికి సలహా ఇచ్చినట్లు వారు తెలిపాయి.

తాము 18వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిని కలిసామని మండలాల రద్దు విషయాన్ని పునర్‌పరిశీలించాలని గ్రామాధికారుల నియామకం విషయంలో పాతపద్ధతి ప్రవేశపెట్టవద్దని తాము కోరామని వారు తెలిపారు.

నగరంలో శాంతిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని, దిగజారిన శాంతిభద్రతలను పరిరక్షించాలని తాము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు.

తాము పాతనగరంలో ఘర్షణలు జరిగిన కార్వాన్, చంద్రాయణగుట్టా, వాదర్‌నాదర్,ఆలీజేగ్ ప్రాంతాలను సందర్శించామని బాధితులను పరామర్శించామని బాధితులకు సహాయం సక్రమంగా అందడంలేదని వారు ఫిర్యాదుచేసినట్లు సి.పి.ఐ. నాయకులు తెలిపారు.

మెదక్‌లోకత్తిపోటు ఆస్తులదగ్ధం

మెదక్, డిసెంబర్ 20: మెదక్ పట్టణంలో రెండు వర్గాలకు మధ్య జరిగిన ఘర్షణ హింసాచర్యల ఫలితంగా పెద్దఎత్తున అగ్నిప్రమాదం జరిగింది. అయిదు గడ్డివాములు, రెండు గుడిసెలు, ఒక దుకాణాన్ని ఒక వర్గంవారు తగులబెట్టగా, దాదాపు 70 వేల రూపాయల నష్టం సంభవించినట్లు ఆ ఆస్తులు కోల్పోయినవారు చెప్పారు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో మెదక్ పట్టణంలో ఉద్రిక్తపరిస్థితి నెలకొనివుంది.

కాగా, బుధవారం రాత్రి ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురయ్యాడు, అతనిని ఆసుపత్రిలో చేర్పించారు.

గురువారంనుండి ఈ నెల 31వ తేదీవరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు హింసాచర్యలను అరికట్టేందుకు అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు.

సంతకము చేయు ముద్దు
వేలిముద్రవేయుట ఇకవద్దు

తిరుమలలో భారీ ఏర్పాట్లు

తిరుమల, డిశంబరు 20: (నవవార్త): 1991 జనవరి 1 క్రొత్త సంవత్సరం సందర్భంగా శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం కోసం అనేక ఏర్పాట్లు చేస్తున్నట్లు టి.టి.డి. పౌర సంబంధాల శాఖాధికారి డాక్టర్ రావూరి సూర్యనారాయణమూర్తి తెలిపారు. డిసెంబర్ 24 నుండి జనవరి 3వరకు తిరుమలలో యాత్రికులు ముందుగనే కాటేజీలను రిజర్వ చేసుకునే పద్ధతి రద్దు చేసామని ఏరోజుకారోజు ప్రాధాన్యతా క్రమంలో యాత్రికులకు వసతి గృహాలను ఇస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 2వరకు హారతి సేవ, కళ్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, ఉఞ్ఞల సేవ తదుపరి కార్యక్రమాలన అనుమతింపబడవని ఆయన తెలిపారు.

కొత్త ఏడాదిలో యాత్రికుల రద్దీ

సర్వదర్శనం జనవరి 1వ తేదీ 3గంటల నుండి ప్రారంభమవుతుంది సాధారణ క్యూ వైకుంఠం క్యూ, కాంప్లెక్స్ నుండి ప్రారంభమవుతుంది. ప్రత్యేక దర్శనం క్యూ ఎల్.పి. షెడ్ నుంచి ప్రారంభమవుతుంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు శేషాద్రినగర్ సబ్ ఎన్‌క్వయిరీ ఆఫీసు ఎదుట టి.టి.డి బస్ స్టాప్ నుండి ప్రవేశం కలదు ప్రత్యేక దర్శనంకు ఫిల్టర్ హౌస్ నుంచి ప్రవేశం కలదు. ప్రత్యేక దర్శనం కోసం రు. 25 టికెట్లను శ్రీ వరాహస్వామి దేవాలయం వద్ద విక్రయిస్తారు.

డిసెంబర్ 31న సాయంత్రం 6గంటల నుంచి కన్యా కాంప్లెక్స్‌తో పాటు ఎ.పి. షెడ్ల వద్ద కూడా భక్తులకు ప్రవేశం లేదు. డిసెంబర్ 31, జనవరి 1న ఇ. డబ్లు. సత్యం, సంపుటల్ వీధి, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌ల వద్ద కూడ చెప్పుల కేంద్రంను ఏర్పాటు చేసారు. క్యూ కాంప్లెక్స్, పి.పి. షెడ్ల బయట యాత్రికులకు ఆహార సరఫరా చేస్తారు. క్యాలండర్లు, క్యాసెట్‌లను కేంద్ర విహారణ, కళ్యాణకట్ట, అస్థానమండలం, శేషాద్రి నడుస్తు హోటు వద్ద విక్రయిస్తారు. లడ్డుల కౌంటర్‌లను కేంద్ర విహారణ కార్యాలయం, ఎస్.వి. గెస్టు హౌస్, అస్థాన మండపం వద్ద ఏర్పాటు చేసారు. కేంద్ర విహారణ కార్యాలయం వద్ద, విజిలెన్స్ గార్డు అధికార్లు కార్యాలయం, ఫిల్టర్ హౌస్, రాగిమను, బేదన్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నర్సింగ్ సెంటర్‌లను పని చేస్తాయి. క్యూ కాంప్లెక్స్, పి.పి. షెడ్ల వద్ద 24గంటలు వైద్య సదుపాయాలు కల్పించారు.

డిసెంబర్ 31, జనవరి 1న వాహనాల రాకపోకల గురించి రెండు ఘట్టాలను తెలిపి వుంచుతారు. క్యూ కాంప్లెక్స్, ఎస్.పి. పైక్కూలు గ్రౌండ్స్, పేర్నిదేవి తోట, ఫిల్టర్‌హౌస్, రాంబాగీచా గెస్టుహౌస్, నురపురం తోటవద్ద ఉచిత కారు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తారు. తిరుమలకు వచ్చే వాహనాలను అదుపు చేసేందుకు పాపనాశనం రోడ్డు, గోసాల, మైసూరు సత్యం, నారాయణగిరి, టి.బి.సి. శంకుమెట్టు, శేషాద్రినగర్‌ల వద్ద వన్‌వే ట్రాఫిక్ ఏర్పాటు చేస్తారు. శ్రీవారి దర్శనం క్రమబద్ధతతో శాంతియుతంగా చేసుకుని టి.టి. దేవస్థానం వారికి భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

విద్యుత్ లైన్ల నిర్మాణంలో భారీ కుంభకోణం?

నూజివీడు, డిశంబరు 20: (నవవార్త): విజయవాడ నుండి విశాఖపట్టణమునకు క్రొత్తగా యన్.టి.పి.సి. వారు చేస్తున్న హెచ్.పి. విద్యుత్ లైన్ల నిర్మాణంలో నూజివీడు ప్రాంతంలో భారీ ఎత్తున నిధులు దుర్వినియోగం అయినట్లు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ వై. ఎస్.ఆర్. చౌదరి స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. మునుమూరు మండలంలోనే సుమారు 2 లక్షల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లు దీనిపై తాను రుజువు చేయడానికి కూడా సిద్ధం అని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎన్.టి.పి.సి., రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ఈ విధంగా నిధులు దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు. హెచ్.టి. లైన్లకోసం పొలాలలో స్తంభాలు వేసే సందర్భంలో రైతులకు జరిగే పంట నష్టం విలువ లెక్కించే నష్టపరిహారం కొట్టిన ఉంటే దానిని రెవెన్యూ అధికారులు పెద్దమొత్తంలో విలువకట్టి చూపి చేయడంతో యన్.టి.పి.సి. ఇచ్చే ఆ మొత్తాన్ని వాస్తవంగా రైతుకు జరిగిన నష్టం రైతుకు చెల్లించి మిగిలిన దానిని రెవెన్యూ, యన్.టి.పి.సి. అధికారులు సమానంగా పంచుకొన్నారని ఆయన ఆరోపించారు. యన్.టి.పి.సి, రెవెన్యూ అధికారుల స్తంభాలు వేసిన ఆయన పంటభూములను పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడికాగలవని ఆయన అన్నారు. ఈ విషయాలను వాస్తవ రూపంగా చేసి పరిశీలించాలని ఆయన కోరారు.

వై.ఎస్.ఆర్.: చౌదరి ఆరోపణ

విద్యార్థులకు ఖగోళశాస్త్రంపై ఆసక్తి కల్పించాలి

హన్మకొండ, డిశంబరు 20::(న.వా.) పిల్లలకు ఖగోళశాస్త్రంపట్ల ఆసక్తి కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ బి.పి. ఆచార్య హితవు చెప్పారు.

వరంగల్ హిందూజా ప్రతాపరుద్ర మున్సిపల్ ప్లానిటోరియం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకోసం ఒక్కరోజు నిర్వహించిన ఖగోళశాస్త్ర అంశాల ఓరియంటేషన్ కోర్సు ప్రారంభ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఖగోళ శాస్త్ర విజ్ఞానం ఉపాధ్యాయులకు ఎన్నో రోజులనుండి ఓరియంటేషన్ కోర్సు ద్వారా ప్రయత్నిస్తున్నప్పటికి ఇప్పుడు సమయం లభించిందని శ్రీ ఆచార్య అన్నారు.

ఈ ఓరియంటేషన్ కోర్స్ కాకుండా ఉపాధ్యాయులు తమ తమ పాఠశాల విద్యార్థులను తీసుకొని రావడానికి మొదట తమకు తెలియజేస్తే తాము బస్సు సౌకర్యం కల్పించగలమని కలెక్టర్ తెలిపారు.

సుమారు యాభైలక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన నక్షత్రశాలను వినియోగించుకోలేక పోవడం వల్ల శ్రీ ఆచార్య ఆవేదన వ్యక్తం చేశారు.

వరంగల్‌లో సైన్స్ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరి చేసిందని వరంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ప్రసాద్‌రాజు తెలిపారు. అందులో 40 లక్షల రూపాయలు విడుదల అయ్యాయని ఆయన తెలిపారు. నక్షత్రశాలకు తగిన ప్రచారం చెయ్యటంలేదని ఆయన ఆరోపించారు.

ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెంది పరికరాలెన్ని ఉన్నప్పటికి ఖగోళ శాస్త్రంపై శ్రద్ధ చూపించేవారి సంఖ్య చాలా తక్కువైందని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ జఫర్ నిజాం అన్నారు. ఉపాధ్యాయులకు ఖగోళ విజ్ఞానం కల్గి ఉండాలని ఆయన అన్నారు.

ప్లానిటోరియం డైరెక్టర్ శ్రీ భరత్ కుమార్ రెడ్డి స్వాగతం తెలిపారు. సంఘ సేవకుడు డాక్టర్ సంపత్ రాజారాం ప్రసంగించారు. జిల్లా సైన్స్ సెంటర్ అధికారి శ్రీ వీరబద్రయ్య వందన సమర్పణ చేశారు.

--కలెక్టర్ బి.పి.ఆచార్య

వైద్యసదుపాయాలు అందకపలువురిమృతి

తుంగతుర్తి, డిశంబరు 20: (నవవార్త) తుంగతుర్తి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు వైద్యసదుపాయాలందక పలువురు విషకీటకాలకాటుకు బలైపోతున్నారు.

తొండా తిమ్మలగిరి మండలం మాలీపురం గ్రామనివాసి శ్రీమతి మల్లమ్మ (35)ను పాము కరిచి మరణించగా నూతనకల్ మండలం ధిల్సుమంట్ల గ్రామానికి చెందిన ఒక మహిళ తేలుకాటుకు బలై మరణించినట్లు నూతనకల్ పోలీసులు తెలిపారు. పైవారిరువురు నిరుపేదలు కావడంవల్ల సాంఘిక భద్రతా చట్టంక్రింద ప్రభుత్వసహాయం అందించాలని ఆ గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. పల్లెల్లో వైద్య సదుపాయం కొరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయానికి పాము, తేలు కాట్లు మందు సరఫరా చేయాలని ఆ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పశువులకు వింతవ్యాధులు

ఈ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో పశువులకు వింతవ్యాధులు సోకి మరణిస్తున్నట్లు గుండాల కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ వి.రమాకాంతారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మధుమేహానికి మెంతిగింజలవైద్యం!

"అతిమూత్రం లేదా మధుమేహం లేదా చక్కెర వ్యాధి...అదేనండి డయాబెటిస్‌తో బాధపడుతున్నారా? ఎంతమూత్రం అందోళన చెందకండి. దీనికో చిట్కా వైద్యం కనుగొన్నారు మన శాస్త్రవేత్తలు. ఇదేం అద్భుతమైన ఔషధం కాదు. పైగా కారు చవకయిన మందు. రోజూ కాసిని మెంతులు నాడితే చాలుట. మీ మధుమేహ వ్యాధి చటుక్కున మాయమయిపోతుందిట!"

విడవకుండా ఎనిమిది వారాలపాటు మెంతులు నాడితే బ్లడ్ షుగర్ చక్కగా అదుపులోకి వచ్చేస్తుందని డాక్టర్ ఆర్.ఎన్. సరాలయ, డాక్టర్ ఎన్.జి. నిహాలని అనే శాస్త్రవేత్తలు తాము సమర్పించిన ఓ పత్రంలో పేర్కొన్నారు. మెంతుల వైద్యం కొలస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుందట!

మెంతి గింజల్ని 12 నుంచి 14 గంటల సేపు నానబెట్టాలిట. ఆ తర్వాత రోజూ పగటి భోజనం, రాత్రి భోజనానికి 15 నిమిషాల ముందు చక్కగా ఈ నానిన మెంతులు ఫలహారం చేయాలిట. ఇలా నానబెట్టిన మెంతులు 25 గ్రాములు ఒక డోస్ కింద వుడుకోవాలిట. మెంతి గింజల్లో 6 శాతం అయిలు, 50 శాతం ఫైబర్ (పీచు) ఉన్నాయట.

గ్రూప్I పరీక్షల్లో ఉషారాణికి అగ్రస్థానం

హైదరాబాద్, డిశంబరు 20: రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించిన గ్రేడ్ ఒకటి పరీక్ష ఫలితాల్లో చేమూరి ఉషారాణి రాష్ట్ర వ్యాప్తంగా అగ్రస్థానం పొందింది. మొత్తం 1200 మార్కులకు 814 మార్కులు ఆమె పొందింది. ఆమెకు డిప్యూటీకలెక్టర్‌గా ఉద్యోగం అభించింది. పోస్టుగ్రాడ్యుయేషన్ చదువుకున్న ఆమె సిండికేట్ బ్యాంకు గ్రామీణ అభివృద్ధి అధికారిగా కూడా పనిచేశారు.

శ్రీమతి చేమూరి ఉషారాణి

కాశ్మీర్ పై అమెరికా వైఖరి ప్రశంసనీయం

న్యూఢిల్లీ, డిశంబరు 20: పాకిస్తాన్ తన భూభాగం నుండి కాశ్మీరీ తీవ్రవాదులకు ఎలాంటి సైనిక మద్దతు గాని, ఉగ్రవాద చర్యలకు తోడ్పాటుగాని అందించడం ఐక్యరాజ్యసమితి సియ.మా పరికి విరుద్ధమని అమెరికా ప్రభుత్వం గెకొన్న వైఖరిని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అభినందించారు.

న్యూయార్క్‌కు చెందిన 'విజన్ ఆఫ్ ఏషియా' అనే టెలివిజన్ సంస్థకు శ్రీ చంద్రశేఖర్ యిచ్చిన యింటర్వ్యూలో 'ఇది మంచి పరిణామం' అని పేర్కొన్నారు. కాశ్మీర్‌లో స్వయం నిర్ణయాధికార హక్కును తాను సమర్థించనని అమెరికా ప్రకటించడం కూడా గమనార్హమని ఆయన అన్నారు.

పాకిస్తాన్ కొత్త ప్రధాని శ్రీ నవాజ్‌షరీఫ్ వైఖరి తనకు సంతోషం కలిగించిందనీ, ఉపఖండం యావత్తూ దారి ద్రయంలో మగ్గుతున్నందున భారత్-పాకిస్తాన్ దేశాలు రెండూ ఉద్రిక్తతలను సడలించుకోవలసి వుందని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు. పాక్ ప్రధానమంత్రిని గతనెలలో మాలేలో శ్రీ చంద్రశేఖర్ కలుసుకున్నారు. మాలే సమావేశానంతరం శ్రీ నవాజ్ షరీఫ్ రెండుసార్లు ఫోన్‌లో భారత ప్రధానితో మాట్లాడారు.

పాకిస్తాన్‌తో సంబంధాల అభివృద్ధికి చాల అవకాశం వుందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

మత మైనారిటీలకు సంబంధించి దేశంలో క్లిష్ట పరిస్థితి వుందనీ, అయితే భారతదేశం విచ్ఛన్నమవుతుందని విదేశాలు అనుకోవటంలో ఏమాత్రం నిజం లేదని ప్రధాని అన్నారు.

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం అనేక సమస్యలను సృష్టించిందని ఆయన చెప్పారు. చాలా సంవత్సరాల తర్వాత విశ్వహిందూ పరిషత్, బాబ్రీమసీదు కార్యాచరణ కమిటీ ఈ వివాదంపై చర్చలకు వచ్చాయనీ, వచ్చేనెలలో మరో దఫా చర్చలు జరుగుతాయని ప్రధాని తెలిపారు.

'పరస్పర చర్చలు జరుపుకోవాలి. ఇరుపక్షాలూ ఒక అవగాహనకురావాలి. ఇందుకు ఇప్పుడు ప్రారంభం జరిగింది' అని ఆయన అన్నారు.

విశ్వహిందూ పరిషత్ దాదాపు బి.జె.పి.తో సమమనీ, రాజీ ప్రయత్నం జరుగుతోందనీ వారికి నమ్మకం కలిగిందనీ ప్రధాని చెప్పారు. ఈ సమస్యను అధిగమించగల శక్తి దేశానికి వుందని ఋజువు చేయడమే ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

కొత్తగా అధికారంలోకి వచ్చిన మైనారిటీ ప్రభుత్వం ఎంతకాలం వుంటుందన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, చాలా మంది అనుకుంటున్న దానికంటె ఎక్కువ కాలం అధికారంలో వుంటుందని ప్రధాని చెప్పారు.

మధ్యంతర ఎన్నికలకు ఇది సమయంకాదని ప్రజలు, రాజకీయపక్షాలు భావిస్తున్నాయనీ, సమస్యల నుండిగుండం నుండి దేశాన్ని బయటపడవేసే ప్రయత్నం జరగాలని అందరూ ఆశిస్తున్నారని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

కాంగ్రెస్ (ఐ)తో జనతాదల్ (ఎస్) విలీనమవుతుందా? అని ప్రశ్నించగా సమాధానం కుదరదని అన్నారు.

అంతర్జాతీయరామకథలాస్యరమణీయత

న్యూఢిల్లీ, డిశంబరు 20: రామాయణ ఇతిహాస విశ్వజనీన ఆకర్షణ అసాధారణ ప్రభావం, ప్రస్తుతం రాజధానీ నగరంలో నిర్వహిస్తున్న భారత అంతర్జాతీయ నృత్యోత్సవంలో మనోహరంగా ప్రదర్శితం అవుతున్న వివిధ దేశాల రమణీయ నృత్య అంశాలలో ప్రస్ఫుటంగా విదితమవుతున్నది.

కాంబోడియా, థాయ్‌లాండ్, ఇండోనీషియా కళాకారుల ప్రదర్శనలు రామాయణం ఆయా ఆసియా దేశాలలో వ్యాప్తి చెందిన రీతి కథనాలకు చక్కగా అద్దం పడుతూ, ఆహ్లాదకరంగా ఉన్నాయి. రామాయణం, కోలాటంకోట్ల మానవుల గుండెలను సంతోషతరంగితం చేసే ఆసియాఖండ రమణీయకావ్యం అని అభివర్ణించటం పరిపాటి.

జిగేలుమనే ఆభరణాలు, దుస్తులు, ఉదాత్త ప్రమాణ సహితమైన నృత్యములు సంగీత సహితమైన మంద గమనంతో సాగే పదవిన్యాసాలు, రమణీయకర చాలనాల్లు, ముఖ భంగిమలు వెలార్చే యీ రామయణేతిహాస వైవిధ్య నృత్యప్రదర్శనలు రామాయణానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విస్తృతి, ప్రభావాలకు నివాళిగా వెలుగొందుతున్నది.

కాంబోడియా వారి నృత్య ప్రదర్శనలో, సీతారామ లక్ష్మణులు వనసీమలో తదేక ధ్యానంతో ప్రకృతిలో తొంగి చూచే ఆత్మ త్వదర్శనంపై మనోఫలకంలో దృష్టి సారించటం బంగారు లేడిగా మారమని మారీచునికి రావణ ఆదేశం తదుపరి సీతాపహరణం శ్రీరామ ముద్రికను సీతాదేవికి పామనుమంతుడు అందజేయటం, సముద్రాన్ని దాటుటలో హనుమంతునికి, వానరసేనకు ఎదురయిన ఆటంకాలను అధిగమించిన తీరు, రామ రావణ యుద్ధం, అయోధ్యకు సీతారామ లక్ష్మణుల పయనం, ఈ ఘట్టాలన్నీ కళ్ళ ముందు జరిగినట్లుగా ద్యోతకం అయాయి.

18వ శతాబ్ది లగాయతు, రామాయణం ఆగ్నేయ ఆసియా దేశాలలోని ప్రదర్శనాత్మక కళలలో ప్రముఖ అంశంగా రూపొందింది. ఆగ్నేయ ఆసియా దేశాలలో రామకథ, దేవాలయ శిల్పాలలో కొట్టవచ్చినట్లు కనపడుతుంది. ముఖ్యంగా కాంబోడియాలోని అంకారవత్ మొదలయిన పోట్లలో దేవాలయాలలోనూ, చిత్ర లేఖనాలు, శిల్పాలలోనూ, అనూచానంగా ప్రజలలో ప్రచారంలో ఉన్న సామెతలు, మొదలైన వ్యాపిలో ఉన్న మాటలలోను రామకథ చోటు చేసుకుని, సాంస్కృతిక జనజీవనంతో అవినాభావ సంబంధం ఏర్పడి నెలవేసుకున్నది.

గద్దెదిగిన ఎ.వి.ఎల్

సి.పి.ఐ. కౌన్సిలర్లు శ్రీ రామకృష్ణ, శ్రీ గుమ్మడి కోటేశ్వరరావు తటస్థంగా వుండగా శ్రీ ఎ.వి.యల్. మద్దతుదారుడు శ్రీ తుమ్మల వెంకటేశ్వరరావు ఓటింగ్‌లో పాల్గొనకుండా వెళ్లిపోయారు.

శ్రీ ఎ.వి.యల్. నరసింహారావుతోపాటు ఆయనకు మద్దతునిస్తున్న మరో ఏడుమంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, మరో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ శ్రీ సుబ్బారావు సమావేశానికి హాజరు కాలేదు. ఎమ్.ఎల్. ఎ., ఎమ్.పి.లు హాజరుకాలేదు. ఓటింగ్ అయినవెంటనే అసమ్మతివర్గం కౌన్సిలర్లు తమ నాయకుడు పనుపులేటి గోపయ్యను పూలమాలలతో ముంచెత్తి హర్షధ్వానాలు చేశారు.

అసమ్మతి కౌన్సిలర్ విజయం

15 రోజులలో ఎన్నిక

పదిహేను రోజులతో కొత్త చైర్మన్ ఎన్నిక జరుగుతుందని కమిషనర్ చెప్పారు.

విలేకరులనులోనికి రానివ్వకుండా కమిషనర్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. శ్రీ ఎ.వి.యల్.కు వ్యతిరేకంగా చేతులెత్తిన 37 మందిలో 24 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు 12 మంది తెలుగుదేశం కౌన్సిలర్లు 1 ఇండిపెండెంట్ కౌన్సిలరు వున్నారు.

సమావేశం ప్రారంభంకు అరగంట ముందు 36 మంది కౌన్సిలర్లను సిబీలనులో హోటల్ విజయకృష్ణనుండి కౌన్సిలరు శ్రీ రజాక్ తానే స్వయంగా బస్సుడ్రైవ్ చేసుకుంటూ తీసుకువచ్చారు.

ఓటింగ్‌కుముందు గంటన్నరపైగా జరిగిన చర్చలో కౌన్సిలర్లు డా. ప్రభుదాస్ హయాంలో పట్టణాభివృద్ధి జరిగిందని మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కరించడం జరిగిందని జేజేలు పలికారు.

శ్రీ ఎ.వి.యల్. 8 నెలలపాలనలో పట్టణాభివృద్ధి కుంటుపడిందనీ పట్టణం అధ్వాన్నస్థితిలోవుందనీ కక్షపాతవైఖరితో తమ వార్డులను నిర్లక్ష్యం చేసారనీ కౌన్సిలర్లు మొత్తం అగ్రోపాశాలతో శ్రీ ఎ.వి.యల్. ను దుయ్యబడుతూ ప్రసంగించారు.

ఈ చర్చలో కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ లంకపోతు మధుసూదనరెడ్డి, శ్రీ మల్లాది సుబ్బారావు, శ్రీ గోరంట్ల చంద్రశేఖర్, శ్రీ చాంద్‌బాషా, శ్రీ వరమేశ్వరరావు, శ్రీ రాజాక్, శ్రీ కంటికట్ల, శ్రీ వెల్లి రాజమోహన్, శ్రీ గొలను కొండలరావు, తెలుగుదేశం తరఫున శ్రీ కొర్రపాటి వెంకటనారాయణ, శ్రీ రెడ్డి, శ్రీ హరిశ్చంద్రరావు, శ్రీ మొగిలి వీరాస్వామి, శ్రీ ముత్యాలరెడ్డి తదితరులు ప్రసంగించారు.

నరసింహరాజు మృతికి తుపాకీకాల్పులే కారణమా?

భీమునిపట్నం డిశంబరు 20:(నవవార్త) : భీమునిపట్నం మండలం అన్నవరానికి చెందిన నరశింహరాజు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులు బంధువులు అనుమానాలు వ్యక్తపరుస్తు ఫిర్యాదు చేసారని సి.ఐ. కన్నారావు తెలిపారు. నరశింహరాజుకు ఈనెల 12న ఒంట్లో అనారోగ్యంగా ఉండటంతో విశాఖ ఆసుపత్రికి తీసుకువెళ్లారని అక్కడ రాజు మరణించాడని సి.ఐ. చెప్పారు.

అయితే ఆగస్టు 2న అన్నవరానికి చెందిన పి.లింగరాజు (70) అనే ఆసామీతో నరశింహరాజుకు పొలంగట్ల దగ్గర పొద్దులు తగాదా వచ్చిందని ఆవేశంలో లింగరాజు తనవద్ద ఉన్న పిస్టల్‌తో నరసింహరాజుపై కాల్పులు జరిపాడు, ప్రమాదస్థితిలో నరసింహరాజును ఆస్పత్రిలో చేర్చగా క్రమంగా కోలుకొన్నాడని సి.ఐ. చెప్పారు. అప్పట్లో ఆ కేసును నమోదుకూడా చేశామన్నారు.

అయితే ఆరోగ్యంగా ఉన్న నరశింహరాజు తిరిగి 12న షాక్ రావడంతో ఆస్పత్రిలో చేర్చగా మృతిచెందాడని సి.ఐ. చెప్పాడు. అయితే ఈ విషయంపై తుపాకీ కాల్పుల్లో అప్పట్లో గాయపడ్డ నరశింహరాజుకు ఆ గాయాల వల్లనే ఇలువంటి షాక్ వచ్చిందని అందువల్ల ఈవిషయంలో లింగరాజుపై కేసు నమోదుచేయాలని వారు కోరుతున్నారని సి.ఐ. చెప్పారు. కాని ఈ విషయంలో తాము పోస్టుమార్టమ్ రిపోర్టుప్రకారం ఆధారపడతామని తుపాకీ కాల్పులకే ఆయన మృతిచెందినట్లు రిపోర్టు అందితే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

సూర్యాపేట, డిశంబరు 20: ఇక్కడకు సమీపంలోని పేకుమట్ల బస్టాండ్‌లో జరిగిన లారీప్రమాదంలో శ్రీమతి బొమ్మకంటి చక్కమ్మ అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. హైదరాబాద్ నుండి విజయవాడకు వెళుతున్న ఎ.ఐ.కె. 1134 నెంబర్ గల లారీ బస్సుకోసం వేచివున్న ఆమెను ఢీకొనడంతో ఆమె మరణించింది. లారీ డ్రైవర్ సూర్యాపేట పోలీసులకు లొంగిపోయాడు.

అంగన్‌వాడీ ఇంటర్‌వ్యూలు వాయిదా

ఆదోని, డిశంబరు 20: ఆదోనిలో ఈ నెల 9వ తేదీ జరుగవలసిన అంగన్‌వాడి కార్యకర్తల ఇంటర్‌వ్యూలు జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు వాయిదా వేసినట్లు, ఇంటర్‌వ్యూల తేదీలు తర్వాత తెలియ చేయడం జరుగుతుందని సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం అధికారిణి కుమారి ఎ. స్వర్ణలత తెలిపారు. (కం)

అటవీభూములసాగులో గిరిజనులకుహక్కు

రాయ్‌పూర్, డిశంబరు 20 మధ్యప్రదేశ్‌లో స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటివరకూ చేపట్టిన భూపంపిణీ ప్రహసనం ద్వారా లక్షమంది గిరిజనులు తాము సాగుచేసుకుంటున్న అటవీభూములపై యాజమాన్య హక్కులు పొందగలిగారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న ఈ భూములకు సంబంధించిన పట్టాలను వారికి అందచేయడంతో స్వంతహక్కు చేకూర్చుకున్నారు.

పిత్తోరాలో ముఖ్యమంత్రి శ్రీ సుందర్‌లాల్‌పట్వా ఒక కార్యక్రమంగా పట్టాలు పంపిణీచేసారు. ఈ భూములను సాగు చేసుకోడానికి అటవీభూముల చట్టాలు అడ్డుగావుండేవి అయితే, రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రంతో చర్చించి, సాగు చేసుకుంటున్న అటవీభూములపై గిరిజనులు పూర్తి హక్కు కలిగివుండేటట్లు కృషి చేసింది.

ఉపాధ్యాయులసంఘం హెచ్చరిక

మెదక్, డిశంబరు 20:: ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ ఇక్కడ జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యవర్గం తీర్మానించింది. డిసెంబర్ వివరినాటికి ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలనీ, లేనియెడల జనవరి నుంచి పెద్దఎత్తున ఆందోళన చేపట్టగలమనీ సంఘం ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఈ సమావేశానికి సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

హోంగార్డులకు వేతనాలుచెల్లించండి మహాప్రభో!

వికారాబాద్, డిశంబరు 20:: నాలుగు నెలల నుండి జీతాలందక తాము అనేక ఇబ్బందులు లెదుర్కొంటున్నామని రంగారెడ్డి జిల్లాలో పనిచేసే 'హోంగార్డ్సు' కొందరు తెలియజేశారు.

'హోంగార్డ్స్' ఉద్యోగం చేసేవారు నూటికి నూరు శాతం పేదకుటుంబాలకు చెందినవారే ఉంటారని, కేవలం కడుపునింపుకోడానికే ఈ వృత్తిని చేపట్టి సాంఘిక సేవలో భాగస్వామ్యులవుతారు. వారికి నెలనెలా ఇచ్చే జీతంతో వారిచాలక సతమతమవుతూ బ్రతుకులు కొనసాగిస్తున్న తరుణంలో గత నాలుగు నెలలనుండికూడా వారికి జీతాలందకపోతే తమ బ్రతుకులేంకావాలని హోంగార్డు వృత్తి చేస్తున్న కొందరు యువకులు వాపోయారు. ఈ వృత్తి చేయడంకంటే ప్రైవేటు సంస్థలలో పనిచేయడం మేలని వారు నిరుత్సాహాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వారి జీతాలు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

చమురు నిక్షేపాలకై 17 మండలాల్లో సర్వే

కలెక్టర్ వెల్లడి

గుంటూరు, డిశంబరు 20: (నవవార్త) : గుంటూరు జిల్లాలోని 17 మండలాల్లో చమురు, అనిజవాయువుల కమిషన్ డిసెంబరు నుండి 1991 సం. వర్షాకాలం మొదలయ్యేంత వరకు చమురు నిక్షేపాల కోసం సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ శ్రీ రతన్ ప్రకాష్ తెల్పారు.

సాధ్యమైనంత వరకు ప్రస్తుతం ఉన్న పైరులకు నష్టం వాటిల్లకుండా సర్వే పనులు చేపడతారని, సర్వే జరుపునప్పుడు పంటకు నష్టం అనివార్యమైనచో దానికి సరిపడిన నష్టపరిహారం ఆ సంస్థ నష్టం భర్తీకరించిన మేరకు సంబంధిత రైతులకు చెల్లించగలదన్నారు. రైతులు తమ సహకారాన్ని అందించాలన్నారు.

సర్వే జరిగే మండలాల పేర్లు- పిఠాపురం, మేడికొండూరు, తాడికొండ, తాడేపల్లి, మంగళగిరి, తెనాలి, చేబ్రోలు, కాకుమాను, నాదెండ్ల, ఎర్లపాడు, పత్తిపాడు, ఒట్టిచెరుకూరు, పొన్నూరు, చుండూరు, అమృతలూరు, వేమూరు, కొల్లూరు మండలాలు.

అభినవ కీచకుడి అరెస్టు

అనువత్రిలో అవివాహిత యువతిని మానభంగం చేసిన అభినవ కీచకుడు, టీ దుకాణం యజమాని ఎన్. వెంకటేశ్వర్లు (40)ను గతరాత్రి అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి. శ్రీ శశిధరరెడ్డి విలేకరులకు తెల్పారు.

స్కూలుపిల్లలకు రైస్‌మిల్లుఊకబాధ

నందికొట్కూరు, డిశంబరు 20:: నందికొట్కూరు పట్టణంలోని సుబ్బారావుపేట స్కూలు వెనుకభాగంలో వున్న రైస్ మిల్ వదిలే ఊక, పొట్టు వల్ల స్కూలు పిల్లలకు తీవ్ర అసౌకర్యంగా వుందని, గాలికి ఊకగాల్పులువచ్చి తరగతులన్నీ నిండుతున్నాయనీ, పొట్టు గాలిలో శేవరుండా మిల్లు యాజమాన్యం తగిన చర్య తీసుకోవాలని కర్నూలు జిల్లా పి.డి. డబ్ల్యు.యు (విభంజన) కన్వీనర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు, ఆ స్కూలులో త్రాగేందుకు మంచినీటి బోరింగ్ వేయించాలని, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఆయన కోరారు.

దినఫలం

శుక్రవారం

21-12-1990

గంటల పంచాంగము

శ్రీ ప్రమోద నామ సం. పౌష మాసం, శు. చవితి : శుక్రవారం.

1990వ సంవత్సరము డిసెంబరు 21, శుక్రవారం, శుక్ర : శు. చవితి: సా. 6-55, శ్రవ: సా. 6-13, వర్జ్యం: రా. 10-31 మొదలు 12-14 వరకు.

1990వ సంవత్సరము డిసెంబరు 22, శనివారం

జనతా భాలెక్కలకు ఎన్నికలు వాయిదా

న్యూఢిల్లీ, డిశంబరు 20: 1991 జనాభా లెక్కల సేకరణ సాధ్యిగా, ఒక క్రమంలో జరిగేందుకుగాను స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే సంవత్సరం మార్చి వరకు వాయిదా వేసుకోవలసిందిగా కేంద్రం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మరోసారి సలహా ఇచ్చింది. బుధవారం అధికార వర్గాలు ఈ విషయం తెలిపాయి. రెండు నెలల్లో ఇలా సలహా ఇవ్వటం ఇది రెండవసారి. ఇటీవల జనాభా లెక్కల సేకరణ సంఘం అడిగిన మేరకు కేంద్రం రాష్ట్ర ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల పాలక వర్గానికి ఇటీవల ఒక సారి సలహా ఇచ్చింది. అయితే దీనికి వారు సరిగా ప్రతిస్పందించక పోవటంతో మరోసారి చెప్పిందని అధికార వర్గాలు చెప్పాయి. స్థానిక ఎన్నికలు, జనాభా లెక్కల సేకరణ ఒక్కసారే జరగడానికి కేంద్రం ఇష్టపడటంలేదు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 9, 28 తేదీల మధ్యలో జమ్ముకాశ్మీర్ మినహా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరిస్తారు. మార్చి మొదటివారంలో ఈ లెక్కలను సరిచూసుకుంటారు.

రాష్ట్రాలకు కేంద్రం సలహా

వాలా రాష్ట్రాలు కేంద్రం సలహాను పాటించలేకపోవటంతో సెన్సస్ కమిషన్ మాజీ గవర్నర్ శ్రీ వీరేంద్ర ఇంతకు ముందే స్థానిక సంస్థల, పంచాయితీల ఎన్నికలు హాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇక దేశ రాజధాని విషయానికొస్తే జనాభా లెక్కల సేకరణ వల్ల వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెల ముందు జరుపలేమని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు. మహారాష్ట్ర, కేరళలలో ఇంతవరకు స్థానిక సంస్థలకు, పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించక చాలాకాలమయింది. ఈ రాష్ట్రాలు కనుక ఎన్నికలు వాయిదా వేయకపోతే కష్టమేనని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఎన్నికలు జరిపేకన్నా వాయిదా వేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని, పదేళ్లకొక్కసారి జరిపే జనాభా లెక్కల సేకరణకు జాతీయ ప్రాధాన్యత వుందని అవి తెలిపాయి. తమిళనాడు, ఒరిస్సా, గోవా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళలలో స్థానిక సంస్థలకు, పంచాయితీలకు ఎన్నికలు జరపవలసి ఉంది.

కేంద్రం సలహా, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు జరిపే సాధారణ ఎన్నికలకు వర్తించదని అధికార వర్గాలు వివరణ ఇచ్చాయి. అస్సాంలో 20 ఏళ్ల తర్వాత జనాభా లెక్కల సేకరణ జరుపబోతున్నందున జనవరిలో జరగవలసిన అసెంబ్లీ ఎన్నికలు వాయిదా వేస్తారా అని అడగ్గా, వాయిదా వేస్తే మంచిదని అవి పేర్కొన్నాయి. జమ్ము కాశ్మీర్‌లో ఇళ్ల జాబితా తీసుకోవడం, లెక్కలు సేకరించడం ఆగస్టు, అక్టోబరు నెలల మధ్యలో దశలవారీగా జరుపుతారు. వాతావరణ పరిస్థితుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు చలితో వణికిపోతున్న హిమాచల్ ప్రదేశ్, -అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో ఇంతకు ముందే జనాభా లెక్కలను సేకరించారు. దేశంలో మిగతా చోట్ల ఇళ్ల జాబితాను తయారుచేయటం పూర్తయింది. ప్రధాన లెక్కల సేకరణ ఫిబ్రవరిలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

రష్యాకు జపాన్ సహాయం?

టోక్యో, డిశంబరు 20: రష్యాకు అత్యవసర ఆహార, వైద్య సదుపాయాల నిమిత్తం 108 మిలియన్ డాలర్ల సహాయాన్ని జపాన్ బుధవారం ప్రకటించింది. అయితే మాస్కోకు సాధారణ సహాయాన్ని నిలిపివేయాలన్న నిర్ణయంలో ఎటువంటి మార్పు వుండబోదని జపాన్ ప్రకటించింది.

రెండు దేశాలమధ్య ఉన్న అభిప్రాయభేదాలను పక్కకు పెట్టి మానవతా దృక్పథంతో ఆహారపదార్థాలను రష్యాకు మరింత ఎక్కువగా అందజేయాలని జపాన్ నిశ్చయించిందని ప్రధాని తోషికి కైఫు తెలిపారు. ఉత్తర జపాన్‌లోని చిన్నచిన్న దీవులపై ఆధిపత్యం విషయమై గత చాలా కాలంగా ఉన్న వివాదాన్ని పరిష్కరించే ఒప్పందంపై టోక్యో, మాస్కోలు సంతకాలు చేయలేదు. దీనితో రష్యాకు జపాన్ తన సాధారణ సహాయాన్ని నిలిపివేసింది.

ఉపాధ్యాయుల పరీక్షలరుసుము చెల్లించేగడువు పెంచారి

హైదరాబాద్, డిశంబరు 20:: 15 సంవత్సరముల ప్రమోషన్ నిమిత్తమై ప్రభుత్వ పరీక్షల కమీషనర్ ఉపాధ్యాయులకు నిర్వహించే "ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ పరీక్ష", భాషాపండితులకు ప్రత్యేకంగా నిర్వహించే "సంవుల్ ఓరియంటేషన్ పరీక్ష" లకు ఎలాంటి అపరాధరుసుము లేకుండా 31 జనవరి వరకు ఫీజు చెల్లించే గడువు పొడిగించాలని శ్రీ ప్రకాశ్‌గౌడు విజ్ఞప్తి చేశారు. 7, 10 పరీక్షలు పూర్తయ్యాక, 7,10తరగతుల పరీక్షా ఫలితాలకై క్యాంపులు నిర్వహించబడిన పిదపనే పి.ఎ.టి., ఎస్.ఓ.టి పరీక్షలు జరపాలని శ్రీ గౌడు కోరారు.

ప్రెస్‌మన్ లీజింగ్స్

హైదరాబాద్, డిశంబరు 20: ప్రెస్‌మన్ లీజింగ్స్ లిమిటెడ్: గత సెప్టెంబరు30తో ముగిసిన ఆరునెలల కాలంలో మెరుగైన ఫలితాలు సాధించింది. మొత్తం అమ్మకాలు రు.224లక్షల 75వేలు. మొత్తం లాభం రు.129లక్షల 18వేలు. నికరలాభం రు.45లక్షల 42వేలు. తొలిసారిగా ప్లాస్టిక్ డివిజన్ లాభాలు ఆర్జించింది. త్వరలో ఫిక్సెడ్ డిపాజిట్ పథకాలను ప్రకటిస్తుంది.

'వి.పి. సింగ్ పదవీత్యాగంచేసివుంటే జనతాదళ్ చీలికజరిగేదికాదు"

గౌతులచ్చన్న

ధర్మవరం, డిశంబరు 20:(నవవార్త): ప్రజలకు కాంగ్రెస్‌పై నమ్మకంపోయి చాలారోజులైందని, అందువల్లనే దేశప్రజలు కాంగ్రెసేతర పార్టీలకు పట్టంకట్టారని, అయితే బి.జె.పి. రాజకీయ చదరంగంలో దెబ్బతిన్న మాజీ ప్రధాని శ్రీ వి.పి.సింగ్ పార్టీ మనుగడకోసం తన పదవికి త్యాగంచేయలేకపోయారనీ, పార్టీకోసం తప్పకొనివుంటే జనతాదళ్ చీలేదికాదని లోక్‌దళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులయిన సర్దార్ శ్రీ గౌతులచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

తాను 35 సంవత్సరాల తదనంతరం, పుట్టపర్తిరావటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో ఆయన చాలా సేపు మాట్లాడారు.

జనతాదళ్ చీలిన తర్వాత తాను పార్టీలో లేక, మౌనంగావుంటున్నానన్నారు. జనతాదళ్ (ఎస్)లో చేరతారా అన్న ప్రశ్నకు బదులిస్తూ, ఆ పార్టీ యింతవరకు తమ పాలసీ ప్రోగ్రాంను ప్రకటించలేదని, పాలసీ ప్రోగ్రాంమబట్టి తాను నిర్ణయించుకోవటం జరుగుతుందని శ్రీ గౌతులచ్చన్న చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్‌మండి ఆహ్వానమందిందన్న విషయం ప్రస్తావించగా, 'అదిపూర్తిగా నిరాధారమైన వార్త'అని ఖండించారు. సంక్షోభాలవిషయమై మాట్లాడుతూ, యీలాంటి సంక్షోభాలు శాశ్వతంకాదని, బాధ్యతగల వ్యక్తులుకలిసి, తగు నిర్ణయంతీసుకుంటే సమసిపోగలవన్న అభిప్రాయం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలోని అధికారంలోనున్న కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలో నెలకొన్న అసంతృప్తి, నాయకత్వమార్పు గురించి వివరిస్తూ ప్రజాస్వామ్యం సజీవంగావుండేందుకు అసంతృప్తి తప్పదేమో అన్న యనుమానాన్ని వ్యక్తంచేస్తూ, మార్పు సమాజంలో చక్రంలాంటిదని, మనం వద్దన్నా మార్పు రానేవస్తుందని ఆయన అన్నారు.

గతంలో రాష్ట్రప్రజలు మార్పు కోరారు కనుకనే శ్రీ యన్టీఆర్ అధికారంలోకి రాగలిగారని, 7 సంవత్సరాల తర్వాత విసుగు చెందిన ప్రజలు తిరిగి మార్పుకోరటం తెల్పిందేకదాయని శ్రీ లచ్చన్న అన్నారు. నాటకరంగంలో నటన అవసరమేనని, అయితే రాజకీయ రంగంలో మాత్రంవుండకూడదని మాత్రం అందరూకోరతారని అంటూ "తనకు నటన చేతకాదు గనుకనే రాజకీయాల్లోకి రానన్న"- అక్కినేని చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అమాయకుల ఓట్లు ఏరీతిగా లాగాలో అన్న ఆలోచన, నటన, విషయమై ప్రతి రాజకీయ నాయకుడు ఆలోచిస్తున్నాడని, యిది వివాదకరమని ఆయన అన్నారు.

సకాలంలోరోజ్‌గార్ పనులుపూర్తిచేయండి

నాగర్‌కర్నూలు, డిశంబరు 20 గత ఏడాది జవహర్ రోజ్‌గార్ పనులు సకాలంలో పూర్తి చేసారని, అలాగే ఈ ఏడాదికూడా రోజ్‌గార్ పనుల్ని సకాలంలో పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ మండల అభివృద్ధి అధికారులను కోరారు. మండల కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి అధికారుల సమావేశంలో కలెక్టర్ ప్రసంగించారు.

గ్రామాల్లో రోజ్‌గార్ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత మండల అధికారులమీద ఉన్నదని కలెక్టర్ తెలిపారు. సర్పంచ్‌లు కార్యక్రమాల అమలులో విఫలమైన పక్షంలో మండల అధికారులు గ్రామాలలోని సభ్యులను సమావేశపరిచి వారి సహకారంతో రోజ్‌గార్ పనుల్ని పూర్తి చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

వచ్చే ఏడాది మంచినీటి ఎద్దడి తట్టుకునేందుకు గ్రామాలలో అవసరమైన బోరింగుల విషయంలో ఇప్పటినుంచే అధికారులు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ కోరారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక క్రింద వివిధ మండలాలలో చేపట్టిన పనుల వివరాలు వాటి ప్రగతిని గూర్చి కలెక్టర్ మండల అభివృద్ధి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత మే మాసంలో నిర్వహించిన ప్రజాసదస్సులు ప్రజలు సమర్పించిన విజ్ఞప్తులతముల పై ఎంతవరకు చర్య తీసుకున్నది గూడ కలెక్టర్ వివిధ మండల అభివృద్ధి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ మహ్మద్ షాబుద్దీన్ షె.కు.సహకారసంస్థ కార్యనిర్వాహక అధికారి శ్రీ టి.ప్రసాదరావు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ శ్రీ అజాద్, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు శ్రీ సుబ్రమణ్యం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి (వెనుకబడిన తరగతులు) శ్రీ శ్రీరామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి, మెదక్ జిల్లాలలోగ్రామీణ పేదలపై పోలీసుజులుం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వికారాబాద్, డిశంబరు 20:: రంగారెడ్డి,మెదక్ జిల్లాలలోని గ్రామాలలో గత అయిదు నెలలుగా పోలీసులు రైతుకూలీ సేవా సంఘం కార్యకర్తల మీద, సానుభూతిపరులమీద దాడులు చేస్తూ తప్పుడు కేసులు బనాయించడం, లాకప్‌లలో చిత్రహింసలు పెట్టడం, భయభ్రాంతులను చేయడం సమంజసంకాదని పగిడి గుమ్మాల్, కోహీర్, బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, బొప్పనారం, మాచిరెడ్డిపల్లి, వర్మిపల్లి, చిలకపల్లి మొదలగు గ్రామాలలో ఏర్పాటించిన పౌరహక్కుల సంఘం ప్రధానకార్యదర్శి డాక్టర్ కె.బాలగోపాల్, జిల్లా కార్యదర్శి వి. శంకరయ్య తెలియజేశారు.

కోహీర్, బంట్వారం మండలాలలో వున్న ఈ గ్రామాలలో రైతుకూలీ సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ పేద రైతులు న్యాయమైన కోర్కెల కోసం ఆందోళన చేశారు తప్ప ఎవరిమీద దౌర్జన్యానికి పాల్పడలేదనీ, బిలాల్‌పూర్, బడాయంపేట, మాచిరెడ్డిపల్లి గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని కొట్టుకొని సాగుచేసి దున్నుకున్నారని, పేదలకు భూములు పంచడమే ధ్యేయంగా పెట్టుకొని గత నలబై ఏళ్లుగా ప్రకటిస్తూవున్న ప్రభుత్వం వాళ్ళను అరెస్టు చేసి కేసులు బనాయించడం న్యాయంకాదని వారు పేర్కొన్నారు. బిలాల్‌పూర్‌లో పదిహేను మంది పేదరైతులను అరెస్టుచేసి బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో రెండు, మూడు రోజులు అక్రమంగా నిర్బంధించారని నారాయణ, లక్ష్మయ్య అనే పెద్దరు యువకులను పదిరోజులు, నిర్బంధించి విపరీతంగా కొట్టారని వారు తెలిపారు. బిలాల్‌పూర్ గ్రామంపై దాడిచేసి ఊరందరినీ బాధించారని, నారాయణ, లక్ష్మయ్యలు 5000 రూపాయలు లంచంగా ఇచ్చుకొని బయటపడ్డారని, అయినప్పటికీ వీళ్లందరిమీద భూమి దురాక్రమణ కేసులు పెట్టి కోర్టుకు త్రిప్పుతున్నారని, ఇదే కేసులో కోహీర్‌కు చెందిన లాజర్, రాములు, కన్నయ్యలను అరెస్టు చేశారని, లాజర్‌ను వివరీతంగా కొట్టారని మనియార్‌పల్లికి చెందిన మహేశ్‌ను కోహీర్ పోలీసులు అరెస్టు చేయగా అతను 2000 రూపాయలు లంచం ఇచ్చి బయటపడ్డాడని వారు తెలిపారు.

ఒకవైపు రైతుకూలీ సేవా సంఘం కార్యకర్తలను, 'ఎన్‌కౌంటర్' చేస్తానంటూ మెదక్ ఎస్.పి. సాంబశివరావు బాధ్యతారహితంగా ప్రకటనలు చేస్తూ ఉంటే మరొక వైపు పోలీసులు గ్రామాల మీద పడి రైతుకూలీ సేవా సంఘం కార్యకర్తలకు అన్నం పెడుతున్నందుకు అమాయకులను వేధిస్తున్నారని అది ఏ చట్టం క్రింద నేరమో మాకు అర్థం కావడంలేదని డా.కె.బాలగోపాల్, వి.శంకరయ్యలు తెలిపారు. బొప్పనారంకు చెందిన ప్రజలు కల్లుధర తగ్గించాలని ఆందోళన చేశారని, 15 మంది కల్లు లారీని అటకాయించి సీసాలు పగులగొట్టారని వారిపై అక్రమకేసులు పెట్టి, వారిపేర్లు బయటపెట్టకపోగా ప్రతిరోజు ఆ గ్రామం మీద దాడి చేసి భయభ్రాంతులను చేస్తున్నారనీ వారు పేర్కొన్నారు. బిచ్చప్ప అనే వ్యక్తిని పెద్దముల్ ఎస్.ఐ. అరెస్టు చేసి 100 రూపాయల లంచం వసూలు చేసుకొని వదిలిపెట్టాడని వారు వివరించారు.

రైతుకూలీ సేవా సంఘం కార్యకర్తలైన భారతి, లక్ష్మణ్, బుగ్గయ్య, లక్ష్మయ్య, రాజు, రాంచందర్, బాలయ్య, ప్రసాద్‌లను పోలీసులు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో అరెస్టు చేసి అక్రమనిర్బంధంలో ఉంచి తప్పుడుకేసులు బనాయించి జైలుకు పంపించారనీ, లక్ష్మయ్య, రాజు రాంచందర్‌ల మీద 'టాడా' కేసు పెట్టడమే కాకుండా, చిలకపల్లికి చెందిన మరో ఏడుగురు యువకుల మీద 'టాడా' కేసులవాళ్లతో కలిపి పెట్టారని, వారు రెండు నెలలు జైల్లో ఉండి ఇటీవలనే బెయిల్ పొందారని వారు తెలిపారు.

ప్రజల్ని వేధించే చర్యలు విరమించుకోవాలని వారు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆదోనిలో ఔట్ పేషెంటు,డయాగ్నోస్టిక్‌బ్లాకు నిర్మాణం

ఆదోని, డిశంబరు 20: మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత యం.పి. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ఆదోనిలో ప్రస్తుత కమ్యూనిటీ హాస్పిటల్‌కు అనుబంధంగా "ఔట్ పేషెంటు డయాగ్నోస్టిక్ బ్లాకుకు శంఖుస్థాపన చేశారు. దీనికి మొత్తం ఖర్చు రు. 15 లక్షలు. అందుకుగాను షారాయ్‌చంద్ సుందర్ బాయి ఛారిటబుల్ ట్రస్టు తరపున శ్రీ రాయ్‌చంద్ మానాజీ రు. 5 లక్షల విరాళం, ప్రభుత్వం ఇచ్చిన రు. 10 లక్షల గ్రాంటు ఇచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆదోని యం.యల్.ఏ. శ్రీ రాయచోటి రామయ్య అధ్యక్షత వహించారు. హాస్పిటల్ సర్జీనెస్ జిల్లా కో ఆర్డినేటరు డా. వై. రామసుబ్బయ్య ఆహ్వానం పలుకుతూ, వైద్య విధాన పరిషత్తు వైద్య సౌకర్యాలను అభివృద్ధి చేయుటకు కంకణం కట్టుకొందని, కమ్యూనిటీ, స్త్రీల హాస్పిటల్‌లో పడకల సంఖ్య వృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

మెడికల్ ఆఫీసరు డా. కె. శంకర నారాయణ ఆస్పత్రి అభివృద్ధి నివేదికను సమర్పిస్తూ, 1939లో ఆస్పత్రి 50 పడకలతో ఏర్పడిందని సుమారు 30 వేల జనాభాకు వైద్యసేవలను అందిస్తూ, 1988లో పాత పడకల స్థానే కొత్తవి ఏర్పాటు చేసినట్లు, అదే సంవత్సరం క్రూషియల్ బ్యాలెన్సింగ్ నిధులు రు. 90 వేలతో నీటి సప్లై, వైరింగు, మరమ్మత్తులు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు చేయడం జరిగిందని, వైద్య విధాన పరిషత్తు ఈ.సి.జి. యంత్రం, 15 కె.వి. జనరేటరు సప్లై చేయడం జరిగిందని, దాతల విరాళం ప్రభుత్వ గ్రాంటు రు. 15 లక్షలతో ప్రస్తుతం ఓ.పి., డయాగ్నోస్టిక్ సెంటరు అడ్మినిస్ట్రేటివ్ బ్లాకు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ హాస్పిటల్‌కు అత్యవసరంగా ఏర్ కండిషన్ గల ఆపరేషన్ థియేటరు, పడకల సంఖ్య 50 నుంచి 100 వరకు పెంపుదల, కొత్త హైడ్రాలిక్ ఆపరేషను టేబులు, బాయిల్సు పరికరం, రోగుల సహాయకులకు, షెడ్డు, అనెస్తీషియా డాక్టరు అవసరమని పేర్కొన్నారు.

ఆదోనిప్రత్తివ్యాపారుల అసోసియేషన్ ఆఫీసుకు స్థలానికైవిజ్ఞప్తి

ఆదోని ప్రత్తి వ్యాపారులు తమ అసోసియేషన్‌కుగాను ఒక భవనం అవసరమని అందుకు తగిన స్థలం వ్యవసాయ మార్కెటు యార్డులో కేటాయించాలని 1987లో విజ్ఞప్తులు చేయడం జరిగిందని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీ డి. గురులింగప్ప శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డికి విజ్ఞప్తి పత్రాన్ని అందచేశారు. తమ సమస్యలు చర్చించుకోడాన్కి, వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షకు గాను ఒక ప్రయోగశాల అవసరమని, మార్కెటింగ్ డైరెక్టరు కూడా తెల్పినట్లు వారు పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెటు కమిటీ అంగీకారాన్ని తెల్పతదుపరి చర్యకై ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ఈ విషయం స్థానిక యం.యల్.ఏ. శ్రీ రాయచోటి రామయ్యద్వారా మార్కెటింగ్ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

తెలంగాణా ప్రాంతంలోని ఆసోసియేషన్‌లకు సమ్మతి ఇవ్వడం జరిగిందని, కాని రాయలసీమ వ్యాపారులకు ఇలాంటి సౌకర్యం కల్గించలేదని, ఈ పక్షపాతం ఎందుకని వారు అడిగారు. ఈ సందర్భంగా గద్వాల అసోసియేషన్‌కు స్థలాన్ని కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు.

వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధిపనులు

ఆంధ్రప్రదేశ్ హెల్త్-మెడికల్,హాస్పిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పొరేషను యం.డి. శ్రీ యన్.యన్.సి. రావు సమర్పిస్తూ, తమ సంస్థ 1988లో ఏర్పడి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగంలో రాష్ట్ర ప్రభుత్వ ఫైనాన్సు కమీషను నిధులు, హడ్కో నిధులతో నిర్మాణం చేపట్టుతున్నట్లు తెలిపారు.

కర్నూలు జిల్లాలో 16 మెడికల్ ఆఫీసర్ల గృహాలు రు. 24 లక్షలతో 8వ ఫైనాన్సు కమిషన్‌లో నిర్మించినట్లు, నంద్యాలలో 6 మెడికల్ ఆఫీసర్ల క్వార్టర్లు 9వ ఫైనాన్సు కమిషనులో రు. 9 లక్షల వ్యయంతో, కమ్యూనిటీ ఆస్పత్రికి అదనపు సౌకర్యాలకు (వార్డులు)గాను రు. 22.30 లక్షలతో పనులు సాగుతున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ అధికారి ఏడుదలకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిశంబరు 20: రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రజా సేవాసంస్థ. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజూ ఈ సంస్థ 90లక్షల మంది సామాన్య ప్రజానీకానికి రవాణా సౌకర్యాలను అందజేస్తోంది. సగటు మనిషి జీవనప్రమాణాలను పెంపొందించేందుకు ఆర్టీసి ఉద్యోగులు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరువేద ప్రజానీకం అర్థికంగా ఎదిగేందుకు కూడా ఆర్టీసి సర్వీసులు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. రాష్ట్రంలోని ఏ పార్టీ లేదా గ్రూపు సిద్ధాంతాలతో ఆర్టీసీ ఉద్యోగులకు ఎలాటి సంబంధాలు కాని విభేదాలు కాని లేవు.కాబట్టి వనపర్తి డిపో మేనేజర్ శ్రీ చంద్రశేఖర్‌ను మానవతా దృక్పథంతో వెంటనే విడుదల చేయవలసిందిగా సంస్థ అధికారులు సూపర్‌వైజర్లు, ఉద్యోగులు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

శరీరంలో బొగ్గుపులుసువాయువు తగ్గితే ప్రమాదమా?

20వ శతాబ్దం ఆరంభంలో ఒక అద్భుతమయిన ప్రయోగం జరిగింది. శ్వాస ప్రక్రియకు సంబంధించిన ఒక పరికరాన్ని కొన్ని జంతువులకు అమర్చారు. దానితో ఆ జంతువులు చాలా గాఢంగా ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు లోనుకావలసి వచ్చింది. కొంతకాలం అయిన తరువాత ఆ జంతువులకు ఎక్కిళ్లు మొదలయినవి వచ్చి ప్రాణాలు కోల్పోయాయి. ఈ ప్రయోగాన్నే ఆ తరువాత కాలంలో చాలాసార్లు నిర్వహించారు, వీటివలన తేలిందేమిటంటే గాఢంగా గాలి పీల్చడం వల్ల రక్తనాళాలలోకి ప్రాణవాయువు లేదా ఆక్సిజన్ అదనంగా ఎంతమాత్రం చేరదోదని! కాగా మళ్లీ గాఢంగా గాలిని వదలడం వల్ల దేహంలోని బొగ్గుపులుసును వాయువు ఎక్కువ మోతాదులో బయటకు వెళ్లిపోతుంది. జీవితిత్తులలోను, రక్తంలోను, జీవకణాలలోను బొగ్గుపులుసు వాయువు పరిమాణం తగ్గిపోతుంది. దీనితో వరాంలో ఉద్వేగం పెరుగుతుంది. గాఢంగా గాలి పీల్చి వదిలేహారు సామాన్యంగా నిద్రలేమి, చికాకు, జ్ఞాపకశక్తి తగ్గటం మొదలయినవాటితో బాధపడుతుంటారు. ఇవి రక్తపు పోటుకు, గుండెపోటుకు, అస్తమాకు దారితీయవచ్చునని తేలింది.

బొగ్గుపులుసువాయువు పరిమాణం తగ్గటం వల్ల దేహంలో ఆల్కాలిన్ పదార్థం తఘూరవుతుంది. ఇది మెటబోలిజాన్ని దెబ్బతీస్తుంది. దీనితో శరీరంలో లేనిపోని చిక్కులు, రుగ్మతలు ప్రారంభమవుతాయి. బొగ్గుపులుసు వాయువు విషతుల్యమయినదని మాత్రమే మనకు తెలుసు. ఆక్సిజన్ ఎంత ఎక్కువగా లభిస్తే ఆరోగ్యం అంత బాగా ఉంటుందని కూడా మనకు తరతరాలుగా వస్తున్న గట్టి నమ్మకం!

ఎన్నో యుగాల క్రితం భూమిమీద ప్రాణులు ఉద్భవించినప్పుడు వాతావరణంలో బొగ్గుపులుసు వాయువే ఎక్కువగా ఉండేది. ఆక్సిజన్ లేదా ప్రాణవాయువు రాదావు లేవట్లే లెక్క. అప్పట్లో బొగ్గుపులుసును వాయువును పీల్చి బ్రతికేవి. చెట్లు, పశువులు, మానవులు సహితం ఈ వాయువును పీల్చేవారు. భూమిమీద వృక్ష సంపద, పశుసంపద ఎక్కువయినకొలదీ బొగ్గుపులుసు వాయువు పరిమాణం తగ్గిపోవటం అరంభమయింది. ఇప్పుడు వున్న బొగ్గుపులుసు వాయువు కూడా పారించివోతే జీవజాలం ఏదీ ఒక్క నిమిషం కూడా సజీవంగా ఉండదని అంటున్నారు. భూమి వాతావరణంలో విపరీతమయిన మార్పు వచ్చింది. వాతావరణంలో ఇప్పుడు పదిరెట్లు ఎక్కువ ఆక్సిజన్ ఉంది. బొగ్గుపులుసు వాయువు మాత్రం 250 భాగంలలో ఒక వంతు మాత్రమే వుంది. ఈ పరిస్థితి చాలా ప్రమాదరకమని 'శాస్త్రవేత్తలు అంటున్నారు. గర్భస్థ శిశువు మూడింట ఒక వంతు ఆక్సిజన్‌ను, అంతకు రెండు రెట్లు బొగ్గుపులుసు వాయువును తీసుకుంటుందట! తల్లి గర్భం నుంచి బయటకు వచ్చిన శిశువు ఎక్కువగా గాలి పీల్చకుండా ఉండటం కోసం ప్రాచ్య దేశాలలో శిశువుల ఛాతీలను దట్టమయిన వస్త్రంతో కప్పుతారు. అప్పుడే పుట్టిన పిల్లలను పూర్తిగా ఆక్సిజన్‌తో నిండిన గదిలో వుంచినట్లయితే వారి చూపు తగ్గిపోతుందట! అప్పుడే పుట్టిన ఎలుక పిల్లలను ఇలా పూర్తిగా ఆక్సిజన్‌తో నిండిన గదిలో ఉంచినప్పుడు రెండు రోజుల తరువాత అవి చూపు కోల్పోయాయాట! మనిషి ఆరోగ్యంగా బ్రతకడానికి 15 శాతం ప్రాణవాయువు చాలునని పరిశోధనల్లో తేలింది. పర్వత ప్రాంతాలలోని గాలిలో ఈ మోతాదులోనే ప్రాణవాయువు ఉంటుంది. అందుకే అక్కడివారు చాలామంది 100 సంవత్సరాలకు జీవిస్తుంటారు. వారికి అస్తమా గాని, రక్తపుపోటు గాని, గుండెజబ్బులు గాని రానేరావు. జంతువుల విషయంలో కూడా ఇదే జరుగుతోంది. మైదాన ప్రాంతంలోని జంతువులకన్నా, కొండల్లోని జంతువులు బలంగాను, ఆరోగ్యంగాను ఉంటాయి.

మనిషి దేహంలో బొగ్గుపులుసు వాయువు పరిమాణం తగ్గినప్పుడు అస్వస్థత చేస్తుంది. బొగ్గుపులుసు వాయువు మోతాదు పెరిగినప్పుడు అద్భుతమయిన ఫలితాలు కనిపిస్తున్నాయి. భారతీయ యోగశాస్త్రంలోని రహస్యం ఇదేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యోగాభ్యాసం వల్ల ఉచ్ఛ్వాస, నిశ్వాసాల తీవ్రత తగ్గుతుంది. దానితో శరీరంలోని బొగ్గుపులుసు వాయువు శరీరంలోనే భద్రంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యోగాభ్యాసంవల్ల గాలిని పీల్చడం, వదలడం పదిరెట్లు తగ్గినట్లు పాశ్చాత్య శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. 60 ఏండ్ల అస్తమా రోగికి యోగశిక్షణ ఇచ్చిన తరువాత మెట్లు ఎక్కి మూడో అంతస్తుకు వెళ్లగలిగిందిగా కోరినప్పుడు ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా చిన్నపిల్లాడిలా మెట్లు ఎక్కివెళ్లాడు. అంతేకాదు, మూడు నిమిషాల సేపు శ్వాసను ఆపగలిగాడు. మామూలుగా గాలిని పీల్చేవారు ఒకసారి గట్టిగా గాలిని పీల్చినట్లయితే వెంటనే తలనొప్పి, లేదా చికాకు వస్తుందని పరిశోధనలలో తేలింది.

గాఢంగా గాలిని పీల్చే అలవాటును నివారించాలంటే ఒకే ఒక్క తరుణోపాయం వుంది! అదే పద్మాసనం! రోజూ కొద్దిసేపు పద్మాసనం వేయండి! మీ ఉచ్ఛ్వాస నిశ్వాసాల తీవ్రత తగ్గుతుంది! ఆరోగ్యం బాగుపడుతుంది!

- వెంకట్రావ్

(సోవియట్ పత్రిక "స్పుట్నిక్"లోని వ్యాసం ఆధారంగా.....)

ఫోన్ చేస్తే చాలు డాక్టర్ హాజరు

న్యూఢిల్లీ, డిశంబరు 20:: అత్యవసర పరిస్థితులలో వైద్య సదుపాయాలను అరక్షణంలో అందుబాటులోకి తెచ్చే వ్యవస్థను దేశమంతటా ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. ఇందుకుగాను మూడు నెలల్లోగా డయల్ చేస్తే సరిపోతుందట. ఒలికమ్యూనికేషన్ సహకారం భాగస్వామ్యంతో "డాక్టర్ కొరకు ఓలిఫోన్ డయల్ చేయండి" అనే పథకం గురించి ఆలోచిస్తున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి శ్రీ షకీల్‌ఆర్‌మాన్ తెలిపారు. అందరు సులువుగా గుర్తుపెట్టుకోగల "111" నంబర్‌

మతతత్వాన్ని వ్యతిరేకించండి! సెక్యులర్ విలువల్ని కాపాడండి!!

అత్యంత కల్లోల, సంక్షుభిత సమయాల్లో మౌనం పాటిస్తే చరిత్ర మనల్ని క్షమించదు!

మొన్న అలీగఢ్‌లో, నిన్న హైజాబాద్‌లో, ఇవ్వాళ హైదరాబాద్, అహ్మదాబాద్‌లలో తెగిపడ్డ శిరస్సులు, ఆక్రోశంతో, ఆవేశంతో తమకున్న జీవించే స్వేచ్ఛని హరించివేసిన ఈ నభ్యసమాజాన్ని ప్రశ్నిస్తే మనమేం సమాధానం చెప్పగలం? అందమైన ఊహాలతో ఈ ప్రపంచంలోకి అడుగుపెట్టిన బాలలు ఛిద్రం చెయ్యబడ్డ తమ జీవితాలకు కారకులెవ్వరని నిలదీసి ప్రశ్నిస్తే బాధ్యతగల పౌరులుగా మనమేం సమాధానం చెప్పాలి? "గతమంతా తడిసె రక్తమున కాకుంటే కన్నీళ్ళతో" అన్న శ్రీశ్రీ మాటలు గతానికే పరిమితం కాకుండా వర్తమానంలో మనల్ని వెంటాడుతున్నాయి. గత రెండునెలల దేశచరిత్ర రక్తము, కన్నీళ్ళకాక మరేముంది. ఈ రెండునెలలుగా మతం పేరున సాగుతున్న కరాళ నృత్యం వెనుకనున్న శక్తులను నగ్నంగా నడివీధిలో నిలబెట్టి ప్రశ్నించకపోయినట్లయితే ఈ దేశ ప్రజలను ప్రేమించే రచయితలుగా, కళాకారులుగా మన అస్థిత్వానికి విలువేమిటి?

రెండు శతాబ్దాలపాటు మనల్ని పాలించి పీల్చి పిప్పిచేసిన బ్రిటిషు సామ్రాజ్యవాదం ఈ దేశాన్ని వదిలివెడుతూ విభజించి పాలించమనే నికృష్ట వారసత్వాన్ని అందించి వెళ్ళింది. ఆ వారసత్వాన్ని కొనసాగించడంలో మన పాలకులు సాధించిన ప్రగతి ఫలితంగా నేడు అన్నిరకాల మతతత్వ, మతదురహంకారశక్తులు తమ విక్రతరూపాన్ని ప్రదర్శిస్తున్నాయి. మతవాదం రాజకీయ సామాజికవాదంగా మారి సకల మానవ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోంది.

సామ్రాజ్యవాదుల కుట్రల ఫలితంగా జాతీయోద్యమకాలంలోనే మతవాదసంస్థలు పుట్టుకొచ్చి జాతీయోద్యమంలో ప్రగతిశీల విలువలకు భిన్నంగా మతవాద విలువల్ని ప్రవేశపెట్టాయి. 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటంలో హిందూ ముస్లింల ఐక్యతను గుర్తించిన బ్రిటీష్ పాలకులు, తిరుగుబాటు అణచివేత అనంతరం హిందూ ముస్లింల మధ్య విద్వేషం రగిలించే కుట్రలకు పూనుకున్నారు. నౌఖాళీ మతకల్లోలాల మారణకాండకు భూమిక నేర్పరచే రెండు జాతుల సిద్ధాంతానికి రూపకల్పన చేశారు. పాకిస్తాన్, భారత్‌గా రెండుదేశాల ఆవిష్కరణతో ఉపఖండంలో ఈ సమస్య పరిష్కరింపబడకుండా మత విభజనతో పాలకులు రాజ్యాధికారం కొనసాగించే విష సంస్కృతిని వారసత్వంగా యిచ్చారు. చరిత్రకు, సంస్కృతికి మతపరమైన విశ్లేషణ యిచ్చారు. చరిత్రను, హిందూయుగం, ముస్లింయుగం, బ్రిటీష్ యుగంగా విభజించి, ముస్లింల రాకతో అంధకారయుగం ప్రారంభమైందనే వాదం ప్రబలంగా ముందుకు తీసుకొచ్చారు.

నౌఖాళీ గాయాలు మానకుండానే ఆ కంటితడి ఆరకుండానే గత నాలుగు దశాబ్దాల కాలంలో ఏదో ఒకరూపంలో దేశంలో మతకల్లోలాలు సంభవిస్తూనే ఉన్నాయి. 1970 తర్వాత దేశ రాజకీయ సామాజికజీవనంలో మతవిద్వేష వాతావరణం, ఉధృతంగా కొనసాగి హింసా దౌర్జన్యాల స్థాయి పెరిగి, పెరిగి కొత్త ప్రాంతాల్లోకి మతకల్లోలాలు వ్యాపించి బాబ్రీమసీదు-రామమందిరం సమస్యతో మొత్తం దేశం సుడిగుండంగా మారటమేకాక, మనుగడకే ప్రమాదమేర్పడింది. 1947 తర్వాత నిజమైన శాస్త్రీయ, ప్రజాతంత్ర, లౌకిక విలువలను ప్రతిష్ఠించడంలో పాలకుల వైఫల్యంతో మతవాదం రంగప్రవేశం చేసింది. మతసమానత్వం పేర, మతసంప్రదాయాల్ని విలువల్ని విద్యద్వారా, ప్రచారసాధనాల ద్వారా ప్రచారంచేసే ప్రభుత్వ తప్పుడు సెక్యులర్ విధానాలను ప్రశ్నించాలి. వ్యతిరేకించాలి. సెక్యులరిజం ఒక జీవన విధానంగా వుండాలి.

వివిధ మతాలు చారిత్రకదశల్లో నిర్వహించిన పాత్ర గురించి భిన్నాభిప్రాయాలు వుండవచ్చు. కానీ ప్రస్తుతం మతానికుండవలసిన స్థానంపై భిన్నాభిప్రాయాలు వుండవలసిన అవసరంలేదు. మతం వ్యక్తిగతవ్యవహారంగా వుండాలి. రాజ్యవ్యవస్థకు మతానికి ఎలాంటి సంబంధమూ వుండకూడదు. మతపరమైన సంస్థలకు ప్రభుత్వాధికారంతో ఎలాంటి సంబంధమూ వుండరాదు. సెక్యులరిజం అంటే మతసమానత్వం పేరిట అన్ని మతవాదాలు, సనాతనభావాలు రచ్చకెక్కి రాజకీయ సామాజికజీవనంపై ఒత్తిళ్ళు కలిగించడం, సంక్షోభ వాతావరణం సృష్టించడం కాదు. సెక్యులరిజం అంటే మతంతో సంబంధంలేని రాజకీయ సమాజం అని అర్థం.

మతం పేరు,మతతత్వం పేరు. మతతత్వం అంటే మతం ఆధారంగా రాజకీయ అవసరాల కోసం ప్రజలను సమీకరించడం. మతప్రాతిపదికగా రాజకీయ కార్యాచరణను రూపొందించడం. మతాలకూ రాజకీయాలకూ గల లంకెను ఛేదించకుండా మతవాదం తగ్గదు. లౌకిక విలువల పునరుద్ధరణ జరగదు.

అన్నిరకాల మతతత్వానికి దోహదం చేస్తున్న శక్తుల్ని ప్రశ్నించాలి. "ఇస్లాం మతానికి ప్రమాదం" అనే నినాదంతో లేనిపోని భయాలను లేవనెత్తి ముస్లిం ప్రజాసమూహాలను తప్పుదారిపట్టించే ముస్లిం మతతత్వవాదులది రాజకీయపదవులు పొందేకుట్రే. ముస్లింలను మెజారిటీ ప్రజలకు శత్రువులుగా చిత్రీకరించి, తప్పుడు చారిత్రక వ్యాఖ్యానాలతో, హింసా దౌర్జన్య పద్ధతులతో, బలప్రదర్శనతో నేడు భారతీయజనతాపార్టీ, విశ్వహిందూపరిషత్తు, ఆర్.ఎస్.ఎస్., శివసేనల వీరవిహారమంతా రాజ్యాధికారం కోసం సాగుతున్న నాటకమే కానీ మతభక్తికాదు.

మతవాదాన్ని పెంచి పోషించి రాజకీయ లబ్ధిపొందటంలో ఏ పాలకపార్టీ తక్కువకాదు. నిస్సహాయులైన పీడింపబడుతున్న ముస్లిం మహిళలకు షాబానుకేసు సందర్భంగా సుప్రీంకోర్టు యిచ్చినతీర్పు చిన్న ఆశాకిరణం. ఆ మాత్రపు సంస్కరణలను సైతం భరించలేని ముస్లిం మతతత్వవాదులను సంతృప్తి పరచటానికి సుప్రీంకోర్టు తీర్పుకి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి, ఆతర్వాతనే హిందూ మతతత్వవాదులను సంతృప్తిపరచటానికి వివాదాస్పద బాబ్రీమసీదు-రామజన్మభూమి సముదాయాన్ని తెరిపించారు. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కుల ఊచకోతని పర్యవేక్షించి హిందూ మతతత్వవాదుల అండదండలు సంపాదించారు. మతతత్వవాదులను సంతృప్తిపరిచే ఈ కుట్రలే మతవాదం పరాకాష్ఠకు చేరుకునేందుకు దోహదపడ్డాయి.

"గత ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) వాడుకున్న హిందూ తురుపు ముక్కను ఈసారి మేం పూర్తిగా ఉపయోగించుకోబోతున్నాం" అని వాజ్‌పాయి ప్రకటించారు. గత ఎన్నికల్లో రాజీవ్‌గాంధీకి అండగా నిలబడ్డ విశ్వహిందూపరిషత్తు, ఆర్.ఎస్.ఎస్.లు బి.జె.పి.కి పట్టం కట్టేందుకే అద్వానీని రథం ఎక్కించి రామమందిర నిర్మాణం పేరిట 'కరసేవ' చేపట్టాయి. కమలం గుర్తుతో ఎరుపెక్కిన అద్వానీ రథయాత్ర అధికారంకోసమో, రామభక్తి పరాయణత్వమో విజ్ఞులైన ప్రజలే ఆలోచించాలి. మొన్నటిదాకా జపించిన గాంధియన్ సోషలిజాన్ని గాలికొదిలేసి రాజకీయ అర్థికసమస్యల మీద ప్రజలను సమీకరించే శక్తిలేక రామానామమంత్రం జపించే ఈ తప్పుడు విధానాన్ని వ్యతిరేకించాలి.

రాజకీయాల్లో మతతత్వం పెరిగిన క్రమంలో బాబ్రీమసీదు రామజన్మభూమి అత్యంత వివాదాస్పదం చేయబడింది.ఒకనాడు రామ్‌చబూత్రా వద్ద రామమందిర నిర్మాణం అనే మపాంతల డిమాండ్, 1949 తర్వాత మసీదు అవరణమే మందిరస్థలం అనే డిమాండుగా, 1990లో మసీదు కూలగొట్టి మందిర నిర్మాణమనే మతవాద డిమాండ్‌గా మారటానికి మతవాదం రాజకీయాలే ప్రధానపాత్ర వహిస్తున్నాయి. రామమందిర నిర్మాణానికి ఎవరూ వ్యతిరేకులం కాదు. కానీ ఆ నిర్మాణం మైనారిటీ ప్రజల విశ్వాసాలను, కట్టడాలను ధ్వంసంచేసి మాత్రంకాదు.

అయితే మధ్యయుగాల్లో ప్రార్థనామందిరాల కూల్చివేత వెనుక రాజకీయ, ఆర్థిక స్వభావాన్ని చూడకుండా మతదృష్టితో చూసి, గతంలోని దురదృష్టకర ఘటనల ఆధారంతో మతవాదులు తమకు అనుకూలవాదంతో ముందుకొచ్చారు. దేశంలో ఏ ముస్లిం రాజు ఆలయాలజోలికే వెళ్ళలేదని కాదు. ఈ మాటకొస్తే పర మతస్థుల ఆలయాలను, పవిత్రప్రాంతాలను ధ్వంసం చేయడంలో విజేతలందరూ ఒకటే. అందుకు చరిత్రలో లెక్కలేనన్ని ఆధారాలున్నాయి. నేటి ప్రసిద్ధ హిందూదేవాలయాల్లో అధికభాగం బౌద్ధారామాలే. మన దైనందిన జీవితంలో ఈ సమస్య ఒకస్థలానికి సంబంధించిన చిన్న వివాదంగా మొదలై నెమ్మదిగా పెరిగి పెరిగి భారతచరిత్రను ఒకఅంచుకు నెట్టగల ప్రమాదస్థాయికి చేరుకుంది.

రామజన్మభూమికి చారిత్రిక ఆధారం ఎవరూ కల్పించలేరు. బాబ్రీమసీదు ఉనికిని ఎవరూ ప్రశ్నించలేరు. రామాలయం కూల్చి మసీదు కట్టారన్నవాదం తప్పో, కాదో తేల్చివెప్పే అధికారం. తమకే దత్తం చేసుకున్న విశ్వహిందూపరిషత్తు ధోరణిలో చారిత్రకత లేదు, తార్కికత లేదు. శాస్త్రీయత లేదు.(షాబానో కేసులో) ఖురాను, షరియత్‌ల విషయంలో తలదూర్చే అధికారం సుప్రీమ్‌కోర్టుకి లేదన్న ముస్లిం మతతత్వానికీ, ఇప్పుడు కోర్టు తీర్పుకి విలువలేదంటున్న హిందూ మతతత్వానికి లేడా లేదు.

దేశంలో మసీదులన్నీ ఎప్పుడో ఆలయాలుగా వుండివుంటాయని హిందూ మతతత్వవాదుల వాదం, దాదాపు 3500 మసీదుల్ని మందిరాలుగా మార్చాలన్న ధ్యేయం, భారత రాజకీయాల్లో మతవాదం రామజన్మభూమికి పరిమితం కాబోదన్నది స్పష్టం చేస్తున్నది. చరిత్రలో జరిగిపోయిన సంఘటనలకు తప్పుడు వ్యాఖ్యానాలు రుద్ది వర్తమానంలో రాజకీయ ప్రయోజనం కోసం మతప్రాతిపదికగా 'విముక్తి' పేరిట విద్వంస కార్యక్రమాలు చేపట్టడం అనాగరికచర్య, అమానుషచర్య, హిందూ మతత్వం హిందూ రాజ్యనిర్మాణవాదంగా రూపుదిద్దుకోవడం మొత్తం భారతదేశ చరిత్ర,సమగ్రతలకు, సంస్కృతికి ప్రమాదకరమని, మతజాతీయవాదం అంతిమంగా ఫాసిజంగా మారుతుందనీ, నేటి భారతరాజకీయాలు హిట్లర్ వాదానికి పునర్జన్మనిస్తాయని ప్రసాదించేవైపు ప్రయాణించరాదని ప్రజాతంత్రవాదులు స్పష్టత చేయాలి. లౌకిక ప్రజాతంత్ర విలువలపట్ల గౌరవంగల మేధావులు, రచయితలు, కళాకారులు ఈ సమస్యపై గతంలో చూపిన నిర్లక్ష్యంమాని తమ చైతన్యవంతమైన పాత్రను నిర్వహించకుంటే రానున్న చరిత్ర మనల్ని క్షమించదు.

ఒక ప్రజాస్వామిక లౌకికరాజ్యంలో మెజారిటీ ప్రజలు మైనారిటీ ప్రజలపట్ల చూపవలసిన ప్రజాస్వామిక ఔదార్యాన్ని ప్రజలందరూ ప్రదర్శించాలి. వివాదం కాని అంశం అత్యంత వివాదాస్పదంచేయబడిన నేపథ్యంలో, రాజకీయాలే ప్రధాన భూమికకానీ,మతవిశ్వాసాలుకావు, కాబట్టి ఈ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఏ మాత్రమైనా మిగిలిఉంటే ఆ దిశగా మార్గాలను వెంటనే అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంలో ప్రభుత్వం మతవాదులకు లొంగరాదని కోరుతున్నాం.

రామజన్మభూమి సమస్యతో మతతత్వం ఆగేదికాదు. మతప్రాతిపదికగా విభజన జరిగేవరకూ అది నిద్రపోదు. ఈ క్రమంలో రాజకీయవ్యవస్థ ప్రమాదాల అంచుకు చేరుకుంటుంది. కాబట్టి మతకలహాలకు, మతప్రాతిపదికపై జరిగే విభజనకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిస్తున్నాం.

మతకల్లోలాల అణచివేత పేరున కర్ఫ్యూలు,కాల్పులు, దిగ్బంధ పరిస్థితుల్లోకి జనజీవితం నెట్టివేయబడుతుంది. మతతత్వం చిమ్మిన విషపు వాతావరణం నుండి రక్షణకోసం జననమూహం పోలీసులు సైన్యంపై ఆధారపడే క్రమంలో రాజ్యహింస చట్టబద్ధమవుతుంది. రాజ్యాంగ యంత్రపు అభయహస్తం లేకుండా రాజకీయ నాయకులు సామరస్యత విలకపలుకుల ఊరడింపులు లేకుండా బ్రతకలేమనే భ్రమాన్విత వాతావరణం కల్పించబడుతుంది. శాంతికోసం రక్షక బలగాలపై ఆధారపడే రాజకీయవ్యవస్థ చివరకు ప్రజాస్వామికానికి తిలోదకాలిచ్చి ఫాసిజానికి తనను తాను సమర్పణ చేసుకుంటుంది.

మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా వుండనివ్వండి! గనుల్లో ఫ్యాక్టరీల్లో, పొలాల్లో, అడవుల్లో, ఆఫీసుల్లో, వాడల్లో అన్ని మతాలవారు కలిసి జీవిస్తూ సభ్యతగా బ్రతికే మన జీవనవిధానాన్ని అలాగే పరిరక్షించండి. అత్యంత సంక్షుభిత, కల్లోలాల సమయంలో మౌనం, తటస్థత పాటిస్తే మనం భావితరాలకు అందించే వారసత్వం ఏమీ మిగలదు. గురునానక్,కబీర్, నాందేవ్, తులసీదాస్, బాబాఫరీద్‌లు మధ్యయుగాలనాడు మనకందించిన సందేశం సౌభ్రాతృత్వం! ఫైజ్ అహ్మద్, గురజాడ, ముక్తం మొహియిద్దీన్‌ల స్వప్నం మనందరి సమైక్యజీవనం! భగత్‌సింగ్, రాజగురు, ఆజాద్‌ల శిరస్సుల సందేశం సామ్రాజ్యవాదాన్నే కాదు దాని వారసత్వపు విలువలను పూర్తిగా విధ్వంసం చెయ్యటం! ఎర్రకోటలో ఉరితీయబడ్డ ఆజాద్ హింద్‌ఫౌజ్ యోధుడు అబ్దుల్ రషీద్, తెలంగాణాలో నిజాం కర్కశత్వానికి బలయిపోయిన బందగీ మనకందించిన సమైక్య పోరాట వారసత్వాన్ని పదిలపర్చుకుందాం.

మతం పేర చెలరేగుతున్న మారణకాండను ప్రతిఘటించి సెక్యులర్, ప్రజాస్వామిక సంస్కృతిని కాపాడి సుధృఢం చేసేందుకు పాత్రికేయులు, రచయితలు, కవులు, కళాకారులు అంతా కలగలిసి సమిష్టిగా ఏర్పాటుచేసిన "మతతత్వ వ్యతిరేక సాంస్కృతిక వేదిక" 81 మంది బాధ్యత కలిగిన పౌరుల సంతకాలతో డిసెంబర్ 19వ తేదీ, బుధవారంనాడు నగరంలో పాత్రికేయుల సమక్షంలో విడుదల చేసిన సంయుక్త ప్రకటన పూర్తి పాఠాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాం!

--సంపాదకుడు

సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన వారిలో శ్రీయుతులు రాచకొండ విశ్వనాథశాస్త్రి, కాళీపట్నం రామారావు, రంగనాయకమ్మ, సి.నారాయణరెడ్డి, జిలానీబాను, ఆళ్వారుగౌడ్, వ్రత్యగాత్మ, చేకూరి రామారావు, నాయని కృష్ణకుమారి, నగ్నముని, కె.శివారెడ్డి, వరవరరావు, శివసాగర్, టి.వైకుంఠం, ఎ.అర్. కృష్ణ, చంద్ర, శీలావీర్రాజు, సి.రాఘవాచారి, కె.బి.తిలక్, వెద్దిబొట్ల సుబ్బారావు మయ్య, తాతినేని ప్రకాశరావు, వేగుంట మోహన్‌ప్రసాద్, గద్దర్, కె.బాలగోపాల్, బొజ్జా తారకం ప్రభృతులు వున్నారు.

వేదికకు శ్రీయుతులు కాళోజీ, ఎం.టి.ఖాన్, ఎ.బి.కె.ప్రసాద్, చలసాని ప్రసాదరావు సారథ్యం వహిస్తున్నారు.

బాలల మనోవికాసానికి చిత్రాలు

హైదరాబాద్, డిశంబరు 20:

చిన్నపిల్లల మనస్తత్వాలను అర్థం చేసుకొని వారికి అభిరుచివున్న రంగాలలోనే వారిని ప్రోత్సహించాలనే ఇతివృత్తంతో శ్రీ ఎం.ఎన్.రాజు ఒక చిత్రాన్ని నిర్మించాలనుకున్నారు. ఈ చిత్రం పిల్లలలో ఆలోచనా జ్ఞానాన్ని పెంచే విధంగా ఉంటుంది. కథ తయారై సిద్ధంగా వుందని, ఈనెలాఖరులోగా పూర్తి సెటిల్‌మెంట్ అవుతుందని, హీరో, హీరోయిన్‌లను కూడా నిర్ణయించామని దర్శకునివద్ద నుండి ఆమోదం రాగానే పూర్తి వివరాలు తెలియజేస్తారని శ్రీ రాజు అన్నారు.

శ్రీ ఎం.ఎన్.రాజు దూరదర్శన్ కార్యక్రమాలద్వారా అనుభవం సంపాదించారు. 1988లో శివరాత్రి సందర్భంగా 'హరహర మహాదేవ' ప్రత్యేక రూపకాన్ని రూపొందించి అశేష ప్రజల ఆదరాభిమానాలు పొందారు. ప్రముఖ గాయకుడు కీర్తిశేషులు స్వర్గీయ ఎ.ఎం. రాజా, రచయిత అవిశెట్టిలపై డాక్యుమెంటరీ చిత్రాలు కూడా ఆయన నిర్మించారు. రాష్ట్రంలో ఐక్యరాజ్యసమితి విద్యావిభాగానికి నిర్వహణ కార్యదర్శిగా 1989 అక్టోబర్ నుండి వ్యవహరిస్తున్నారు. శ్రీ రాజు సంతోష్‌నగర్‌లోని ఇండో ఇంగ్లీష్ హైస్కూలుకు కరస్పాండెంట్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. చిన్న పిల్లల్లో విజ్ఞానాన్ని పెంచాలనే ఉత్సాహం, అభిరుచివున్న శ్రీ ఎం.ఎన్.రాజు 1960లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ ఆశయాలకు స్వస్తి చెప్పకుండా ఉద్యోగాన్నే వదులుకొని స్కూలును ప్రారంభించారు. రాష్ట్రస్థాయిలో ఏ పోటీలలో పాల్గొన్నా ఆ స్కూలుకు తప్పకుండా బహుమతులు వస్తున్నాయి. శ్రీ రాజుకు యువకులలో కూడా విజ్ఞానం పెంచాలని 'విజ్ఞాన వీవంచి' అనే టి.వి క్విజ్ కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలో ఈ క్విజ్ సీరియల్‌గా దూరదర్శన్‌ద్వారా ప్రసారమవుతుంది. శ్రీ రాజు శిష్యరికంలో ఎంతో మంది నటులు, క్రీడాకారులు తయారైనారు. ప్రస్తుతం తెనాలి రామకృష్ణగా టి.వి.శ్రోతలకు సుపరిచయమైన శ్రీ అశోక్‌కుమార్, శ్రీ సి.వి.ఎల్.నరసింహారావు ఈయన శిష్యులే. దూరదర్శన్ జాతీయ కార్యక్రమాలకోసం 'సంభవామి యుగే యుగే', 'క్షితికి ఉన్ ప్యార్' అనే రెండు హిందీ స్క్రిప్టులు నర్మిట్ చేశారు. శ్రీ ఎం.ఎన్.రాజు ఎంతో మంది చిన్న పిల్లలను దూరదర్శన్‌కు పరిచయం చేశారు. అవకాశం వున్నప్పటికి క్రైమ్, ప్రేమ సినిమాలు నిర్మించదలుచుకోలేదని, తాము తీసే చిత్రాలు కూడా బాలల మనోవికాసానికే అని శ్రీ ఎం.ఎన్.రాజు చెప్పారు.

భూసారపరిశోధనకై రు.18లక్షల అమెరికాగ్రాంటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20:

భూసారానికి సంబంధించిన విషయాలలో క్రిమికీటకాలు, సూక్ష్మజీవులపాత్రపై అధ్యయనం జరిపేందుకు ఉద్దేశించిన ఒక భారత-అమెరికన్ పరిశోధనా కార్యక్రమానికై బనాబస్ యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ శాస్త్రాల సంస్థకు అమెరికా వ్యవసాయ విభాగం రు.18.34 లక్షల గ్రాంటును విడుదల చేసింది.

ఈ పరిశోధనా కార్యక్రమం మూడేళ్లపాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పరిశోధకులు తొలుత మట్టి నుంచి క్రిమికీటకాలను సమూనాగా సేకరించే పద్ధతులను రూపొందిస్తారు. ఆ తరువాత ఉత్తరప్రదేశ్‌లోని పద్నికబయళ్లు, పంటపొలాలు, అటవీప్రాంతాలలో మట్టి నుంచి ఇతర సూక్ష్మజీవులను వేరుచేసి చూస్తారు. ఈ భారత-అమెరికన్ ఉమ్మడి కార్యక్రమం భూసారం అభివృద్ధికి అనుసరించదగిన మెరుగైన నిర్వహణా పద్ధతులను అందుబాటులోకి తెస్తుందని భావిస్తున్నారు.

రష్యాలో అనాథలకు ఠెరిసా సహాయశిబిరాలు

కలకత్తా, డిసెంబర్ 20:

రష్యాలో అనాథలకు మరిన్ని శరణాలయాలు ఏర్పాటుచేసేందుకు అనుమతించవలసిందిగా మదర్‌ఠెరిసా సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్‌ను కోరనున్నట్లు సోవియట్ ప్రతినిధి బృందం నాయకురాలు కుమారి జెన్‌రి యోట్టా నికోలెవ్నా తెలిపారు. ఈమె సోవియట్- భారతదేశం మాగజైన్ "డైలాగ్" ఎడిటర్ కూడా.

విశాల భారతం

సమస్యలను హరించే వ్యర్థ పదార్థాల వినియోగం

నానాటికీ అధికమవుతున్న విద్యుచ్ఛక్తి, ఆయిల్ కొరతల సమస్యలను అధిగమించడానికి వ్యావసాయిక వ్యర్థపదార్థాలను తిరిగి వినియోగించడమే సరైన మార్గం. ఏడాదికి పనికి రాని చెత్తాచెదారం 350 మిలియన్ టన్నులకు మించినదిగా తయారవుతోందని ఒక అంచనా. 170 నుంచి 180 మిలియన్ టన్నులకు రెట్టింపు కాగల అవకాశం జనాభా పెరుగుదలను బట్టి ఏర్పడనున్నది.

అయితే ఈ వ్యర్థపదార్థాలను వంట చెఱుకుగా ఉపయోగిస్తే వాతావరణంలోని కార్బన్‌డైయాక్సైడ్ స్థాయిని పెంచదు. నేషనల్ వేస్ట్ మేనేజిమెంట్ కౌన్సిల్ ఈ అంశంపై ఒక విభాగాన్ని ఏర్పాటు చేసింది. నాగపూర్‌లోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ పి. ఖన్నే దీనికి అధ్యక్షులై సమస్యను గుర్తించడానికి, అధ్యయనం చేయడానికి ఏర్పాట్లు చేసారు. వ్యర్థపదార్థాలను ప్రయోగాత్మకంగా తిరిగి వినియోగించడానికి అనువైన పద్ధతులను విస్తృత పరిధిలో అన్వేషిస్తున్నారు.

ఈ విభాగం వారు 322 మిలియన్ టన్నుల వ్యవసాయక వ్యర్థపదార్థాలు, 1365 మిలియన్ టన్నుల పశువుల పేడ, 49 మిలియన్ టన్నుల వరి ఊక, పొట్టు, వేరుశనగ తొక్కల వంటి వ్యవసాయ పరిశ్రమల విసర్జిత పదార్థాలు, 100 మిలియన్ టన్నుల మానె విత్తనాల పీప్పి, 5 మిలియన్ టన్నుల మలము, మరియు 10మిలియన్ టన్నుల గ్రామీణ ప్రాంతాల చెత్త తయారవుతోందని ఒక అంచనా వేసారు. ఈ వ్యర్థపదార్థాలను వాయురూపంగా మార్చి శక్తి ఉత్పాదనకు కృషి చేయాలని, మెథనాల్ మాదిరిగా ద్రవరూపంలోకి మార్చి మోటారు వాహనాలకు ఉపయోగించాలని, ఇంజన్లలో చమురుగా వినియోగించాలని వీరు సలహా ఇచ్చారు. వ్యావసాయిక ఉత్పత్తుల ద్వారా విసర్జించబడే ముడి వస్తువులు, వరి ఊక వంటి వాటితో శుద్ధిగల మండే వాయువును తయారు చేయాలి. వీటిని ఉపయోగించే పంజాబ్‌లో ఒక పది మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌ను నిర్వహిస్తున్నారు. వరి పంటలు సాగు చేయడం విస్తృతమవుతున్న కొలది ప్రతి ఏడాది 20 మిలియన్ టన్నుల వరి ఊక పెరుగుతున్నది. ఇండియన్ ప్లైవుడ్ ఇండస్ట్రీస్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు వరి ఊకతో బోర్డ్ (కలప చెక్కలు)లను తయారు చేయడానికై ఒక బెంగుళూరు సంస్థకు అనుమతి ఇచ్చారు. ఈ సంస్థ గణనీయమైన ఫలితాలను సాధించింది. రోజుకు రెండు టన్నుల వరి ఊకతో బోర్డులను తయారు చేస్తోంది. ఇవి అగ్ని ప్రమాదాల నుంచి తట్టుకోగలవు. చిరకాలం మన్నికగా వుంటాయి. ఖరీదు విషయంలో కూడే ప్లైవుడ్ బోర్డుల ఖరీదులో సుమారు సగం ధర మాత్రమే వుంటుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలలో వివిధ సంస్థలను సమన్వయపరచి ఏజన్సీలను ఏర్పరచి ప్రయోగశాలల నుంచి వివిధ ప్రాంతాలకు సాంకేతిక పరిజ్ఞానం అందించితే వ్యర్థపదార్థాలు తిరిగి వినియోగంలోకి వచ్చి సత్ఫలితాలు అందగలవని ఈ విభాగం వారు సిఫారసు చేసారు.

దరిదాపు 600 మిలియన్ టన్నుల వ్యవసాయ పంటల, విసర్జితాలు, వ్యావసాయ పరిశ్రమల వ్యర్థ పదార్థాలను దేశంలో తిరిగి ఉపయోగించితే ఆర్గానిక్ కెమికల్స్ ఉత్పత్తి పెరిగే అవకాశం మెండుగా వుంటుంది. విద్యుచ్ఛక్తి ఆయిల్ కొరతలు సృష్టిస్తున్న సమస్యలను పరిణత స్థాయిలో ఎదుర్కోవాలంటే వ్యర్థ పదార్థాలను తిరిగి వినియోగించుకొనవలసి వున్నది.

విశ్వదర్శన

"తప్పుచేశాను! మన్నించండి!"

పోలెండ్ అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్న జనరల్ జారుజెల్స్కీ తన దేశ ప్రజలను క్షమాపణ కోరారు. కమ్యూనిస్టు పాలనలో జరిగిన అన్యాయాల మూలంగా ఎన్నో బాధలు పడిన పోలిష్ ప్రజలు తనను మన్నించాలని ఆయన కోరారు.

"సారీ అన్న పదం యథాలాపంగా అన్న మాటగా మీకు తోచవచ్చు. కాని నాకు యింతకన్నా మంచిమాట దొరకడంలేదు" అని జనరల్ జారుజెల్స్కీ అన్నారు.

పాత పాలనా వ్యవస్థ వల్ల కలిగిన కష్ట-నష్టాలకు

మేరీమాత ఆలయంలో ప్రార్థనలు చేస్తున్న వలేసా

ఒక కమ్యూనిస్టు అధినేత ప్రజలకు క్షమాపణలు చెప్పడం తూర్పు ఐరోపాలో యిదే మొదటిసారి.

"పోలిష్ ప్రజలు ఎన్నో అన్యాయాలకు గురయ్యారు. బాధలు పడ్డారు. ఆ కోపతాపాలు యింకా అలాగే వుంటే వాటిని నామీద చూపించండి!" అని జనరల్ జారుజెల్స్కీ చెప్పారు. తన మాజీ కమ్యూనిస్టు సహచరులు చిత్తశుద్ధితో, నిజాయితీతో పనిచేశారని, అందుచేత జరిగిన పొరబాట్లకు వారిని నిందించవలదని ఆయన కోరారు.

పోలెండ్ విషమ స్థితిలో వున్నప్పుడు తాను తీసుకున్న చర్యలనుబట్టి తన నాయకత్వం మంచి చెడ్డలను నిర్ణయించవలసిందిగా ఆయన అభ్యర్థించారు. సోలిడారిటీ ట్రేడ్ యూనియన్‌ను అణచివేయడానికి 1981లో సైనిక శాసనాన్ని అమలు చేసిన సంగతిని ఆయన అన్యాపదేశంగా యిలా ప్రస్తావించి, తన చర్యను సమర్థించుకున్నారు. సోలిడారిటీని తాను అణచివేయలేకపోయినట్లయితే సైనికంగా జోక్యం చేసుకోవలసివస్తుందని రష్యా తనకు హెచ్చరించినట్లు జారుజెల్స్కీ అంతకుముందు ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం సబబుగా వుంటుంది.

ఇదిలా వుండగా ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించి డిసెంబరు 21న అధ్యక్ష పదవిని స్వీకరించబోతున్న సోలిడారిటీ నాయకుడు లేఖ్‌వలేసా జెస్టోచోవా నగరంలోని పోలెండ్ రాణి (మేరీమాతను అక్కడ ఆ పేరుతో పిలుస్తారు) ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. జాతి సేవకు తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు ఆయన ఆ ఆలయంలో శపథం చేశారు. కాథోలిక్ మతస్థుడయిన వలేసా మెడలో మదోనా చిత్రపటం వున్న గొలుసు ఎల్లవేళలా వుంటుంది.

వలేసాతో అధ్యక్ష పదవికి పోటీ చేసిన ప్రవాస పారిశ్రామికవేత్త టిమిన్‌స్కీ ఎన్నికలలో రిగ్గింగ్ జరిగిందని మొదట ఆరోపించారు. కాని తన ఆరోపణకు మద్దతుగా ఎలాంటి సాక్ష్యం లభించలేదని ఆ తరువాత ప్రకటించారు. వలేసా ప్రభుత్వంలో ఎవరెవరు వుంటారన్న ఊహాగానాలు వార్సాలో బాగా వినపడుతున్నాయి. సోలిడారిటీ న్యాయవాది అయిన జాన్ గిల్స్ జెవిస్కీని ప్రధాని చేయగలరని అనుకుంటున్నారు. పాత ప్రభుత్వంలోని యిద్దరు మంత్రులకు కొత్త ప్రభుత్వంలో కూడా స్థానం వుండగలదని అభిప్రాయపడుతున్నారు.

బ్రిటీష్ బాలికల స్పీడ్!

బ్రిటన్‌లో అమ్మాయిలు సెక్స్ విషయంలో అబ్బాయిలతో పోల్చి చూస్తే చాలా స్పీడుగా వున్నారట! దేశంలోని బాలికలలో దాదాపు సగం మంది 16వ యేడు వచ్చే సరికే ల

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము. తన మనంబున కను దాన్ నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మతాతీత మానవతా సేవ!

ఉత్తరాది భగ్గున మండుతున్నది. ఉత్తరప్రదేశ్‌లోని అనేక పట్టణాలలో మతకల్లోలకాండ అమాయకుల ప్రాణహరణంలో కొత్త రికార్డు నెలకొల్పుతున్నది. అలీగఢ్, మీరట్, కాన్పూర్, ఆగ్రా తదితర పెక్కు పట్టణాలు మతరక్కసి కోరలకు రుచికరమైన కూరలుగా నంజుడు అయిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా ఉత్తరప్రదేశ్‌లో కూడా ప్రభుత్వ పతన సన్నివేశం జరిగిపోయి ఉంటే అల్లర్లు కూడా సద్దుమణిగిపోయి ఉండేవేమోగాని, ములాయంసింగ్ యాదవ్ సర్కారుకు అయువు తొందరగా మూడటం లేదు.

అయోధ్యవరంగా రగిలిన ఆవేశ కావేషాలు ఉత్తరాదిలో మెజారిటీ మతస్థులలో మత దురభిమానాన్ని తీవ్రంగానే రగిలించినట్లు రూఢి అవుతున్నది. బి.జె.పి., ఆర్.ఎస్.ఎస్. విశ్వ హిందూ పరిషత్ సాగించిన విస్తృత ప్రచారం హిందూమత విశ్వాసాలను ఉన్మాదస్థాయికి రెచ్చగొట్టేందని వెల్లడి అవుతున్నది. మెజారిటీ మతస్థుల వోట్ల వేటలో బి.జె.పి.తో బాటు కాంగ్రెస్ కూడా పోటీ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. అక్టోబరు 30వ తేదీ కరసేవ కల్లోలానికి ముందు తాను చేసిన వీరాలాపనలకు, కరసేవకులపై ప్రదర్శించిన కఠినవైఖరికి ములాయంసింగ్ యాదవ్ ఇప్పుడు మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి తలఎత్తింది. వాస్తవానికి ములాయం అప్పుడు సెక్యులర్ అతివాదాన్ని అవసరానికి మించి ప్రదర్శించారు. చీటికీ మాటికీ కరసేవ కార్యక్రమాన్ని సవాలు చేస్తూ మాట్లాడారు. అది ఆయన ప్రభుత్వంపట్ల మెజారిటీ మతస్థులలో ఏహ్యభావాన్ని కలిగించింది. సాధు రామభక్తులనుకూడా వీర, విజృంభిత హనుమానులుగా మార్చివేసింది. కేంద్రంలో అధికారం చేతులు మారిన తర్వాత కాంగ్రెస్ చేయూతతో కనాకష్టంగా తాను అధికారంలో కొనసాగవలసి వచ్చిన విచిత్ర వాతావరణంలో విధి లేక ములాయం తన వైఖరిని మార్చుకుని అయోధ్యలో సత్యాగ్రహులకు ఏ అపాంతరమూ కలగకుండా చేసినప్పటికీ అధిక సంఖ్యాకులలో ఆయన పట్ల గూడుకట్టుకున్న ఆగ్రహం అంతరించలేదు. అక్టోబరు 30వ తేదీనాడు అంతకు ముందు కరసేవకులపై కాలుదువ్వినందుకు హిందువులు, ఆ పిదప మారిన పరిస్థితులలో హిందూ తీవ్రవాదుల వల్ల పూర్వపు కాఠిన్యతను విడనాడినందుకు ముస్లింలు కూడా ములాయంసింగ్ యాదవ్‌ను ఈసడించుకుంటున్నారు. ఆ విధంగా ఆయన ఉభయభ్రష్టత్వం పొందాడు.

ముఖ్యంగా మెజారిటీ మతస్థుల నిరసనకు గురి అవుతున్న ములాయంను భుజాన మోయడం ఆత్మహత్యా సదృశమని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నది. అంతే కాదు. వసంతసాథే వంటి కాంగ్రెస్ సీనియర్ నాయకులే కొందరు బాబ్రీ మసీదును వేరొక చోటికి తరలించడానికి ముస్లిం సోదరులు ఒప్పుకోవాలని ఉద్బోధించడం హిందూ వోటుకోసం ఆ పార్టీ పడుతున్న ఆరాటాన్ని అద్దం పట్టి చూపుతున్నది. ఈ పరిస్థితులలో ఉత్తరప్రదేశ్‌లో ములాయంసింగ్ అధికార నౌక మునగడం ఖాయమనిపిస్తున్నది.

అధికారంలో ఎవరు ఉన్నా, ఎవరు ఊడినా వోటు కోటలను ఎవరు కొల్లగొట్టుకుపోయినా ఫరవాలేదు గాని పదవీ రాజకీయ క్రూర పాచికలాటలో అమాయకుల ప్రాణాలు పేవులుగా మారడం, మత సామరస్యం క్షతగాత్రమై, గత ప్రాణియై చితి మీదికి చేరడం అత్యంత బాధాకరం.

అద్వానీ రథయాత్ర, రామజ్యోతి యాత్ర, కరసేవ, సత్యాగ్రహ కార్యక్రమాలు మున్నగు నందర్భాలలో మత రాజకీయవాదులు సాగించిన వర్యలనలు, ప్రసంగాలు వాటి క్యాసెట్ల నిరంతర ఘోష మతోన్మాద బీజాలను విస్తారంగా నాటాయి. అవి అప్పుడే మొలకెత్తి మ్రానులై, విరగ కాస్తున్నాయి.

ఎడతెరిపి లేకుండా రాలుతున్న ఈ పచ్చి నెత్తుటి ఫలాలను ఆరగించి పోతరిస్తున్న ఎతోన్మాద విలతమృగం మరింతగా మృత్యు విహారం చేస్తున్నది. ఈ విషాద విలయంలో నిస్సిగ్గుగా రక్తపోళీ జరుపుకుంటున్న రాజకీయ పార్టీల వల్ల సమాజానికి మేలు ఏ మాత్రమూ జరగదు కదా, మరింత కీడు జరగడం ఖాయం.

అయోధ్యవరంగా వీర హిందువులు ఉత్తరాదిలో సాగించిన ఉన్మత్త ప్రచారం, దానికి ప్రతిగా ముస్లిం మతవాదులు సాగించిన విషప్రచారం ఉత్తరాదిలో ఉభయ మతస్థులకు మధ్య ఇప్పుడే కాదు ఎప్పుడు కూడా పచ్చిగడ్డి సైతం భగ్గుమనే పరిస్థితిని సృష్టించింది.

పంజాబ్‌లో సిక్కు తీవ్రవాదం మరింత కాఠిన్యతను సంతరించుకొని వెర్రితలలు వేస్తున్నది. మహిళలు ఆధునిక దుస్తులు ధరించరాదని, కేశఖండన చేసుకోరాదని ఇత్యాది అమానుష ఆదేశాలు ఇచ్చే స్థాయికి ఎదిగింది. ఇంచుమించు అన్ని మతాలూ ఆటవిక ధోరణుల అమోఘ ప్రదర్శన విశృంఖలంగా సాగిస్తున్నాయి. ఇది అభ్యుదయ శక్తుల నిర్వీర్యతను సూచిస్తున్నది.

ఇప్పటికైనా అభ్యుదయ శక్తులు మేలుకొని ఉభయ మతాలకు చెందిన సామాన్య ప్రజానీకాన్ని, అమాయకకోటిని కూడగట్టి ఒక ఆర్.ఎస్.ఎస్., ఇంకొక భజరంగదళ్, మరొక మజ్లిస్ మాదిరిగానే మతాతీత మానవతా సేనను నెలకొల్పడం అవసరం. అట్టి దళాన్ని ఊరూర వీర్పరచి మానవతకు, మత సఖ్యతకు గట్టిరక్షణ దుర్గాన్ని నిర్మించవలసిన చారిత్రిక అవసరం నేడు తల ఎత్తింది.

చెరకుధరల నిర్ణయం పదేపదే ప్రభుత్వవైఫల్యం

సంక్షోభంలో ఇరుక్కున్న చక్కెర పరిశ్రమ ప్రస్తుత సంక్షోభానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ బాధ్యులే. టన్ను చెరకు కనీస ధర 230 రూపాయలుగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే ఒక ప్రకటన చేసింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తాను మద్దతు ధరను ప్రకటించాల్సి వుంది. అయినా ఇప్పటికీ ఆ ప్రకటన వెలువడలేదు. ప్రభుత్వాల ఈ నిర్లిప్తత చక్కెర పరిశ్రమను నిలువునా సంక్షోభంలో ముంచింది. మరి క్రషింగ్ ప్రారంభమైనాక కూడా ఆ ధర ప్రకటించక పోవటం చెరకు రైతాంగం పట్ల ప్రభుత్వాలకున్న చులకన భావాన్నే విశదం చేస్తుంది. ఏ ఇతరవాణిజ్య పంటలనుంచి రానంత ఆదాయం చెరకు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్నది. ఈ ఆదాయం వివిధ రీతుల్లో వుంటూ, పరోక్షంగా బలహీన వర్గాల జీవన విధానాన్ని మెరుగు పరచటానికి ఎంతో ఉపయోగ పడుతుంది. చెరకు సాగులో వున్న ప్రాంతాలలో ఏడాదికి 10 నెలలు కూలి జనానికి జీవనాధారం లభిస్తుంది. ఏ యితర పంట కూడా ఇంత దీర్ఘకాలం జనానికి పనిని చూపించలేదు. వందల కోట్ల రూపాయల విదేశీ మారకాన్ని అదా చేయటానికి కూడా చెరకు కారణమవుతున్నది. అయినా ఈ రంగంపై ప్రభుత్వాలకు చిన్న చూపే వారి లోపభూయిష్ట విధానాలకు నిదర్శనం.

దేశంలోని చాలా ప్రాంతాలలో సెప్టెంబరు 15 నుంచే చెరకు క్రషింగ్ ప్రారంభమవుతుంది. కనీసం అప్పటికయినా కేంద్రం కనీస చెరకు ధరను ప్రకటించడం విజ్ఞత. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సంక్షోభంలో ఇరుక్కున్న కారణంగా అది సకాలంలో చెరకు ధర ప్రకటించ లేక పోయింది. వి.పి.సింగ్ రాజీనామాకు కొద్ది రోజుల్లో ముందు మాత్రమే మొక్కుబడిగా ధర ప్రకటించబడింది.

ప్రకటించిన ఈ ధర కూడా అస్తవ్యస్తంగా వుంది. చెరకు ధరతో పాటు లెవీ పంచదార ధర, లెవీ పంచదార శాతం, 8.5 శాతం పంచదార దిగుబడికి మించి రికవరీ వచ్చిన ఫ్యాక్టరీలు అదనంగా రైతుకు చెల్లించాల్సిన ధరను కూడా ప్రకటించాలి. వీటిలో ఏ ఒక్కటీ శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వం గాని, ఆ తర్వాత అధికారం చేతబట్టిన శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం కాని చేయలేదు.

టన్ను చెరకు ధరను పది రూపాయలు పెంచినపుడు, ఆ దామాషాలో లెవీ పంచదార ధర కూడా పెరగాలి. లెవీ పంచదార ధర ఫ్యాక్టరీలు రైతాంగానికి యిచ్చే రాయితీలతో ముడిపడి వుంటుంది. లెవీ క్రింద కేంద్ర ప్రభుత్వానికి ఉత్పత్తిలో ఎంత శాతం ఫ్యాక్టరీలు యివ్వాలో ఇప్పటికీ తెలియజెప్ప లేదు. గత ఏడాది లెవీ పంచదార ధర క్వింటాలుకు 498 రూపాయలుగా నిర్ణయించి, ఉత్పత్తయిన పంచదారలో 55 శాతం లెవీ క్రింద యివ్వాలని ప్రభుత్వం ఆంక్షలు విధించింది. మిగిలిన 45 శాతం పంచదారను ఫ్యాక్టరీలు యథేచ్ఛగా స్వేచ్ఛావిపణిలో అమ్ముకోవచ్చు.

గత ఏడాది లెవీ పంచదార ధర రు. 498గా నిర్ణయించినపుడు, స్వేచ్ఛా విపణిలో అమ్ముకునే పంచదార ధర క్వింటాలు. రు 800లు పైగా పెరిగింది లాభం నుంచి కొంత మొత్తాన్ని రైతులకు అందజేస్తున్నారు. ఈ రాయితీలు నగదు రూపంలో, ఎరువులు, క్రిమిసంహారక మందులు రూపంలో, చెరకు రవాణా చార్జీల రూపంలో, విత్తనం సబ్సిడీ రూపంలో వివిధ రకాలుగా వున్నాయి. కేంద్ర ప్రభుత్వం లెవీ విధానాన్ని ప్రకటించక పోవటంతో రైతులకిచ్చే ప్రోత్సాహాల విషయంలో ఫ్యాక్టరీలు గుంజాటనలో పడ్డాయి. 8.5 శాతం పంచదార దిగుబడి గల చెరకు ధర టన్నుకు రు.220 లు కాగా, 8.5 శాతంకు పైబడిన ప్రతిపాయింటు దిగుబడికి అదనపు ధర యివ్వాల్సి వుంటుంది. గత (1989-90) సీజనులో) సంవత్సరం క్రషింగ్ జరిగిన చెరకు రికవరీని ఫ్యాక్టరీల నుంచి సేకరించి, అదనపు పాయింట్లకు చెల్లించాల్సిన ధరను కూడా కేంద్రప్రభుత్వమే లెక్కలు గట్టి ఆయా ఫ్యాక్టరీలకు ప్రస్తుత సీజను (1990-91)లో చెల్లించమని ఆదేశాలివ్వాలి. క్రషింగ్ ప్రారంభించి నెలలు గడిచినా, అలాంటి ఆదేశాలు కేంద్రప్రభుత్వం నుంచి వెలువడకపోవడటం కూడా ప్రస్తుత సంక్షోభానికి ఒక కారణం.

ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా చెరకు మద్దతు ధరను ప్రకటించటంలో గోడమీద పిల్లివాటం అవలంబిస్తుంది. కేంద్రం కనీస ధరను ప్రకటించిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించాలి. అలాంటిది ఈ ఏడాది జరగలేదు.

గత ఏడాది కేంద్రం టన్నుకు రు.220 లుగా నిర్ణయించినప్పుడు, మన రాష్ట్ర ప్రభుత్వం మరో 55 రూపాయలు అదనంగా వేసి 275 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించింది. కేంద్రం ధర పదిరూపాయలు పెరిగింది కాబట్టి రాష్ట్రం ప్రకటించే మద్దతు ధర 285 రూపాయలకు మించి వుంటుందని రైతాంగం భ్రమపడుతున్నారు.

చెరకు పంటను అభివృద్ధిపరచటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించి పార్లమెంటు సభ్యులు శ్రీ యం. బాగారెడ్డిని చైర్మన్‌గా నియమించింది. రైతుకు చెల్లించే ధరను నూచించటం కూడా ఆ సంఘం విధుల్లో ఒకటి, రెండు నెలల క్రితమే ఆ సంఘం తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయం తీసుకుందో తెలియదుగాని, రాష్ట్ర మద్దతు ధర వెలువడలేదు. చెరకు సలహా సంఘం తాను ధరను సిఫార్సు చేసేనాటికి కేంద్రం మద్దతు ధరను ప్రకటించలేదు. అందువల్ల ఆ ధర వెలువడ్డాక తిరిగి సలహా సంఘం డిశంబరు 8న మెదక్‌లో సమావేశమైంది. కొత్త ధరను సూచించటానికి ఆనాటి సమావేశంలో అవకాశం లేకపోయింది. అప్పటికి (ఇప్పటికి కూడా) కేంద్రం నుంచి లెవీ పాలసీ రాకపోవటంతో ధరను నిర్ణయించటాన్ని సలహా సంఘం చాయిదా వేసి, షుగర్ కేన్ కమిషనర్‌ని ఢిల్లీ వెళ్లి, లెవీ పాలసీని తెమ్మని కోరింది. తిరిగి డిశంబరు 12న సమావేశం కావాలని నిర్ణయం జరిగింది.

హైదరాబాద్‌లో కర్ఫ్యూ అమల్లో వున్నా డిశంబరు 12 సమావేశానికి సభ్యులు హాజరైనారు. ఢిల్లీ నుంచి లెవీ పాలసీ రాలేదు గాని, చెరకు రైతులకు ఒక శుభవార్త వచ్చింది. చెరకు ధరను కేంద్రం పెంచే ప్రయత్నంలో వుందని, టన్ను కనీసధర 230 రూపాయల నుంచి 240 లేదా 245 రూపాయలు కావచ్చని ఆ వార్త. అలా ఆ 12 వ తేదీ సమావేశం కూడా ధరను నిర్ణయించకుండానే వాయిదా వేశారు.

ఈలోగా ధరను సూచించటం కోసం సలహా సంఘాన్ని నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి పదవి నుంచి వైదొలగారు. తిరిగి ముఖ్యమంత్రిగా నియమితులైన శ్రీ నేదురుమిల్లి జనార్దనరెడ్డి ఈ సలహాసంఘం సూచనలను స్వీకరిస్తారా? స్వంత నిర్ణయం ప్రకటిస్తారా? వేచిచూడాలి.

- ఉషాకిరణ్

రాళ్ళెత్తే కూలీలు లక్షలాది!

1981 నాటికి దేశంలో నిర్మాణ రంగంలో చేరి పని చేస్తున్న పనివారు మొత్తం 30 లక్షల 20 వేల మందిలోనూ 36 వేల మంది స్త్రీ కార్మికులే. మనదేశంలో వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమ అయిన ఈ పరిశ్రమలో ఉత్పారక పరిశ్రమల లోకన్నా ప్రమాదాల సంఖ్య మూడురెట్లు ఎక్కువ.

ఈ ఏడాది చివరకు ఈ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య 60 లక్ష 51 వేలకు చేరుతుంది. ప్రమాదాల బారిపడి గాయపడ్డవారి సంఖ్య 10లక్షలకు మించుతుంది. సెంట్రల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ శ్రీ కె.సి. గుప్తా వెల్లడించిన వివరాలే ఇవి. ఈ రంగంలో నమోదు అయిన వివరాలు మాత్రమే ఇవి. లెక్కకు రాని కూలీలూ, ప్రమాదాలూ, మరణాలూ మరెన్నో?

భోషాణాల్లో బ్లాక్ మనీ

1991లో సార్వత్రిక ఎన్నికలు జరగవలసి వస్తే వాటి కోసం రు. 1500 కోట్లు బ్లాక్ మనీ అవసరపడుతుంది.

దేశంలో ఏటా భోషాణాల్లోకి చేరుతున్న నల్లధనం రు. 80 వేల కోట్లు వుంటున్నదని, మరో పక్క రు. 6,10,000 కోట్ల వ్యయంతో రూపొందుతున్న 8వ ప్రణాళికా నిధుల కొరతతో కువారిల్లుచున్నదని ప్రముఖ అర్థశాస్త్రవేత్తలు చెబుతున్నారు.

మారిషస్ తెలుగు సంబరాలు

ఎక్కడ ఎక్కడి తెలుంగులూ
ఒక్కటే మేమన్నారూ
ఎక్కడున్నా ఆంధ్ర సరస్వతి
ఒక్కటే తెనుగన్నారు రజని

హిందూ మహాసముద్రం నైఋతి తీరానికి సుమారు 1250 మైళ్ల దూరాన మకరరేఖపై ఉన్న సుందర ద్వీపం మారిషస్. సుమారు 40 మైళ్ల పొడవు 30 మైళ్ల వెడల్పుగా వ్యాపించి 720 చదరపు మైళ్లు విస్తీర్ణం కలిగిన మారిషస్ 1968 మార్చి 12న స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. 10,47,900 మంది జనాభా కలిగిన ఈ దేశంలో విభిన్న మతాల వారు, వివిధ భాషల వారు నివసిస్తున్నారు. మారిషస్ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం చెరకు పంట. మొలాసిస్, తేయాకు, పొగాకు కూడ పండించి ఎగుమతి చేస్తున్నారు. "భూలోక స్వర్గం" అనదగ్గ మారిషస్ ద్వీపం పర్యటనా కేంద్రంగా యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తుంది.

ప్రథమంగా ముగ్గురు తెలుగువారు 1835లో వ్యవసాయ కూలీలుగ మారిషస్‌కు వలస వెళ్లినట్లు చరిత్ర చెప్పుతున్నది. 1836లో 28 మంది తెలుగువాళ్లు "కోరంగి" రేవు నుండి "గాంజస్" అనే ఓడలో మారిషస్ చేరారు. ఈవిధంగా ఆ తరువాత కాలంలో వేలాది మంది ఆంధ్రులు జీవనాధారాన్ని వెతుక్కుంటూ మారిషస్ చేరి చెరకు తోటల్లో కూలీలుగ స్థిరపడ్డారు. కోరంగి నుండి వచ్చినందున "కోరంగి వాళ్లు" అని పేరొందారు. భారతదేశం తోపాటు మారిషస్ కూడ బ్రిటిష్ పాలనలో ఉండుటవలన వేలాది భారతీయులు మారిషస్‌కు చేరడం సులభమయింది.

దూరతీరానికి వలస వెళ్లినప్పటికీ తెలుగు వారు తమ ఆచార వ్యవహారాలు మరువలేదు. తెలుగు భాషపట్ల మమకారాన్ని వీడలేదు. స్వదేశానికి వందల మైళ్ళ దూరాన సముద్ర తీరాన ఇసుక తిప్పలలో అక్షరాలు రాసి తెలుగువారు తమ పిల్లలకు మాతృభాషను బోధించారు. తమకి తెలిసిన పూజా విధానాలు, ఆచార వ్యవహారాలు, కీర్తనలు, భజనలు తమ సంస్కృతి వ్యవహారాలన్నిటినీ తమ పిల్లలకు నేర్పారు. ఈ విధంగా మారిషస్‌లో తెలుగు భాషా సంస్కృతులు తరతరాలుగా అభివృద్ధి చెందుతూ వచ్చాయి.

మారిషస్ తెలుగువారు తమ సంస్కృతి సంప్రదాయాలు, భాషాభిమానాన్ని నిలబెట్టుకోవడానికి ఒక సంస్థ ఉండి తీరవలసిన ఆవశ్యకతను గుర్తించారు. దాని ఫలితమే 1927లో స్థాపించిన మారిషస్ తెలుగు అసోసియేషన్. అదే 1946లో మారిషస్ ఆంధ్రమహాసభగా మార్పు చెందింది. దాదాపు మూడు వేల మంది సభ్యులతో 75 శాఖాలతో మారిషస్ ఆంధ్రమహాసభ నేటికీ పని చేస్తున్నది. మారిషస్ రాజధాని పోర్టులాయిస్‌లో మహాసభకు చక్కని కార్యాలయ భవనం ఉంది. తెలుగు బోధనకు మహాసభ మారిషస్ నలుమూలల సాయంకాలం పాఠశాలలు నిర్వహిస్తున్నది.

మారిషస్‌లో తెలుగువారు సుమారు 50 వేల మంది ఉంటారు. హిందీ వారి తరువాత ఆంధ్రులు. తమిళుల సంఖ్యే అధికం. ఆర్థికంగా తెలుగువారు స్థితిపరులుగ ఉన్నారు. నలుగురు తెలుగువారు మారిషస్ పార్లమెంటులో సభ్యులుగ ఉన్నారు. వారిలో శ్రీ మహేన్ ఉచ్చున్న మారిషస్ దేశ ఇంధన, జల వ్యవహారాలు మరియు పోస్టల్ సర్వీసుల మంత్రిగా పని చేస్తున్నారు.

1975 ఏప్రియల్ 12వ తేది నుంచి 18వ తేది వరకు అత్యంత వైభవోపేతంగా హైదరాబాద్ నగరంలో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో అప్పటి విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్వర్యంలో జరిగిన ఈ సభలలో 108 మంది విదేశీ ప్రతినిధులతోపాటు లక్ష లాది మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఆనాటి ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలలో మారిషస్ ఆంధ్రప్రతినిధులు పదిమంది పాల్గొన్నారు. మహాసభలచే అమితంగా ప్రపంచ తెలుగు సభలను ఏడేశాల్లో చేయాలనే భావన వ్యక్తపరిచారు. మలేసియా, మారిషస్ ప్రతినిధులు ద్వితీయ మహాసభలను తమ తమ దేశాలలో జరుపుతామని ముందుకువచ్చారు. మలేసియాలో తెలుగు వారి సంఖ్య అధికంగా ఉండుటవలన ఆ దేశంలో రెండవ మహాసభలు నిర్వహించడానికి ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలలో తీర్మానించారు. 1981లో మలేసియాలో జరిగిన ద్వితీయ మహాసభలలో తృతీయ మహాసభలు మారిషస్‌లో జరుపుటకు నిర్ణయించారు.

1987లో మారిషస్‌కు ఒక ప్రతినిధి బృందాన్ని తీసుకెళ్లిన ఇండో-మారిషస్ ఫ్రెండ్ షిప్ అసోసియేషన్ అధ్యక్షులు స్వర్గీయ బి. కృష్ణంరాజు మారిషస్ పెద్దలతో మాట్లాడి తృతీయ సభల నిర్వాహణకు వారిని ప్రోత్సాహించారు. 1989లో మారిషస్ ఆంధ్ర మహాసభవారు ఒక చిన్న కమిటీని ఏర్పరుచుకుని మహాసభల నిర్వహణకు ఉపక్రమించారు. మారిషస్ ప్రభుత్వం మహాసభల నిర్వహణకు తమ సంపూర్ణ సహకారాన్ని, మద్దతుని ప్రకటించింది. 1990లో మారిషస్ విద్యా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ అర్యుగం పరశురామస్ అధ్యక్షులుగా, ప్రధాన మంత్రి శ్రీ అనిరుద్ధ జగన్నాథ్ గౌరవ అధ్యక్షులుగా, గవర్నరు జనరల్ శ్రీ వీరాస్వామి లింగడు పోషకులుగా, ఇంధన శాఖ మంత్రి శ్రీ మహేన్ ఉచ్చున్న ఉపాధ్యక్షులుగా, ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ పూసరాజు సూరయ్య ప్రధాన కార్యదర్శిగా 'నేషనల్ ఆర్గనైజింగ్ కమిటీ' ఏర్పడి మహాసభలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు గావించింది.

మారిషస్ గవర్నర్ జనరల్ శ్రీ వీరాస్వామి రింగరుకి గాంధీజీ లోమ్మను బహూకరిస్తున్న శ్రీ మండలి వెంకట కృష్ణారావు

1990 డిసెంబర్ 10 నుంచి 12 వరకు మోకా నగరంలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్‌లో మహాసభలు జరుపతలపెట్టారు.

మహాసభల ప్రారంభానికి ముందు మారిషస్ తెలుగు వారిలో ఉత్సాహం, చైతన్యం కలిగించడానికి డిసెంబర్ 7 నుంచి మారిషస్ నలుమూలల అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 7వ తేదీన మారిషస్ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక ప్రతినిధి బృందం ప్రతి రోజు వివిధ ప్రాంతాలలో కళాప్రదర్శనలు ఇచ్చి మారిషస్ తెలుగువారికి నవనవోత్సాహాన్ని కలిగించారు.

మహాసభలలో భాగంగా 7వ తేదీన వాకోస్ లోని ట్రోపాల్డర్ హాలులో తెలుగు చలనచిత్రాన్ని ప్రముఖ నటులు, నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. మొత్తం అయిదు తెలుగు చలనచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

అదే రోజు రాత్రి మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్‌లో మన ప్రతినిధి బృందం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. శ్రీమతి శోభారాజ్ అన్నమాచార్య కీర్తనలు, శ్రీ రాజా రాధారెడ్డిగార్ల కూచిపూడి నృత్యాలు, డా. నేరెళ్ల వేణుమాధవ్ ధ్వన్యానుకరణ, డా. ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగ విన్యాసాలు మారిషస్ ఆంధ్రులను విశేషంగా ఆకర్షించాయి. గవర్నర్ జనరల్, ప్రధాన మంత్రి, మంత్రులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

(ఇంకా వుంది) -మండలి బుద్ధప్రసాద్

గుల్ మొహ్మద్‌కు గినిస్‌నిధి



ఢిల్లీ నివాసి గుల్ మొహమ్మద్ అంగుళమాత్రుడే మరుగుజ్జు. తనం మలచిన అవాకారే. కావచ్చు... కాని అతడు మనిషి. మనిషిని మనిషిగా గౌరవించుకోలేని 'సంకర' సంస్కృతి వైకల్యానికి గురయిన సమాజం అతడిని 'అతడు'గా ఇప్పటికీ ఇముడ్చుకోలేకపోతుంది. ఈరోజు అంతర్జాతీయం అతన్ని గురించి ఎందరో పడుపుతున్నారు. చిన్నో పత్రికలు ఫోటో లనవో అసక్తికరంగా అతనిగూర్చి వ్రాస్తున్నాయి. అయినప్పటికీ అతన్ని గూర్చి ఆలోచన ఎవరికీ లేదు. కేవలం ఒక 'వింతగా, 'దృశ్య'మాత్రుడుగా మాత్రమే అతడి గురించి ఆ అసక్తి, అలోచన... నిజానికి ఢిల్లీ నగరంలో ఎన్నో చిన్న చిన్న వ్యాపారాలు ఆరంభించిన అతడు చిరు చిన్న పాపల దగ్గర నుండి అందరి అవహేళనలకూ గురయినవాడే. అందరి వినోదానికి పాత్రమయినవాడే. అతని వైకల్యాన్ని అందరూ అవకాశంగా తీసుకు 'దబా'యించిన వాళ్ళే...

ఇప్పుడతడు గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కి విన్యాసం చేస్తున్నాడు. 32 అంగుళాల ఎత్తు (2 అడుగుల 8 అంగుళాలు) మాత్రమే ఉన్న అతడు ప్రపంచంలోని మనుషులందరిలోకీ మహా పొట్టివాడు.

ఇప్పుడతడు గిన్నీస్‌బుక్ స్థానం సంపాదించుకోడంవల్ల ఆ పుస్తకం ప్రచురణ కర్తలిచ్చే పారితోషికం

మన రు. 66 వేలకు సమానం. దానితో అతడు ఇంట కూర్చుని చిన్ని నా బొజ్జకు శ్రీరామరక్ష అంటూనో, అల్లాకృప అంటూనో చక్కనంలా కాలం గడిపేయొచ్చు.

- వి.యల్

కాంగ్రెస్ అసమ్మతి వర్గం!

రాష్ట్రంలో గత కొద్ది కాలంగా జరుగుతూ వస్తున్న అధికార పార్టీ అసమ్మతి కార్యకలాపాలు పార్టీకి నష్టం కలిగించే మాట ఎలా ఉన్నా ప్రజలకు మేగటు పుట్టిస్తున్నాయి. ఏడు వసంతాల రాజకీయ సన్యాసంలో పీస మెత్తు గుణపాఠం నేర్చుకోని నాయకులు మొత్తం పార్టీ పరువు బజారున పడవేయటానికి వెనుకాడటం లేదు. పైస్థాయి నాయకులు ఎంత బుకాయించినా పార్టీలో చైతన్యం స్థానే జడత్వం అవహించింది. నిర్ణీత విధానం లేక అవగాహనా రాహిత్యంతో వీరు చేస్తున్న డిమాండ్లు ఆశ్చర్యంతో పాటు హాస్యం కలిగిస్తున్నాయి. అధికారం కోసం అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలు ఈ పరిణామాల పట్ల హతాశులవుతున్నారు. అధికారం పొందిన సంవత్సరానికి "వెనుకటి గుణమేల మాను" అనే తరహాలో ప్రవర్తించటం వారి స్థాయిని తెలియచేస్తుంది. కాంగ్రెస్ అభిమానుల్లో అయోమయం నెలకొనటం సహజం. ఇంత విశృంఖల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు మరే పార్టీలోనూ కనిపించవు. తప్పో, ఒప్పో ఒకే మాటను, ఒకే పార్టీకి కట్టుబడి నైతిక రాజకీయాలులోపించి నమ్మిన వాడిని నట్టేట ముంచే ధోరణి, తల్లిపాలు త్రాగి తల్లి రొమ్మునే గుద్దే రాజకీయాలు నెలకొనటం ఆంధ్రులు చేసుకున్న కర్మ. ఇదంతా చూస్తుంటే వీరిని అడ్డుకునే నాధుడు ఉన్నాడా అనిపించక మానదు. పార్టీ అధిష్టాన వర్గం వీరికి జడిసైనా ఉండాలి. లేక పైవారి ఆశీస్సులు దండిగా వీరికి ఉండి ఉండాలి. సీనియర్ నాయకుడు బాగారెడ్డిగారు అభిప్రాయ పడినట్లు, 'అధికారం లేనప్పుడే అందరం కలిసి ఉండేవాళ్లం' అనే మాట ఆ అర్థం చేసుకోతగ్గది. పార్టీ క్రమశిక్షణా సంఘం ఈ విపరీత ధోరణులు అరికట్టి తగిన చర్యలు తీసుకోవటంలో విఫలమైతే పార్టీకి ఈ ప్రబుద్ధులు అంత్యక్రియలు జరపటం భాయం. పి.సి.సి. నేత చెప్పినట్లు ఈ నాయకుల ముఖం చూసి కాదు జనం ఓటేసింది త్రింది స్థాయి కార్యకర్తల మరెందరో అభిమానుల త్యాగఫలమిది. అధికారం కావాలంటే అర్హంకాని, అయోమయంలో పడవేసే మాటలు ప్రజలకు పుష్కలంగా చెప్పమంటాడు-అడాల్ఫ్ హిట్లర్, అదే అసమ్మతి వర్గం చేస్తున్న పని. ఇదే ధోరణిలో ఉంటే ప్రజలు శాశ్వతంగా తిరస్కరించే అవకాశం ఉండొచ్చు. నిద్రపోయే వాడ్ని లేపవచ్చు. నిద్రపోతూ ఉన్నట్టు నటించేవాడిని లేపటం కష్టం.

నేలపాటి వెంకటరమణ,
పాలి (పోస్టు) అత్తిలి(మండలం) [illegible]

పాఠశాలలకు ముక్కోటి సెలవు

కృష్ణాజిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు వారు సెలవుల లిస్టు తయారు చేసేటప్పుడు ముక్కోటి ఏకాదశి సెలవు దినంగా మారడం మరిచిపోయారు. ఈనెల 28వ తేదీన ముక్కోటి వస్తున్నది. అది చాలా ముఖ్యమైన పండుగగాన ఆరోజు పాఠశాలలకు సెలవు యిస్త

ప్రపంచశాంతికి పోప్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, డిశంబరు 20: ప్రపంచ శాంతిని కాపాడాలని 2వ పోప్ జాన్‌పాల్ విజ్ఞప్తి చేశారు. "శాంతిని కోరుకునేవారు ప్రతి వ్యక్తి అభిప్రాయాలను గౌరవించాలి" అని పోప్ అన్నారు. జనవరి 1న కాథోలిక్ చర్చి నిర్వహించిన ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని పోప్ 18 పేజీల సందేశాన్ని పంపారు. "అన్యమతద్వేషం శాంతికి పెద్ద ముప్పు" అని ఆయన సందేశంలో పేర్కొన్నారు.

"ఒకసారి అన్యమత ద్వేషానికి గురైన వారు సరికొత్త పరమత ద్వేషాగ్నిని రగిల్చే ప్రమాదముందని" ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టరు, హైదరాబాద్ వారిచే, భూసేకరణ ప్రకటన

నెం.మో.నెం.డి3/683/90 తేదీ:26-11-90

ఈ క్రింది షెడ్యూలు నిర్దిష్టపరచిన హైదరాబాద్ జిల్లా గోల్కొండ తాలూకా షేక్‌పేట్ గ్రామంలో ఉన్న బంజారాహిల్స్ రోడ్ నం.12ను వెడల్పు చేయు నిమిత్తం ప్రజాహిత కార్యాలకు అంటే అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923లో 38వ చట్టం. ద్వారా సవరించిన విధముగా ఉండే 1894 భూసేకరణ చట్టములోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయమును గురించి అందుకు సంబంధించిన వారందరికి తెలుపు నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4వ విభాగపు (2) ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ జిల్లా ఆయన సిబ్బందికి పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు(4) ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే కార్య తీసుకోవలసిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా	:	హైదరాబాద్
రెవెన్యూ మండలం	:	గోల్కొండ
గ్రామం	:	షేక్‌పేట్
భూమి వివరణ, మాగాణా లేదా మెట్ట, ఇనాం లేదా పోరంబోకు, సర్వే నెం. లేదా పైమాష్ నెం.తోసహా	:	బహిరంగ ప్రదేశం. టి.ఎస్.నం. 34/1, వార్డు నం.12, బ్లాక్ నం. 'కె' (ఇంటి నెం. 8-2-698లో)
సొంతదారు లేదా ఆక్రమణదారుని పేరు	:	శ్రీ డి.ఎఫ్.దిత్తియా
సుమారుగా తీసుకొన్న భూమి బంజరు లేదా సేద్యం భూమి	:	0.0079 7 చ.అ. లేదా 88.55 చ.గ.

(సం) కలెక్టరు,
హైదరాబాద్.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హైదరబాద్ వారిచే భూసేకరణ ప్రకటన

ఫారం-5

నెం.D3/683/90 తేది:26-11-90

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 88.55 చ.అడుగుల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బంజారాహిల్స్ రోడ్ నం. 12, రోడ్ వెడల్పు చేయు నిమిత్తం అవసరమై ఉందని భూసేకరణ చట్టంలోని 3 మరియు 7 విభాగం క్రింద కలెక్టర్ కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టర్, భూసేకరణ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌ని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు(1)/(2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు(1)వ ఉపవిభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టర్, భూసేకరణ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ కార్యాలయంలో ఉంచడమైంది. దానిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా	తాలూకా	గ్రామం	భూమియొక్క వివరణ మాగాణిలేదా మెట్ట ఇనాంలేదా పోరంబోకు సర్వేనెం.లేదా పైమాష్‌నెం.తోసహా	ఆక్రమణదారు లేదా సొంతదారుని పేరు	తీసుకొన బడిన భూమి (ఎకరాలు)
1	2	3	4	5	6
హైదరా బాద్	గోల్కొండ	షేక్ పేట్	బహిరంగప్రదేశం టి.ఎస్.నం. 34/1,వార్డు నం.12,బ్లాకు నం.'కె'(ఇంటి నం.8-2-698లో)	శ్రీ బి.ఎఫ్. దిత్తియా	0.00797 చ.అ. 88.55 చ.గ.

(సం) కలెక్టరు,
హైదరాబాద్ జిల్లా.

దక్షిణమధ్యరైల్వే

టెండరునోటీసు

నం.22/90-91/Const.

హైదరాబాదు ఎంజి డివిజన్‌పైగల దారిపక్క స్టేషన్లవద్ద నున్న సిబ్బంది క్వార్టర్లు టైపుI-101 యూనిట్ల కొరకు లోవెన్షన్ వవర్‌సప్లై ఏర్పాటు మరియు లోవల్ ఎలక్ట్రికల్ బిగింపులకు అనుభవమున్న కాంట్రాక్టర్లనుండి ఈ క్రింది సంతకందారునిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. అంచనాఖరీదు	:	రూ.4,72,700
2. ధరావత్తుసొమ్ము	:	రూ.10,000
3. టెండరుఫారంఖరీదు	:	రూ.130.00(టెండరుడాక్యుమేంట్ల ఖరీదు రూ.122/-+ ఎస్.టి.5 1/2% రూ.6.71+ ఎస్.టి.పైన 10 శాతం సర్చార్జీలు రూ.0.67 + ఒకవేళ డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పొందగోరిన యెడల ఛార్జీల క్రింద రూ.50/-
4. టెండరుస్వీకరణకుఆఖరుతేదీ మరియు సమయం	:	11-1-91 మ. 3-00 గం.లకు
5. టెండరుతెరుచుటకుతేదీ మరియు సమయం	:	11-1-91 మ.3-15 గం.లు
6. పనిపూర్తికికాలం	:	అంగీకారపు ఉత్తర్వు జారీచేసిన తేదీ నుండి 3 నెలలు

1. టెండరు డాక్యుమెంట్లు ఈక్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారంలందే వుండవలెను. డివిజనల్/కేషియర్(పే), దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్‌వారికిగాని లేదా దక్షిణమధ్యరైల్వేపైగల ఏదైనా స్టేషన్‌మాస్టర్‌కుగాని నిర్ణీతఖరీదు చెల్లించి, అమీదట పొందిన నగదురసీదును దాఖలుపరిచి డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) డివిజనల్ రైల్వే మేనేజర్స్ కాంపౌండ్, దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్-371వారి నుండి 31-12-90 నుండి 10-1-91 మధ్యలో ఏ పనిదినమునైనా ఉ.10 గం.ల నుండి 1గం. పొందవచ్చును.
2. దరావత్తుసొమ్ము ఏదేని షెడ్యూలు బ్యాంకులో జమచేసి సీనియర్ అక్కౌంట్సు ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్/సికింద్రాబాద్‌వారి పేరున తీసిన డిడి లేదా సంబంధిత స్టేషన్ మాస్టర్‌నకుగాని చెల్లించి అమీదట పొందిన నగదురసీదును కోటేషన్‌తోపాటు పొందుపరచవలెను.

(సం)డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/(కన్),
సికింద్రాబాద్.

PUB 608/90-91.

13800 డాలర్లకు జనరల్ డయ్యర్ పతకాలవేలం

లండన్, డిశంబరు 20: బ్రిటిష్‌వారి కాలంలో భారత్‌లో జాతీయోద్యమం సందర్భంగా అమృతసర్‌లో మూకుమ్మడిగా జనాన్ని కాల్చివేయడానికి ఉత్తర్వులిచ్చిన బ్రిగేడియర్ జనరల్ రెజినాల్ డయ్యర్ పతకాలను మంగళవారం వేలంచేశారు. ఇక్కడి నేషనల్ ఆర్మీ మ్యూజియంవారు వాటిని 7150 పౌండ్లకు (13800 డాలర్లకు) పాటపాడి తీసుకున్నారు.

పూర్వము ఒక ఏడుగురోజున అమృతసర్‌లో జాతీయోద్యమ ప్రదర్శకులపై జనరల్ డయ్యర్ కాల్పులకు ఆదేశాలిచ్చారు. ఆ కాల్పులలో 300 మందికి పైగా చనిపోగా, 1200 మంది గాయపడ్డారు. అదే కాల్పులలో బ్రతికి బయటపడిన ఉద్దాంసింగ్ ప్రతీకారంగా హత్యచేసినందుకు ఆయనకు 21 ఏండ్ల తరువాత ఉరిశిక్షపడింది.

ఉద్దాంసింగ్‌కు చెందిన పతకాన్ని కూడా మంగళవారం వేలంచేశారు. ఒక ప్రైవేటు వ్యక్తి దానిని 792 పౌండ్లకు (1500 డాలర్లకు) కొన్నారు.

మత్స్యపారిశ్రామికుల ప్రతినిధికిస్థానంఇవ్వాలి

హైదరాబాదు, డిశంబరు 20: ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారుల జనాభా నలభై లక్షలకుపైబడి వున్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చి 43 సంవత్సరాలు అయినా వారి జీవన పరిస్థితులలో ఎటువంటి మార్పు రాలేదని, వృత్తిపరంగా ఎన్నో యిబ్బందులకు గురైతున్నా ఆలనా పాలనా లేకుండాపోతూ వుందని మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సమాఖ్య తెలిపింది.

గతంలో మత్స్యకారుల ప్రతినిధులుగా శాసనసభ్యులుగా శ్రీ వెదశింగు లక్ష్మణరావు, శ్రీ వై. సత్యనారాయణ, శ్రీ మల్లాడి స్వామి, శ్రీ బి. బాలయ్య, శ్రీ టి.యస్.ఎల్. నాయకర్, శ్రీ మోపిదేవి నాగభూషణం వున్నారు. ఇందులో ఏ ఒక్కరికి మంత్రిపదవి లభించలేదు.

మత్స్యకారుల సమస్యలు తెలియని వారికి మత్స్యశాఖ మంత్రిగా ఇతరులకు ఇస్తూ వస్తున్నారు. మత్స్య పరిశ్రమను, మత్స్యకారులను అంచే అభివృద్ధిపరచవలెననే ఆశయాల లోపం వల్ల ఎటువంటి మార్పు రాకుండా పోయింది. రానురాను వీరు తమ వృత్తిని కోల్పోయే పరిస్థితి, జీవన్మరణ సమస్యల్లో ఎదుర్కొనే పరిస్థితి అయింది.

అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల జనాభాను, వీరి పురోభివృద్ధిని కాంక్షించి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్. జనార్దన్‌రెడ్డి తమ ప్రభుత్వంలో మత్స్యకారులకు సముచిత ప్రాతినిధ్యం కలిగించేందుకు గాను, ప్రస్తుత శాసనసభ సభ్యుడు, రాష్ట్ర మత్స్యకారుల అభిమాన నాయకుడు, కాకినాడ శాసనసభ్యుడు శ్రీ మల్లాడి స్వామికి మంత్రి మండలిలో స్థానం కల్పించి, రాష్ట్ర మత్స్యకారులకు న్యాయం చేకూర్చగలరని ఆశిస్తూవున్నామని ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాల సంక్షేమ సమాఖ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. శ్రీ యన్. జనార్దన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైనందుకు తమ హర్షాన్ని తెల్పారు.

కల్లోలానికికారణం కాంగ్రీ,మజ్లీస్‌లే

అంబర్‌పేట, డిశంబరు 20: రాష్ట్ర ప్రభుత్వం శాంతిని రక్షించటంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ కాంగ్రెసు, మజ్లీస్ పార్టీలోని ఒక వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రిని పదవినుండి తప్పించడంకోసమే జంటనగరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా మతాల పేరున నరమేధం జరిపారని భారతీయ జనతాపార్టీ కార్పొరేటర్ శ్రీ గోవిందు గిరి ఆరోపించారు.

ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జంటనగరాల వాసులు నివసించవలసి పరిస్థితులు ఏర్పడ్డాయని, స్వార్థరాజకీయాలతో ఘర్షణలు సృష్టిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన తెలిపారు. కలహాలకు కారణమైన కాంగ్రెసు, మజ్లీస్ భారతీయ జనతాపార్టీని మత తత్వపార్టీగా నింద్రిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని తప్పించడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నించి విఫలం కావడంతో నాయకులు ప్రజల జీవనాన్ని కల్లోల పరిచే దుష్టితికి దిగజారారని ఆయన విమర్శించారు.

ఘర్షణలు జరిగిన ప్రాంతాలలోని వాస్తవాలను అధికారులు, పోలీసులు దాస్తున్నారని స్థానిక పోలీసులు ఒక వర్గానికి చెందిన వారికి మద్దతునిస్తూ మారణహోమాలకు కారణభూతులౌతున్నారని, ఈ విషయాన్ని సి.ఆర్.పి. పోలీసులు బి.జె.పి. పార్లమెంటు సభ్యుల బృందానికి స్పష్టపరిచారని ఆయన తెలియజేసారు.

అటెండర్లప్రదర్శన

మోత్కూరు, డిశంబరు 20: అటెండర్ల నియామకంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయలసిందిగా కోరుతూ అటెండర్లు పెద్ద ప్రదర్శన జరిపారు. అటెండర్లని కొత్తవారిని నియమించాలనీ, తగిన వసతులు కల్పించాలనీ, మోత్కూరు మండల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ సత్తయ్య ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్యమంత్రిమారితేమారణహోమంఆగుతుందా!

హైదరాబాదు, డిసెంబర్ 20: "ప్రజాభ్యుదయ సమితి" (గాంధేయ ఉద్యమం) కార్యదర్శులు శ్రీ అడుసుమిల్లి కృష్ణమూర్తి, శ్రీ బి.సి. హెచ్. రంగారెడ్డి, కోశాధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారావు సంయుక్త ప్రకటనలో యిలా తెలుపుతున్నారు.

గతంలో జంటనగరాల పరకే మతకలహాలు పరిమితమై వుండగా ప్రస్తుతపరిస్థితి ఆ స్థాయిని దాటి నగర పరిసరజిల్లాలకు కూడా వ్యాపించడం రాష్ట్రానికి చాలా దురదృష్టకరమైన పరిస్థితి.

ఇది గతంలోవలెనే కేవలం మతోద్రేకంతోనే గాక వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుట్రలు చేసి అసాంఘీక శక్తులను సమీకరించి ఒక ప్రత్యేక పథకంలో మత కలహాలనే పేరు మీద మారణహోమం సాగిస్తూన్నట్లుగా ప్రజలకు అర్థం అవుతున్నది. జంటనగరాలలో ఈ అరాజకానికి వివిధ జిల్లాల నుండికూడా గుండాలని సమీకరించడం భయంకరమైన ఆడియోక్యాసెట్లు తయారుచేసి జనన మూహం మధ్య పాలుగువైపులనుండి వినిపించి ప్రజలలో భీతావహాన్ని సృష్టించడం చూస్తే ఇది ఒక ప్రత్యేక పథకమని ఎవరికైనా అర్థమౌతుంది. ప్రజల క్షేమంకోసం ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ఆ ప్రతినిధులను, ప్రభుత్వంలోకి పంపిన పార్టీలు ఇలాంటి విద్రోహ చర్యలకు పాలుపడటాన్ని ఖండించడానికి మాటలు చాలవు.

ఇందులో ఏ రాజకీయ పార్టీకి కూడా మినహాయింపులేకపోవడం దేశానికి ముఖ్యంగా ఈ రాష్ట్రానికి దురదృష్టం, దౌర్భాగ్యం.

పోలీసు అధికారులకు కూడా తగిన రక్షణలేని ఈ స్థితిలో అసలు ప్రభుత్వమే లేదని భావించి ప్రజలు తమని తామే రక్షించుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. ఇందుకు ప్రజలు అనేక ప్రాంతాలలో సిద్ధంకావడం, గూండాలను తరిమికొట్టడం ఆశాజనకమైన పరిణామం. పరిస్థితులు ఇంతదారుణంగా వుండగా కేవలం ముఖ్యమంత్రిని మార్చడంద్వారా ఈ మారణహోమాన్ని అరికట్టగలమని కేంద్ర కాంగ్రెసు నాయకులు ప్రయత్నించడం అసంగతమైన విషయమని ప్రజాభ్యుదయ సమితి భావిస్తున్నది.

బాధితులకు పునరావాసం: యూత్‌కాంగ్రెస్ అభ్యర్థన

రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ యన్. జనార్దన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావటంపట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ హర్షం తెలుపుతున్నది. అనుభవశాలి పరిపాలనాదక్షుడు అందరిని ఆదరించి కలుపుకొని అసమ్మతికితావు ఇవ్వకుండా రాష్ట్రాభివృద్ధి సాధించగల సమర్థుడు నూతన ముఖ్యమంత్రి కావడంవల్ల చాలా సంతోషం అని పేర్కొన్నది.

వెంటనే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సమీక్షించాలి. ముఖ్యంగా మత కల్లోలాలతో అట్టుడికిన జంటనగరాలు, రంగారెడ్డి జిల్లాలలో భయపడుతున్న ప్రజలలో విశ్వాసం కల్పించటానికి మతోన్మాదులపై కఠినచర్యలు తీసుకొని సాధారణ పరిస్థితులు నెలకొనేట్లు చూడాలని కోరింది.

"గత అక్టోబరు నెలనుంచి ఇంతవరకు మతకలహాలలో మరణించిన కుటుంబాల వారికి ఆక్షరూపాయలు, గాయపడినవారికి 25 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆస్తినష్టం జరిగిన వారికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. తీగల కుంట, షక్కర్‌గంజ్ ఇతర ప్రాంతాలలో ధ్వంసమైన ఇండ్లను వెంటనే ప్రభుత్వం తిరిగి నిర్మించి భయంనీడలో ఉన్న అమాయక ప్రజలలో తిరిగి ధైర్యాన్ని నెలకొల్పుటకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా తగుచర్యలు తీసుకోవాలని నిత్యావసరవస్తువులు బియ్యం, కిరోసిన్ వంటి వస్తువులు కర్ఫ్యూవున్న ప్రాంతాలలో పంపిణీ చేయాలి. నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, అన్నింటిని తమవారిని పోగొట్టుకుని మూసినదిదాటి వివిధ నత్రాలలో శరణార్థులుగా తిండిలేక చిన్న పిల్లలు చలికి తట్టుకోలేక బాధపడుతున్నారు. ఆ ప్రజలను ఓదార్చి ధైర్యం చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీ జగన్ మోహన్‌రావు ఈ ప్రకటనలో వివరించారు.

కర్ఫ్యూరోజులకు పూర్తి వేతనం

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్‌యూనియన్స్ కోశాధికారి శ్రీ జి. రఘుపాల్, నగర ప్రధాన కార్యదర్శి శ్రీ డి.జి. నరసింహారావు ఒక పత్రికా ప్రకటన చేస్తూ కర్ఫ్యూ రోజులలో హాజరుకాలేక పోయిన దుకాణ సిబ్బందికి, ఫ్యాక్టరీ కార్మికులకు ప్రత్యేక సెలవుగా పరిగణించి పూర్తి వేతనాలిప్పించాలని కోరారు.

"ఒక వైపు పాతనగరంలో కొంత ఊపిరి పీల్చుకునే శాంతియుత వాతావరణం నెలకొంటుండగా మరోవైపు కొందరు మతోన్మాదులు, స్వార్థపరశక్తులు, సికింద్రాబాదు, కొత్తనగరంలోను, సబర్బన్ ప్రాంతాల్లోను మత వైషమ్యాలను పథకం ప్రకారం వ్యాపింపజేస్తున్నారు. స్కూటర్లు, ఆటోల మీద ప్రయాణిస్తూ ఒంటరిగా నడుస్తున్న వారిని గాయపరుస్తున్నారు. ఏమతవారనే దానితో సంబంధంలేకుండా ఒంటరిగా నడుస్తున్న వారిమీద, రాత్రులు రోడ్ల ప్రక్కన నిద్రిస్తున్న పేదలమీద దాడిచేయటం ద్వారా ఉభయమతాలవారు ఒకరి పైవొకరు అపోహలు పెంచుకునే విధంగా వాతావరణం సృష్టిస్తున్నారు. మతోన్మాదులు కొందరు బస్తీలలో సాధారణ ప్రజలలో పుకార్లు పుట్టించి వస్తున్నారు. దాడిచేస్తున్నారని, ఆత్మరక్షణ చేసుకోవాలనే పేరుమీద జనాన్ని ప్రోగు చేసి రాత్రులు నిద్రలేకుండా చేస్తున్నారు. మరో ప్రక్క అలజడి సృష్టించే కేసెట్లను వినిపించి ఒక విధమైన భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. క్రమంగా ఇది ఒక మతంవారిని చూసి మరోమతంవారు అనుమానిస్తూ ఉద్రిక్త వాతావరణానికి దారితీస్తోంది.

మతోన్మాదులు, స్వార్థపరశక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం, పాతకక్షలు తీర్చుకోవటం కోసం పథకం ప్రకారం చేస్తున్న ఈ ప్రయత్నాలను గమనించి సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి కృషిచేయాలని కార్మిక వర్గానికి, శాంతి కాముకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం."

అయిదవరోజుకు చేరిన 'నిరంజన్' దీక్ష

జంటనగరాలలోనూ, రంగారెడ్డిజిల్లాలోనూ తలెత్తిన హింసాసంఘటనలకు, అరాచకశక్తుల అణచివేతకు ప్రభుత్వం, శాశ్వతచర్య తీసుకోవాలని, ప్రజలలో మతసామరస్యం పెంపొందించే కృషిజరపాలని, హైద్రాబాద్ కాంగ్రెస్ కమిటీ, ప్రధాన కార్యదర్శి శ్రీ జి.నిరంజన్ నిరాహారదీక్ష చేపట్టి విజ్ఞప్తిచేశారు.

నూతన ముఖ్యమంత్రి శ్రీ యన్.జనార్దన్‌రెడ్డి సోమవారం పాతబస్తీ పర్యటించిన సందర్భంలో శ్రీ పాండురంగారావ్ ఒక వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. శ్రీ నిరంజన్ నిరాహార దీక్ష కార్యక్రమానికి ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

బుధవారానికి అయిదురోజులు పూర్తి అయినాయి. పాతనగరంలో ఉద్రిక్త పరిస్థితి తొలగింపుకై, క్షతగాత్రులకు, నిర్వాశితులకు, పునరావసనంకల్పించి, గృహాలు కోల్పోయిన వారికి గృహసముదాయాలు నిర్మించాలని, పాతనగరం అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు కేటాయించాలని, శ్రీ నిరంజన్, నిరాహారదీక్షాశిబిరం కన్వీనర్ శ్రీ యస్. పాండురంగారావ్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు శ్రీ పి.సుధీర్‌కుమార్, శ్రీ కె. ప్రకాష్, శ్రీ బందా నరశింగరావ్, శ్రీ టి.భాస్కరరావు తదితరులు మంగళవారంనాడు ముఖ్యమంత్రిని కలుసుకుని, తమ విజ్ఞప్తులు తెలియచేశారు.

పౌరులకు భారత్ సేవక్ సమాజ్ అభ్యర్థన

నగర భారత్‌సేవక్ సమాజ్ చైర్మన్ శ్రీ కంది వెంకటేశ్ ఒక ప్రకటన చేస్తూ నగరంలో జరుగుతున్న మత ఘర్షణలో ఎంతో మంది అమాయకులు చనిపోవడం గాయపడడంవలన ప్రజలలో భయభ్రాంతులు వ్యాపించినవని, ప్రజాజీవనం స్తంభించిపోయిందని, పాతబస్తీలో కర్ఫ్యూ ఉన్నప్పటికీ వదంతులవలన పిల్లలు, ఆడవాళ్ళు భయాందోళన చెందుతున్నారని తెలిపారు. ఇలాంటి వదంతులను నమ్మకుండా తమతమ వీధులలో శాంతి సంఘాలు ఏర్పరచుకుని ప్రజలలోనున్న భయభ్రాంతులను తొలగించాలని కోరారు. మతంపేరిట పోరాటం జరపడం మంచిదికాదని సూచించారు. హైదరాబాద్ నగరంలో 400 సంవత్సరాలు నిండిన ఈ సమయంలో ఈ ఘర్షణలు జరగడం దురదృష్టకరమని తెలిపారు. విద్యావంతులు, స్వచ్ఛందసేవాసంస్థలు ముందుకు వచ్చి శాంతియాత్రను నిర్వహించాలని నగర మహిళాశాఖ చైర్మన్ శ్రీమతి కె.లలిత ఒక ప్రకటనలో తెలిపారు.

మతసామరస్యాన్ని కాపాడండి

హైదరాబాద్ నగరంలో మతం ముసుగులో జరుగుతున్న మారణహోమం పట్ల ఐక్యయువజనసమాఖ్య తీవ్రఆందోళన, విచారం వ్యక్తం చేసింది. మతమనేది వ్యక్తిగతమని రాజకీయంకాదని ప్రజలందరు అర్థం చేసుకోవాలని, కొందరు స్వార్థపరులు ముఖ్యంగా బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్, వి.హెచ్.పి, మజ్లిస్ నాయకులు అమాయక ప్రజలను రెచ్చగొట్టి కష్టజీవుల మధ్య వైషమ్యాలు పెంచి రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తున్నారని తెలిపింది. మతఛాందస రాజకీయ నాయకుల మాటలు ఎవరూ వినకూడదని, మానవత్వంతో మెలగాలని నగర ప్రజలకు యు.వై.ఎఫ్ రాష్ట్రకమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

మతఘర్షణల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అస్తులు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరింది.

అలాగే 1991, జనవరి 4, 5 తారీఖులల్లో హైదరాబాద్‌లో జరుగవలసిన యు.వై.ఎఫ్ రాష్ట్ర మహాసభలను నగరంలోని పరిస్థితి దృష్ట్యా ఫిబ్రవరి 1991కి వాయిదా వేయడం జరిగిందని వెల్లడించింది.

జనచైతన్యసమితివిమర్శ

"చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు" దుండగులు మారణాయుధాలతో స్వైరవిహారం చేసి కొంతమంది ప్రాణాలు బలికొన్న తరువాతనే ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆ ప్రాంతాలలో నామమాత్రంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిందని, ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాంతాలలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు దుండగులు ప్రవేశించకుండా చూడాలని జనచైతన్యసమితి ఒక ప్రకటనలో కోరుతున్నది.

అల్లర్లు జరిగి వారం రోజులకుపైగా అవుతున్నా బీభత్సాన్ని సృష్టించేవాళ్ళు ఎవ్వరో తెలిసికొని ప్రజలకు ఇచ్చితమైన సమాచారం అందించకపోవడం సిగ్గుచేటు. అల్లర్లు జరిగిన ప్రాంతాలలో ప్రశాంత వాతావరణం నెలకొనేవరకు ఏ రాజకీయ నాయకులను పర్యటించడానికి అనుమతి ఇవ్వకూడదు.

ప్రభుత్వం వెంటనే కర్ఫ్యూ ప్రాంతాలలో ఉచితంగా బియ్యం వంటసామాగ్రి, దుప్పట్లు మొదలగునవి పంపిణీ చేస్తూ ఆశ్రయం కోల్పోయిన వారికి తగుభద్రతతో ఆశ్రయం కల్పించాలి.

ఉపాధ్యాయుల ప్రమోషన్ పరీక్షలు

ఉపాధ్యాయులు ఒకే కేడర్‌లో పది సంవత్సరాలపాటు సర్వీసును కలిగివున్న భాషా పండితులు ఎస్.జి.టి.టి.ఎ.జి.టి.లకు ఉపాధ్యాయుల గ్రేడ్ పాంచేందుకై నిర్వహించుతున్న ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్, భాషా పండితులకు లఘు ప్రావీణ్యతా పరీక్ష, పండితేతరులకు పృథ్వి ప్రావీణ్యతా పరీక్షలు 1991 ఫిబ్రవరి 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు రాష్ట్రోపాధ్యాయసంఘం, ప్రధాన కార్యదర్శి బి.బాలకృష్ణయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 02 అక్కౌంట్ నంబర్‌లో కార్యదర్శి పరీక్షల కమిషనర్ పేర 20 రూపాయలు డిమాండ్ డ్రాఫ్టు తీసి ప్రధానోపాధ్యాయులద్వారా ఎస్.ఆర్.ఎం సూచించి సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఈనెల 21వ తేదీలోగా అందించేయాల్సి వుంటుందని బాలకృష్ణయ్య తెలియజేశారు.

విదేశీశక్తులనుఆహ్వానించే ఊసెత్తితే సహించం

న్యూఢిల్లీ, డిశంబరు 20: : దేశ అంతరంగిక సమస్యలను ప్రభుత్వం దృఢ పైశాలితో పరిష్కరిస్తుందని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు. దేశంలోకి విదేశీ శక్తులను ఆహ్వానించడం గురించి మాట్లాడే వారిని ఆయన హెచ్చరించారు.

షాహీ ఇమామ్ సయ్యద్ అబ్దుల్లా బుఖారీ గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ బైట నుంచి వచ్చి ఎవరు దేశ సమస్యలను పరిష్కరించలేరని ఆయన తెలిపారు. విదేశీ సైన్యాల గురించి మాట్లాడేవారు పొరబడ్డారని, వారి మాటలను సహించేది లేదని, దేశ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

దేశంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళాలను ప్రవేశపెట్టాలని ఇటీవల జామా మసీదు షాహీ ఇమామ్ పిలుపునిచ్చారు.

'కామ్రేడ్ ఉమంగ్' అనే సంస్థ ఏర్పాటు చేసిన వలలో చ్రమంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

దేశాన్ని మతంపేరిట చీల్చడానికి కొన్ని స్వార్థపర శక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఈ శక్తులు దేశానికి ఒక సవాలు విసిరాయని, ఆ సవాలును దేశ పౌరులు ఎదుర్కొంటారని ఆయన అన్నారు.

దేశంలో చెల్లుబికిన మతకల్లోలాల గురించి ప్రస్తావిస్తూ ఈ కల్లోలాలను సృష్టించిన వారిని చరిత్ర క్షమించదని, ఏమతం కూడా ఒ

కార్మికులకు కల్లలు చెప్పకండి!

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: సంపదను ఉత్పత్తి చేసేందుకు కార్మికులలో విశ్వాసాన్ని ఆత్మశక్తిని కల్పించడం అత్యవసరమని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ నొక్కి వక్కాణించారు.

తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా యిక్కడ ఏర్పాటు చేసిన కార్మికమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ సమాజంలో కార్మికులు ముఖ్యమైన వర్గంగా వున్నారనిగనుక రాజకీయపార్టీలు కార్మికులలో అనవసరమైన వూహాత్మకమైన కోర్కెలను సృష్టించరాదని ప్రధాని హెచ్చరించారు. అవ్యవస్థీకృతమైన కార్మికశక్తిలో వ్యూహాత్మకమైన కోర్కెలు రేకెత్తిస్తే అది చివరకు వారిలో అశాంతికి దారితీస్తుందని ఆయన అన్నారు. త్రిపుర, తమిళనాడులకు చెందిన గిరిజనులలో అశాంతికి ప్రధాన కారణము దారిద్ర్యమేనని, గనుక కార్మికప్రజలు దారిద్ర్యాన్ని సహించరని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

కార్మికమంత్రుల సమావేశానికి కేంద్ర కార్మిక, సంక్షేమశాఖ మంత్రి శ్రీ రాంజీలాల్ సుమన్ అధ్యక్షత వహించారు.

సమాజంలోని బలహీనవర్గాల అభ్యున్నతికి సంబంధించిన వివిధ శాసనాలను ప్రస్తావించి, నియమనిబంధనలను రూపొందించేటప్పుడు రాష్ట్రాలు ప్రాతిపదిక వాస్తవాలను, సమాజంలోని అవసరాలను దృష్టిలో వుంచుకోవాలని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలకార్మికులకు సంబంధించిన చట్టాలను, వ్యవసాయకార్మికులకు సంబంధించిన కనీసవేతనాల చట్టాలను పేర్కొన్నారు. ప్రపంచమంతటా బాలకార్మికులు సమాజానికి మాయనిమచ్చ అని, గనుక పిల్లలందరినీ స్కూళ్లకు పంపించే వాతావరణాన్ని సమాజం కల్పించాలని ప్రధాని అన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలపై మాట్లాడుతూ,

ప్రధాని వినతి

పడరని, అదే విధంగా అవ్యవస్థీకృత రంగాలలో పనిచేస్తున్న వారిని విన్నచూపు చూస్తారని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

"వ్యవస్థీకృత రంగాల అభివృద్ధికే ప్రస్తుతమున్న చట్టాలన్నీ దోహదపడేవిగా ఉండడం దురదృష్టకరం"అని ఆయన అన్నారు.

పనికి హక్కు విధానాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని దీనిని సాధించేందుకు ఇతోధిక స్వావలంబన అవసరమని అన్నారు. "మనదేశం గాంధీజీ ఆర్థిక విధానాన్ని అనుసరిస్తోంది. ఎటువంటి చట్టం లేకుండానే ఈ లక్ష్యాన్ని కొంతకాలం తరువాత సాధించగలం" అని ఆయన సూచించారు.

అవ్యవస్థీకృత పనివిధానం గురించి ఈ సదస్సులో ప్రధానాంశంగా చేపట్టినట్లు కార్మికమంత్రి శ్రీ రాంజీలాల్ సుమన్ తెలిపారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత

దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ప్రణాళికా విధానంలో శాస్త్ర, చెల్లించే శక్తి రైతులకు లేని సందర్భాలు చాలా వున్నాయన్నారు.

భారతీయ శ్రామికులబలం దేశం వేర్వేరు రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని ప్రధాని శ్లాఘించారు. వారి గట్టి కృషి, అంకితమైన దీక్షే ఇందుకు కారణమని ఆయన కొనియాడారు. అయితే వ్యవస్థీకృత శ్రమ విధానంపట్ల ఆయన వివారం వ్యక్తం చేశారు. వ్యవస్థీకృత రంగాలలో పనిచేసే వారు ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలకు ఎప్పుడు సంతృప్తి

సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. మిగిలిన రంగాలలో కోత విధించైనా శాస్త్ర, సాంకేతిక రంగాలకు నిధులు సమకూర్చడం జరుగుతుందని 'బయోటెక్ కన్సోర్టియం ఇండియా లిమిటెడ్'ను ప్రారంభిస్తూ ఆయన ప్రకటించారు.

బయోటెక్నాలజీ శాఖ, ఇతర ఆర్థిక శాఖ, ఇతర ఆర్థిక సంస్థల సహకారంతో భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ దీనిని ప్రారంభించింది. పర్యావరణాన్ని పాడుచేయకుండా అభివృద్ధి అవకాశాలు సాధించడానికి బయోటెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధాని అన్నారు. ఈ కంపెనీని ప్రారంభించడం మంచి ముందడుగని ఆయన అభివర్ణించారు.

భారత శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు సాధించిన విజయాల పట్ల ప్రధాని వారిని అభినందించారు. పిల్లలెవరూ కూడా దేశంలో పేదరికం, అందత్వం, మందులలోపంవల్ల ఇబ్బంది పడకుండా అందరూ శ్రద్ధవహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఇబ్బందులనుండి పిల్లలను రక్షించుకోలేకపోవడం చాలా విచారకరమైన విషయమని ఆయన అన్నారు.

కొత్తగా స్థాపించిన ఈ కంపెనీ విజయం సాధించడంతో ప్రవాస భారతీయులు తమ సహకారం అందించగలరన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. మరిన్ని నిధులు సమకూర్చడంద్వారా పారిశ్రామిక వేత్తలు దీనిపట్ల శ్రద్ధ వహించాలని ప్రధాని కోరారు. శాస్త్రవేత్తల నుండి స్ఫూర్తి మద్దతు పొంది దేశ అభివృద్ధి పథంలో కొత్త అధ్యాయాలు తెరవగలనన్న విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

"దుష్టచతుష్టయం కానేకాం!!"

దివాకర్ రెడ్డిసమర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: "మమ్మల్ని దుష్టచతుష్టయంగా వాళ్ళు చిత్రీకరించటం దురదృష్టకరం. మంత్రి మండలిలో మమ్మల్ని తీసికోరాదంటూ 30మంది ఎమ్మెల్యేలే కదా సంతకాలు పెట్టింది. అంటే మిగతా 153 మంది ఎమ్మెల్యేలు మాకు సపోర్టు ఇస్తున్నట్లేకదా" అని మాజీ మంత్రి శ్రీ జె.సి.దివాకరరెడ్డి వ్యాఖ్యానించారు.

తార్నాకాలోని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నివాసంలో కొందరు విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ దివాకర్ రెడ్డి పైవిధంగా వ్యాఖ్యానించారు. దుష్టచతుష్టయమని తమను సంబోధించటం సబబుకాదనీ, ఆమేరకు తాము ఎలాటి దుర్వ్యవహారాలకు పాల్పడలేదని ఆయన అన్నారు. తమమీద ఎలాటి అవినీతి ఆరోపణలు లేకపోయినా ఇలాటి అభాండాలు వేయడం రాజకీయమనిపించుకోదని ఆయన చెప్పారు. "అవును, చెన్నారెడ్డిగారికి మేము దగ్గరగా వున్నామేకానీ ఎవరినీ అవమానించలేదే! ఏ సంస్థలోనైనా హెడ్ ఎవరో ఎక్స్, వై, జడ్‌ని దగ్గర చేరదీస్తారు ఇది అలానే! ఇప్పుడు జనార్దన్ రెడ్డి గారికి దగ్గరగా దామోదరరెడ్డి, జనార్దన్ రెడ్డి లేరా! కానీ దాన్ని మేము తప్పుబట్టడంలేదే!" అని శ్రీ దివాకరరెడ్డి పేర్కొన్నారు.

మీరు ఢిల్లీకెందుకు పోలేదని ప్రశ్నించినప్పుడు "ఢిల్లీలో ఆ సందులు, గొందులు మాకు తెలియవు" అని ఆయన జవాబిస్తూ తన సహజధోరణిలో నవ్వేశారు.

అనిశ్చితం భారత్ భవితవ్యం!

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: భారత్ భవిష్యత్‌ను 1990వ సంవత్సరం అనిశ్చితంగా నిలబెట్టి వెడుతోంది. రాజకీయరంగంలో ఇది ప్రస్ఫుటంగా కనబడుతోంది. ఈ సంవత్సరం శ్రీ వి.పి. నాయకత్వంలోని మైనారిటీ ప్రభుత్వం కేవలం 11 నెలల పాలన సాగించి కుప్పకూలింది. ఆ స్థానే మరో మైనారిటీ ప్రభుత్వం శ్రీ చంద్రశేఖర్ నేతృత్వంలో గద్దెనెక్కింది. అధికార జనతాదళ్ (సోషలిస్ట్) పార్టీకి లోక్‌సభలో 10వ వంతు బలం మాత్రమే ఉంది.

అంతేకాక దేశం మొత్తం, ముఖ్యంగా ఉత్తరభారతం ఇంతకుముందు కనీవినీ ఎరుగని రీతిలో హింసాకాండను చవిచూసింది. ప్రభుత్వం ఉద్యోగాలలో వెనుకబడిన తరగతులవారికి పెంచిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఈ హింసాకాండ ప్రజ్వరిల్లింది.

దేశం స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత మొదటిసారి దేశంలో పెద్దపెట్టున మతపరమైన హింసాకాండ తలెత్తింది. ఇది రామజన్మభూమి వివాదానికి సంబంధించినది. ఈ హింసాకాండ ఏమాత్రం చల్లారకపోగా దేశవ్యాప్తంగా, సమగ్రతలకు సవాలుగా తయారైంది.

కాంగ్రెస్ వ్యతిరేకత వేదికగా కుడి, ఎడమల అండతో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం గత డిసెంబర్‌లో గద్దెనెక్కింది. అయితే రామమందిరం విషయంలో ప్రభుత్వవైఖరికి అగ్రహించిన భారతీయ జనతాపార్టీ మద్దతు ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వం గద్దెదిగకతప్పలేదు. తదనంతరం ఏర్పడిన మరొ మైనారిటీ జనతాదళ్(ఎస్) ప్రభుత్వం కాంగ్రెస్ మీద పూర్తిగా ఆధారపడి, దాని దయాదాక్షిణ్యాలతో బతుకు వెళ్ల దీస్తోంది.

రెండవసారికూడా కేంద్రంలో కాంగ్రెసేతర పక్షాలు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో విఫలం కావడంతో కాంగ్రెస్ వ్యతిరేకతకు భారత్‌లో కాలం చెల్లినట్లేనని పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ జనతాపార్టీ హిందూ కార్డ్ ప్రయోగించడంతో వామ, సెంట్రిస్ట్ పక్షాలు విమర్శల వర్షాన్ని కాంగ్రెస్ నుండి ఆ పార్టీ మీదకి మళ్లిస్తాయని వారు వ్యాఖ్యానిస్తున్నారు. మరి కొందరు మాత్రం బిజెపితో కాంగ్రెస్ వ్యూహపరమైన అవగాహనతో వ్యవహరిస్తున్నందున ఆ పార్టీపై దాడి తప్పదని అంటున్నారు.

శ్రీ వి.పి.సింగ్ పాలన సాగినంతకాలం మిత్రపక్షాలు హృదయపూర్వక మద్దతునివ్వడంతో పార్టీ నుండే అంతర్గతంగా ఆయన అవాంతరాలు ఎదుర్కోవలసి వచ్చింది. దీనికోసం ఆయన అధిక సమయం వెచ్చించవలసి వచ్చింది. మెహం ఎన్నికలలో అప్పటి హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ వ్యతిరేకంగా జనతాదళ్ కేంద్రమంత్రులు శ్రీయుతులు అజిత్‌సింగ్, రామ్‌విలాస్ పాస్వాన్‌లు బహిరంగ విమర్శలు చేయడం ఈ సందర్భంగా పేర్కొనదగినది.

చౌతాలాపై విమర్శలు ఎక్కువకావడంతో అప్పటి ఉపప్రధాని శ్రీ దేవీలాల్ రాజీనామా చేసి నేషనల్ ఫ్రంట్‌లో సంచలనం సృష్టించారు. చివరికి ఎలాగో ఆయనను ఒప్పించి గొడవను చల్లార్చినప్పటికీ ఆగస్టులో మంత్రి వర్గంనుండి శ్రీ దేవీలాల్‌ను సస్పెండ్ చేయక తప్పిందికాదు. తన మంత్రివర్గ సహచరులపైన దేవీలాల్ నోరు పారేసుకోవడంతో ఈ చర్య తీసుకున్నారు.

మంత్రిపదవిపోవడంతో ఆగ్రహించిన దేవీలాల్ రైతుర్యాలీ ప్రకటించడంతో దానికి ప్రతిగా శ్రీ వి.పి.సింగ్ తన కుడిన తరగతులవారికి మండల్ సిఫార్సుల ఆధారంగా కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించారు. అన్నిరాజకీయపక్షాల నుండి సుముఖత వ్యక్తమైనప్పటికీ విద్యార్థివర్గం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చివరికది 150 మంది పైచిలుకు విద్యార్థుల, యువకుల ఆత్మాహుతులకు దారితీసింది.

ఈ ఉద్యమం చల్లారుతున్న సమయానికి విశ్వహిందూపరిషత్ అక్టోబర్ 30న అయోధ్యలో ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇదే నేపథ్యంలో అయోధ్యలో వి.హెచ్.పి. కరసేవకు మద్దతుగా సోమనాథ్ నుండి అయోధ్యకు 10 వేల కిలోమీటర్ల రథయాత్రను శ్రీ అద్వానీ ప్రకటించారు. అయితే అక్టోబర్ 23న బీహార్‌లోని సమస్తిపూర్‌లో శ్రీ అద్వానీ అరెస్టుతో 'రథయాత్ర'కు బ్రేకుపడింది. వెంటనే బి.జె.పి. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి తన మద్దతు ఉపసంహరించుకొంది. దీనితో గత్యంతరంలేని పరిస్థితుల్లో లోక్‌సభలో బలం నిరూపించుకోవడంలో విఫలమై శ్రీ వి.పి.సింగ్ ప్రభుత్వం నవంబర్ 7న రాజీనామా చేసింది. అంతకు రెండు రోజుల ముందు చీలిపోయిన జనతాదళ్ చంద్రశేఖర్ వర్గం కాంగ్రెస్ అండతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నవంబర్ 10న శ్రీ చంద్రశేఖర్ ప్రధానిగా పదవీప్రమాణం చేశారు.

నవంబర్ 16న శ్రీ చంద్రశేఖర్ తన బలం నిరూపించుకొని మంత్రివర్గం విస్తరించారు. అస్సాంలో రాష్ట్రపతిపాలన, పలురాష్ట్రాల్లో గవర్నర్ల మార్పు నూతన కేంద్రప్రభుత్వ నిర్ణయాలలో ప్రధానమైనవి.

అయోధ్య వివాదం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో పెద్దపెట్టున హింసాకాండ చెలరేగింది. కాంగ్రెస్ పార్టీ చివరకు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రినికూడా మార్చవలసి వచ్చింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్‌నుకూడా మార్చవలసిందిగా కాంగ్రెస్‌లో ఒకవర్గం డిమాండ్ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకూ అది జరగలేదు. అయితే శ్రీయాదవ్ మరీమూర్ఖంగా వ్యవహరిస్తే కేంద్రంలో జనతాదళ్(ఎస్) ప్రభుత్వానికి ముప్పు వాటిల్లవచ్చని భావిస్తున్నారు. ఈ స్థితిలో శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం ఎంతకాలం ఉంటుందో ఎవరికీ తెలియడంలేదు. ఏది ఏమైనా త్వరే సాధారణ ఎన్నికల్లోకూడా ఏ రాజకీయ పక్షానికి ఆధిక్యతరాదని పలువురు భావిస్తున్నారు.

కొత్త కాబినెట్

(1వ పేజీ తరువాయి)

చేస్తున్నట్లు సమాచారం అందింది.

రంగారెడ్డి, శ్రీకాకుళంజిల్లాలతోసహా మొత్తం నాలుగుజిల్లాలను మినహాయించి మిగిలిన జిల్లాలకు మంత్రివర్గంలో ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం కల్పించవచ్చునని తెలిసింది.

రెండవ విడత మంత్రివర్గ విస్తరణలో మొత్తం అన్నిజిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు జిల్లాకు రెండు, మూడు మంత్రుల చొప్పున ప్రాతినిధ్యం ఇవ్వవచ్చునని అంటున్నారు.

హైదరాబాద్‌నుంచి శ్రీయుతులు పి.జనార్దన్ రెడ్డి, పి.సుధీర్‌కుమార్ పేర్లు మంత్రివర్గం జాబితాలో ఖరారుచేసినట్లు సమాచారం అందింది.

అనంతపురంజిల్లా నుంచి అగీశం వీరప్ప, శ్రీమతి లక్ష్మీదేవి, చిత్తూరుజిల్లా నుంచి శ్రీమతి కుతూహలమ్మ, మబ్బు రామిరెడ్డి, కర్నూలుజిల్లా నుంచి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి, కడపజిల్లా నుంచి డా.ఎం. వి.మైసురారెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి శ్రీ జి.చిత్తరంజన్‌దాస్, డాక్టర్ పి.శంకరరావు, మెదక్‌జిల్లా నుంచి శ్రీ పి.నారాయణరెడ్డి, నిజామాబాద్‌జిల్లా నుంచి శ్రీ ఎన్.సంతోష్‌రెడ్డి, వరంగల్‌జిల్లా నుంచి ఎం.నరసింహారెడ్డి, డాక్టర్. పి.వి.రంగారావు, ఖమ్మంజిల్లా నుంచి జలగం ప్రసాదరావు, నెల్లూరుజిల్లా నుంచి శ్రీ మూదాల జానకిరాం, ప్రకాశంజిల్లా నుంచి శ్రీ కందుల నాగార్జునరెడ్డి, శ్రీ జి.తిరుపతినాయుడు పేర్లను ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి మంత్రివర్గంలో చేర్చి అధిష్టానవర్గానికి సమర్పించినట్లు తెలిసింది.

గుంటూరుజిల్లా నుంచి ముమ్మాన్‌జానీ, శ్రీ రోశయ్య, కృష్ణాజిల్లా నుంచి శ్రీ పాలడుగు వెంకటరావు, శ్రీ కోనేరురంగారావు, శ్రీ పేర్ని కృష్ణమూర్తి

పశ్చిమగోదావరి జిల్లా నుంచి శ్రీ అల్లూరి సుభాస్‌చంద్రబోస్, శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, తూర్పుగోదావరిజిల్లా నుంచి శ్రీ వంతం పద్మనాభం, సంగీత వెంకటరెడ్డి, శ్రీ బత్తెన సుబ్బారావు విజయనగరంజిల్లా నుంచి శ్రీ పెన్మత్స సాంబశివరాజు పేర్లు కూడా అధిష్టానవర్గంకు సమర్పించినజాబితాలో ఉన్నట్లు తెలిసింది.

డిప్యూటీస్పీకర్ శ్రీ కుడుపూడి ప్రభాకరరావు

ప్రస్తుత డిప్యూటీస్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావును మంత్రివర్గంలో తీసుకుని, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ ఉపనాయకుడిగా ఉన్న కుడిపూడి ప్రభాకరరావును డిప్యూటీ స్పీకర్‌గా నియమించే ప్రతిపాదనను కూడా ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి పార్టీ అధిష్టానవర్గంతో చర్చిస్తున్నట్లు తెలిసింది. డిప్యూటీస్పీకర్‌గా ఉన్న శ్రీ ఆలపాటి ధర్మారావు మంత్రిపదవి పట్ల ఆసక్తిని కనపరుస్తున్నట్లు ఆయనకు సన్నిహితులైన వారు తెలిపారు.

మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌గా బి.జె.పి.జోషి

నాగపూర్, డిసెంబర్ 20. మహారాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా భారతీయజనతాపార్టీకి చెందిన శ్రీ లక్ష్మణ్ సోనీవంత్ అలియాస్ అన్నాజోషి ఎంపికయ్యారు. ఎన్నికలలో జనతాదళ్ సభ్యుడు శ్రీ దాదాజీదల్‌గావ్ ఓటమి చవిచూసారు.

'తాండూరు'పై న్యాయవిచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: జంటనగరాల్లో మతకలహాలపై జరపనున్న న్యాయవిచారణ పరిధిలో తాండూరులో. ఈనెల 10వ తేదీన జరిగిన అల్లర్లను కూడా చేర్చాలని బి.జె.పి. శాసనసభాపక్షం నాయకుడు శ్రీ సి.హెచ్.విద్యాసాగర్‌రావు డిమాండ్‌చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని తమ పార్టీ ఇదివరకే డిమాండ్ చేసిందనీ, ఎ.పి.పి. శ్రీ సత్తయ్య హత్యను కూడా చేర్చాలని ఆయన నేడు విలేఖరులతో చెప్పారు. తాండూరులో జరిగిన సంఘటనలను భవిష్యత్ గురించి ప్రజలకు చేసే హెచ్చరికగా భావించాలని ఆయన అన్నారు. 10వ తేదీ తాండూరులో బి.జె.పి. బంద్ పిలుపు ఇచ్చిందని మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 7గంటల వరకు జరిగిన అల్లర్లలో ఇరువర్గాలకు చెందిన 5మంది చనిపోయారని మేజారిటీ జనాభా ఉండే వర్గానికి చెందినవారు కోట్లకొద్దీ ఆస్తి నష్టపోయారని తెలిపారు. 1985లో తాండూరులో మతకలహాలు జరిగినప్పుడు నిప్పంటించిన దుకాణాలకే తిరిగి ఈసారి నిప్పంటించడం కుట్ర ఫలితమేనని చెప్పారు. మైనారిటీవర్గానికి చెందిన ఇద్దరు అక్రమంగా ఆయుధాలు తయారు చేస్తున్నారని బి.జె.పి. అక్టోబర్ 30వ తేదీన పిర్యాదు ఇవ్వగా వారిని అరెస్టుచేశారని ఆ కేసు పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇవన్నీ జరిగినా పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఫలితంగా మధ్యాహ్నం రెండున్నర నుంచి షాపులకు నిప్పంటించారని సామాన్యను దోంగిలించారని తెలిపారు. ఈ కుట్రకు వత్తాసు పలికేందుకు తాండూరు పోలీస్ స్టేషన్‌లోని ఇద్దరు మైనారిటీవర్గం ఇన్‌స్పెక్టర్లు ఏదో కేసు నెపంపై పక్కన్నూరుకు వెళ్లారని చెప్పారు.మరొక ఎస్.ఐ. రివ్వాల్వర్ తీసి గాలిలోకాల్పులు జరిపితే అతని రివ్వాల్వర్ లాక్కుని అతనికే కాల్చారని దానినంతవరకు తిరిగి స్వాధీనం చేసుకోలేదని అన్నారు. సి.ఐ. దేవేందర్‌రావును స్టేషన్‌ముందే బాగా కొట్టారని చెప్పారు. నిన్న తాము, మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డిజిల్లా బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ సత్యనారాయయణ తాండూరుకు వెళ్లామని సి.ఐ. పూర్తిగా అసహనం తను వ్యక్తం చేశారని శ్రీ విద్యాసాగర రావు తెలిపారు. సి.ఐ.ని కొట్టినవారిలో ఒకడిని గుర్తిస్తే ఇంతవరకు అరెస్టు చేయలేదని అన్నారు. నేరస్థులందరు కర్ణాటకలోని సేడెం, గుల్బర్గా, బీదర్‌లలో ఉంటూ రాత్రిపూట తాండూరుకు వచ్చి బెదిరించి వెళుతున్నారని తెలిపారు.



హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్‌సహాయ్‌తో ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డి

ఆత్మహత్యకాదు, హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: తన చెల్లెలు ఆత్మహత్య చేసుకోలేదని అత్తమామలు, ఆమె భర్త అధిక కట్నంకోసం తీవ్రంగా హింసించి హత్య చేశారని శ్రీమతి విసాలక్ష్మి గురువారం పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆరోపించింది. 1988 జూలై రెండవతేదీన తన చెల్లెలు శ్రీలక్ష్మిని కాకినాడకు చెందిన శ్రీ సాయిసురేష్ అనే వర్తకునికి సుమారు 10లక్షల రూపాయల కట్నం ఇచ్చి వివాహం జరిపించినట్లు ఆమె తెలిపారు.

వివాహం అయిన దగ్గర నుంచి తమ వ్యాపారం అధికంచేసేందుకు అధికమొత్తంలో పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని అలాగే తన చెల్లిపేరున వున్న బ్యాంక్ డిపాజిట్‌ను డ్రా చేయమని ఒత్తిడి చేసేవారని అందుకు తనచెల్లెలు తిరస్కరించడంతో ఆమెను హింసించి హత్యచేశారని ఆరోపించింది.

ఇది ఇలావుండగా సెప్టెంబర్ 30వ తేదీన కాకినాడ నుంచి తన చెల్లెలుభర్త తనకు ఫోన్‌చేసి తన చెల్లెలు ప్రమాదపరిస్థితుల్లో వుందని వెంటనే రావాలని చెప్పినట్టు ఆమె తెలిపింది. వెంటనే అక్టోబర్ మొదటితేదీ మధ్యాహ్నానికి కాకినాడ చేరుకున్నానని తాను అక్కడికి చేరి చూసేసరికి తనచెల్లెలు మృతదేహం ఐస్‌లో పెట్టివుందని ఆమె తెలిపారు. తన చెల్లెలు హత్యవిషయం నిజానిజాలు సేకరించేందుకు గత నెలాఖరులో రాష్ట్ర మహిళాసంఘం ప్రతినిధి శ్రీమతి భారతిదేవి కాకినాడవెళ్లి నిజానిజాలు సేకరించి అక్కడ మెడికల్, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలతో ప్రదర్శనలు కూడా నిర్వహించినట్టు ఆమె తెలిపింది.

ప్రభుత్వం వెంటనే తనచెల్లెలు హత్యకు బాధ్యులైన అత్తింటివారిని కఠినంగా శిక్షించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

రాజీనామా

(1వ పేజీ తరువాయి)

సంయుక్తంగా ఎంతో కృషి చేశాం' అని ఆయన చెప్పారు.

అయితే ప్రజాస్వామికంగా ఎన్నికైన సంస్థలు తమ అధికారాలను సోవియట్ అధ్యక్షునికి కుదవపెడుతుంటే ఒక స్నేహితునిగా, ఒక కమ్యూనిస్టుగా తాను మౌనంగా ఉండలేనని షెవర్డ్‌నాడ్జేను స్పష్టం చేశారు.

తిరోగమనవాదులుగా తాను అభివర్ణించేవారి చేదింపులు పడలేకే రాజీనామా చేసినట్లు షెవర్డ్‌నాడ్జె ఉటంకిస్తూ ఛాన్స్ పేర్కొంది.

గురువారం సోవియట్ విదేశాంగ మంత్రి పదవికి రాజీనామా చేసిన షెవర్డ్‌నాడ్జె అగ్రరాజ్యాలకు మధ్య సంబంధాలు మెరుగుపరచడంలో ప్రధానపాత్ర వహించారు. అగ్రరాజ్యాధినేతలు ఇద్దరూ పలుసార్లు సమావేశమై తూర్పు-పశ్చిమ దేశాల మధ్య ఉద్రిక్తతలు సడలించడంలో చేసిన కృషిలో నాడ్జె పాత్ర ప్రముఖమైనది.

సి.ఆర్.పి.ఎఫ్. జవానుకాల్చివేత

చండీఘర్, డిసెంబర్ 20: పంజాబ్‌లో బుధవారంరాత్రినుంచి జరిగిన హింసాకాండలో ఎనిమిది మంది మరణించారు. వీరిలో ఒక సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సి.ఆర్.పి.ఎఫ్) జవాను, ఆరుగురు ఉగ్రవాదులు ఉన్నారు.

మాజీన్యాయమూర్తి శ్రీరాములు మృతి

హైదరాబాదు, డిసెంబరు 20: ఎ.పి. హైకోర్టు న్యాయమూర్తిగా సేవ చేసి రిటైరయిన శ్రీ పి. శ్రీరాములు 19 సాయంత్రం చనిపోయారు. ఆయన వయస్సు 76 ఏండ్లు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ భాగీరథరావు 20 తేదీన ఫస్ట్‌కోర్టు నిర్వహణ సమయంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ యోగేశ్వర దయాళ్, న్యాయమూర్తి శ్రీ సయిద్ షా మహమ్మద్ క్వాద్రి ఎదుట శ్రీ శ్రీరాములు గురించి ప్రస్తావిస్తూ సంతాపం వెల్లడించారు. కోర్టువారు సంతాపసూచకంగా 2వ.నేడు మౌనం పాటించారు.

శ్రీ శ్రీరాములు సికింద్రాబాదు వాస్తవ్యులు. ఇదివరలో ఆయన ఆదాయపు పన్ను ట్రిబ్యునల్ సభ్యులుగా కూడా పనిచేశారు.

సినిమా ముచ్చట్లు

అభి'సారిక'తో శ్రీనివాస్

కొత్తజంటను పరిచయంచేస్తున్న దాసరి 'అభిసారిక'

శ్రీనాగరత్నఫిలిమ్స్ పతాకంపై నూతన నిర్మాత కరాటం కృష్ణమూర్తి దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మించిన 'అభిసారిక' చిత్రం ఈనెల 21న విడుదల కాలోతుంది. లాసుమతి తప్ప దాదాపు అందరూ కొత్త అర్టిస్టులతో దాసరి ఈ చిత్రాన్ని రూపొందించారు. శ్రీనివాస్, సారిక ఈ చిత్రం ద్వారా హీరోహీరోయిన్లుగా పరిచయమవుతుండగా నెగెటివ్ హీరోగా ఆలోక్ అనే నూతన నటుడు పరిచయమవుతున్నారు.

గతంలో నీడ, స్వర్గం-నరకం,ఓఆడది ఓమగాడు వంటి చిత్రాలను నూతన తారాగణంతో అందించిన దాసరి మరోసారి ప్రయోగాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. వెరయిటీ ప్రేమకథతో నిర్మించిన ఈ చిత్రంలోని పాటలు శ్రోతలన్ని ఆకట్టుకుంటాయి.

రాజకీయరంగంలో అనుభవంపొందిన కరాటం కృష్ణమూర్తి తొలిసారి నిర్మాణరంగంలో ప్రవేశిస్తూ నిర్మించిన ఈ చిత్రం ద్వారా పరిచయమవుతున్న హీరో శ్రీనివాస్ పూర్తిగా తెరకు కొత్తదైనా హీరోయిన్ సారిక అంతకుముందు కన్నడ చిత్రాలలో నటించిన అనుభవం వుంది. అయితే ఆమె తెలుగుతెరకు పరిచయం కావడం ఇదే ప్రథమం.

ఎల్.బాబురావు

నిధిపై బర్నాలా 'కరుణ'!

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: కరుణానిధి ప్రభుత్వాన్ని బర్తరఫు చేయాలని ఎ.ఐ.ఎ.డి.ఎం.కె నాయకురాలు శ్రీమతి జయలలిత కాంగ్రెస్‌తో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి తెస్తున్నా తమిళనాడు గవర్నర్ సూర్జిత్‌సింగ్ బర్నాలా కలిసిరాకపోవడంతో ప్రధాని చంద్రశేఖర్ ఏమీ చేయలేని పరిస్థితిలో పడిపోయారు. కేంద్రంలో జనతాదళ్(ఎస్) ప్రభుత్వం మనుగడకు కాంగ్రెస్‌తోపాటు 11 మంది లోక్‌సభ సభ్యులుగల ఎ.ఐ.ఎ.డి.ఎం.కె మద్దతు ఎంతైనా అవసరం మంత్రివర్గంలో చేరవలసిందని శ్రీ చంద్రశేఖర్ ఆహ్వానించినా, బయట వుంటూనే మద్దతు ఇస్తానని ప్రకటించిన ఎ.ఐ.ఎ.డి.ఎం.కె కోరిన ఒకే ఒక కోరిక కరుణానిధి ప్రభుత్వాన్ని బర్తరఫు చేయాలని తమిళనాడులో ఎన్నికలు జరిగితే ఎ.ఐ.ఎ.డి.ఎం.కె కాంగ్రెస్ కూటమి ఘనవిజయం సాధిస్తుందనే విషయంలో డి.ఎం.కె.తో సహా ఎవరికీ ఏవిధమైన అనుమానాలూ లేవు. ఉన్న అవరోధం ఒక్కటే. అది కరుణానిధి ప్రభుత్వం. దాన్ని బర్తరఫు చేయటానికి చూపదగిన ఒకే ఒక కారణం శ్రీలంక తమిళపైగర్లు సృష్టిస్తున్న అరాచకం. దీన

మతసామరస్యానికి ఎన్.ఎస్.యు.ఐ ఉద్యమం

హైదరాబాద్, డిసెంబర్ 20: మతసామరస్యం కాపాడడానికి ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్రవ్యాప్త ఉద్యమం సాగిస్తుందని కార్యదర్శి శ్రీ డి. రాములు తెలియచేశారు.

హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ తదితర ప్రాంతాల్లో మతోన్మాదులు సాగిస్తున్న మారణకాండలో జరిగిన హింసాత్మక సంఘటనలు, గృహదహనాలు, లూటీలు జరిగాయి. మారణహోమాన్ని సృష్టిస్తూ ఎన్నో వందల మంది అమాయకులను, ముదుసలులను, పసిపిల్లలను బలి తీసుకున్నారు. అర్ధరాత్రి ఉన్నపలాన విరుచుకుపడ్డ హింసాకాండల్లో ఎంతమంది పేద, అమాయకప్రజలు నిరాశ్రయులై తమవాళ్లను పోగొట్టుకొని ఎంతో దీనంగా అలమటిస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

ఎంతో కలవరపరచే విధంగా చెలరేగుతున్న హింసాకాండ మతకలహాల వల్ల హిందువులను, ముస్లింలను వేర్పరుగా ఉంచి లబ్ధిపొందాలని సంఘవిద్రోహకశక్తులు, అవాంఛకశక్తులు కలసి తమ స్వార్థ రాజకీయ లబ్ధికోసం మతోన్మాదం పేరుతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తూ ప్రశాంతమైన జనవాస ప్రాంతాల్లో అమాయకులైన పేదప్రజలను బలికొంటున్న సంఘ విద్రోహక శక్తుల చర్యలను మనలో ప్రతిఒక్కరు ఖండించాలని కోరాం. రంగారెడ్డి జిల్లా తాండూరులో పలుప్రాంతాల్లో జరిగిన హత్యలు, కత్తిపోటు సంఘటనలు కనీ వినీ ఎరుగని రీతిలో జరిగిన లక్షలాది రూపాయలు ఆస్తినష్టం జరిగింది.

పాతబస్తీ నుండి భయాందోళనతో వలస వెళ్తున్న పేద జనం కొత్తగూటిని వెదుక్కుంటూ వున్నారు. ఈ మతకలహాలలో బాధితులు పీడితులు ఎవరని అంటే బలహీనవర్గాలవారు, అట్టడుగున ఉండే దీనులు, అమాయకులైన పేద ప్రజలని శ్రీ ప్రమోద్‌కుమార్ ఒక ప్రకటనలో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని మాటలు చెప్పిన ఎన్ని ప్రకటనలు చేసినా ఎన్ని సీతాలు బోధించినా మతోన్మాదం మరణాలు లేకుండా విశృంఖల విరవిహారం చేస్తూనే ఉంది. పాతనగర హైదరాబాద్ మనల మత దురహంకార క్రూరమృగాలు బారిన పడింది. పసివాళ్లు, వృద్ధులతోసహా అనేకమంది అమాయకప్రజలు నిష్కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఎక్కడ చూసినా విషాదం కన్పిస్తున్నది. చిన్నచిన్న వ్యాపారం చేసే వ్యాపారులుకూడా మత దురహంకారానికి బలైపోయినారు, ఎన్నో కుటుంబాల ఆర్థికపరిస్థితి చిన్నాభిన్నం అయింది.

సి.పి.ఐ, టి.డి.పి, ఎం.ఐ.ఎం, సి.పి.ఐ.ఎం ప్రతిపక్ష రాజకీయపార్టీల హరు జరిగిన హింసాత్మక సంఘటనల గూర్చి సహేతుకచర్యలు చేసేది పోయి స్వార్థలబ్ధికోసం పదేపదే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టి ఉద్రిక్త పరిస్థితి నెలకొల్పుతున్నారు. బి.జె.పి. తెలంగాణా బంద్‌కు పిలుపునివ్వడంతో తాండూరులో జరిగిన మతఘర్షణలే నిదర్శనమని, ఇలాంటి ప్రకటనలు చేయొద్దని జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. కమిటీ హెచ్చరిస్తూ శాంతిసామరస్యాలను నెలకొల్పుటకు, ప్రయత్నించాలని ప్రతిపక్ష పార్టీలకు జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. ప్రధానకార్యదర్శి ఒక ప్రకటనలో విన్నవించారు.

విశృంఖలంగా కొనసాగుతున్న హింసాకాండను నిరోధించేందుకు జాతిని పునర్జీవింపజేయడానికి మనం సంయమనం పాటించి మతసామరస్యం కోసం పాటుపడాలి. పాతబస్తీలోని జనజీవనస్రవంతిలో తిరిగి సాధారణపరిస్థితి నెలకొల్పడమే ఇపుడు మన ముందున్న బాధ్యత అని గ్రహించి మతసామరస్య సాధనకు ప్రశాంత పరిస్థితి నెలకొల్పటానికి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న అన్నిరకాల చర్యలకు అన్నివర్గాల ప్రజలు సహకరించగలరని మతసామరస్యం కాపాడుటకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్.ఎస్.యు.ఐ. ఉద్యమించగలదని రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. ప్రధానకార్యదర్శి శ్రీ డి.రాములు సూచించారు.

ఈ మతఘర్షణలు జిల్లాలకు, జిల్లాలోని మారుమూల గ్రామాలకు వ్యాపించకుండా దేశసమైక్యతకోసం అన్ని వర్గాల ప్రజలు, సేవాసంస్థలు, యువజనులు, విద్యార్థినీవిద్యార్థులు ఈ మతఘర్షణలను రూపుమాపుటం తమవంతు కర్తవ్యంగా భావించి మతసామరస్యాన్ని కాపాడుటకు సహకరించగలరని జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. ప్రధానకార్యదర్శి శ్రీ పి.ప్రమోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

28 ఏళ్ళ తర్వాత మద్రాస్ 'తాజా' చిత్రం

'కొత్త ఒక వింత, పాత ఒక రోత' అన్న నానుడి వుందిగాని 'పాత'కు కాలం గడిచినకొద్దీ విలువ పెరిగే అవకాశం కూడా వుంది. పురాతన వస్తువులకు వున్న గిరాకీ మనకు తెలియనిదేంకాదు. అలనాడు ఎన్నడో మార్లిన్ మన్రో (శృంగార రసాధిదేవత అని మీకు తెలుసు) మరణించే ముందు కొద్ది నెలల వ్యవధిలో నటించిన చిత్ర సన్నివేశాలు కొన్నింటిని కలిపి ఒక మహోన్నత చిత్రరాజంగా విడుదల చేస్తున్నారు. ఆమె చివరి రోజులలో మానసిక వైక్లవ్యంతో నటించిన కొన్ని చిత్రాలలోని సన్నివేశాలు వాదవివాదాలలో చిక్కుకుని ప్రదర్శింపబడలేదు. వాటి వివరాలు కూడా సగం మరుగునే వున్నాయి. కొన్ని సన్నివేశాలలో నగ్నంగా కూడా నటించింది. ఈ చెదురుమదురు సన్నివేశాలన్నిటినీ అతి నేర్పుగా కలిపి ఒక మహోజ్జ్వల చిత్రంగా త్వరలో విడుదల చేస్తున్నారు.

"సమ్‌థింగ్స్ గాట్ టు గివ్" సినిమా మన్రో చివరి సినిమా, పూర్తికాని సినిమా కూడా. ఇందులోని సన్నివేశాలను కూడా ఈ చిత్రాన్ని తాజా చిత్రంలో ఇరికించారు. ఈ డాక్యుమెంటరీ చిత్రానికి "మార్లిన్; సమ్‌థింగ్ గాట్ టు గివ్" అని నామకరణం చేశారు.

మనుషులలో వింత మనుషులు వేరయా!

రియల్ ఎస్టేట్స్ వ్యాపారంలో ఘనత వహించిన, ఒకనాటి అమెరికన్ కోటీశ్వరుడు డొనాల్డ్ ట్రంప్ కీర్తి కిరీటానికి మళ్లీ ఆభరణం చేరింది. బోర్ కొట్టడంలో అత్యధిక మార్కులను పొంది ఉన్నత శిఖరాన్ని అధిరోహించిన డొనాల్డ్ గారికి ఈ అపూర్వ సత్కారం అందింది. డొనాల్డ్ ట్రంప్ ఇటీవల విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భార్య ఇవానాకు నిర్ణయించిన ప్రకారం చెల్లింపులు చెల్లించడం లేదు. తర్వాత మడొన్నాకు రెండవ స్థానం వచ్చింది. 'నవ్వు బిడ్' తరానికి చెందిన హీనమైన మోడల్ పాత్ర ధరిస్తుంది. రాకర్స్‌కు మూడవ స్థానం వచ్చింది. ఉత్తమ మొండిఘారు, మూర్ఖుడు. మొట్టికాయలు తినడంలో మమ్మదవంతుడు. కొంటెవాడే కాక పోకిరివాడు గూడా.

ఈ జాబితాలో చాలా మంది రాకర్స్ వున్నారు. ఐరిష్ గాయకుడు సినియాడ్ ఒకమార్ కూడా వున్నాడు. యువ సంగీతకారులు కూడా వున్నారు. ఈ జాబితాను 'బోరింగ్ ఇన్‌స్టిట్యూట్' వారు తమ వీడవ వార్షిక జాబితాగా విడుదల చేసారు. 'ప్రజలలో అసాధారణమైన రీతిలో అధిక స్థాయిలో ప్రత్యేక శైలి కన్పట్టినవారి మీద పర్యే చేసి ఈ జాబితాను తయారు చేస్తారు.

రిపోర్టర్ అపహరణ

కంపాలా, డిసెంబరు 20: కంపాలాలోని ప్రజల జీవన స్థితిగతులపై డాక్యుమెంటరీ తీయడానికి వెళ్లిన ఇటలీ టెలివిజన్ రిపోర్టర్‌ను, అతని డ్రైవరును, ఉత్తర ఉగాండాలో కంపాలా సమాచార మంత్రిత్వశాఖకు చెందిన ఒక అధికారిని తిరుగుబాటుదారులు అపహరించుకు పోయారు. ఆ ప్రాంతంలో తిరుగుబాటు వర్గాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురితోపాటు మరో ఇటలీ రిపోర్టర్, ఇద్దరు పూజారులు కాలొంగోనుంచి కిట్‌గమ్‌కు వెడుతుండగా 50 మంది తిరుగుబాటుదారులు వారిని అటకాయించి అపహరించుకుపోయారని, అయితే ఇద్దరు పూజారులను, మరో ఇటలీ రిపోర్టరును ఎటువంటి హానీచేయకుండా విడిచిపెట్టి మిగతా ముగ్గురినీ అపహరించుకు పోయారని ఇటలీ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

వరిపరిశోధనా కేంద్రలో అవకతవకలు

బందరు, డిసెంబరు 20: (నవవార్త): ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మూడేళ్లకొకసారి పర్యాయం అధికారులను బదిలీలు చేయటం మామూలు. అయితే అనేక శాఖల్లో రాష్ట్ర స్థాయి అధికారులు, ఈ విషయంలో శ్రద్ధాసక్తులు చూపకపోవటమో- మరేదైనా యితర కారణాలో తెలియదుగానీ దీనివల్ల పలువురు అధికారులు జిల్లాల్లో విలయ విధ్వంసాలుగా తయారవటం, కొందరు అవినీతి, అక్రమాలకు పాల్పడడం ఆఫీసుల్లో అనుచరులను నిర్బంధించుకుని, అనుకూలురుకాని వారిని వేధింపు చేయటం లాంటివి యదేచ్ఛగా సాగించే అవకాశాలకు దారి తీస్తున్నాయి.

1983-84 సంవత్సరంలో మచిలీపట్నంలోని మురుగునీటి సమస్య పథకం ఇంజనీర్‌గా శ్రీ కె. ఆర్.కె. ప్రసాద్‌ను నియమించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రాజేంద్రనగర్- హైదరాబాద్‌వారి క్రింద ఈ అధికారి పని చేస్తారు. గుంటూరు, హైదరాబాద్‌ల్లో ఆయన పైఅధికారులుంటారు.

ఇదే శాఖకు చెందిన వరి నిత్తనాల గురించి పరిశోధనా కేంద్రం బాపాగనగర్‌లో కూడా ఉంది.

అయితే 1989 అక్టోబరులో బాపాగనగర్ రోడ్డులోని రీసెర్చి సెంటరులోని అధికారి బదిలీ అయ్యాక ఆయన స్థానే కొత్తవారిని నియమించకుండా మురుగునీటి సమస్యయం అధికారి శ్రీ కె.ఆర్.కె. ప్రసాద్‌కే అదనపు ఛార్జీ అప్పగించారు.

అయితే ఈయన స్వయం పర్యవేక్షణలో యిక్కడ క్షేత్రాలు పండించేవాటిని చూడటం మానివేసి ఈ వ్యవహారాన్నంత ఒక ఏజన్సీ ఉద్యోగికి అప్పగించి, అక్షమమ 89 అక్టోబరులోనే తరలింపు చేసారు. ఈ వరి రీసెర్చి కేంద్రంలో వాణ్ణవ తరగతి ఉద్యోగులూ పరిగణించబడే మజ్దూరులు, ఒక గుమస్తా, ఒక సబ్ అసిస్టెంటు వుండాలి. కాని అనుకోకుండా ఈ విలేఖరి ఈ సెంటరుకు వెళ్తే మజ్దూరులు తప్ప ఎవరూ లేరు. అసలీ అధికారి ఇంజనీరేగాని శాస్త్రజ్ఞుడు కాదు.

మేనెల తుషామకు యిందులో దెబ్బతిన్న షెడ్ తాలూకు కలప వగైరాలు మాయమయ్యాయి. ఎలా మాయమైనాయనది తెలియలేదు. ఈ మజ్దూరులు విషయాలు చెప్పేందుకు భయపడుతున్నారు. అయినా లాలించటంతో ఎంతో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయినాయి. పత్రికల వారంటే ఈ వివరాలు వీరు చెప్పరని సాధారణ పౌరులుగా వ్యవహరించి సమాచారం రాబట్టడం జరిగింది.

యిందులో ఒక గుమస్తా వుంటారని, మరో సబ్ అసిస్టెంట్ కూడా వుంటారని, కొంత కాలంగా నిబంధనలకు విరుద్ధంగా ఏ పని చేయలేనని గుమస్తా అనటంతో ఇన్‌ఛార్జి అధికారి శ్రీ కె.ఆర్.కె. ప్రసాద్ సలహా మీద స్టోర్స్ పని అంతా సబ్-అసిస్టెంట్ చేతనే అధికారి జరిపించుకుంటున్నారని, గుమస్తాను అధికారి దుర్భాషలాడి వేధించటంతో ఆయన మానసికంగా బాధపడి అనారోగ్యానికి గురి అయి ఈ ఏడాది మార్చినుండి శెలవులో వున్నాడని తెలిసింది.

అడ్డు చెప్పే గుమస్తా (ఈ గుమస్తా పేరు మాత్రం తెలియలేదు) కూడా లేకపోవటంతో అక్రమాలు సాగుతున్నాయని, క్షేత్రాలలోని పంటను (వరి) రాత్రికి రాత్రికి కళ్లంలోని దాన్ని లారీల మీద అధికారి తరలించారని, యిది రికార్డులకు పూర్తిగా ఎక్కలేదని, యిపుడు ఖరీఫు సీజనులో కూడా ఈ తరలింపు కొనసాగుతున్నదని మూడాయగా తెలిసింది.

ఈ తరలింపులో పస్తం వుందని ఆరోపించబడుతూ అధికారికి సన్నిహితుడైన వ్యక్తిని వాణ్ణవ తరగతి ఉద్యోగిగా నియమించారని, ఆ పోస్టులో షెడ్యూల్డుకులాల వ్యక్తిని నియమించాల్సి ఉన్నా, తనకిష్టుడని ఈ నియామకం చేసారని కొందరన్నారు. ఎస్.సి., బి.సి. వారున్నా కూడా ఓసి నియమించారట.

90 ఏప్రిల్‌లో ఈ. కె.ఆర్.కె. ప్రసాద్‌పై నిత్తనాల సంపిణీ నలభాలపై మహజరు సీటిషను వచ్చిందని, అయితే ఆయనకు యిష్టుడైన ఉద్యోగి- బంధువులు సీటిషనులో సంతకాలు చేయటంతో ఆ ఉద్యోగి ద్వారా సీటిషనుదారులను ఏవేవో సాకులు చెప్పి మభ్యపరిచి గండం గట్టెక్కారనీ ఈ సహాయపడిన ఉద్యోగి పేరు మన్న కృష్ణమూర్తి అని యితను నకిలీ సర్టిఫికెట్‌తో ఉద్యోగం సంపాదించాడని వదంతి ఉంది.

శ్రీ కె.ఆర్.కె. ప్రసాద్‌పైన యిప్పటికి మూడు అభియోగాలు రావటం దర్యాప్తులు జరిగాయని కూడా తెలుస్తున్నది.

రాష్ట్ర అధికారులు ఈ ఆరోపణల పై నిష్పాక్షికమైన విచారణ జరిపించటం అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ అధికారిని, ఆయన అనుయాయులూ తయారైన సిబ్బందిని బదిలీ చేసి, ఎ.సి.బి. అధికారులతో దర్యాప్తు జరిస్తే ఆసక్తి కల్గిన కుంభకోణాలు వెలుగులోకి రాగలవని అంటున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ఈ విషయంలో శ్రద్ధ చూపటం అవసరమనిపిస్తున్నదని పలువురు అంటున్నారు.

ఈ అధికారికి భయపడి కొందరు పెదవి విప్పటం లేదు. ఆయన వ్యవహారాలకు యిష్టం లేదన్న 6గురు ఉద్యోగులను బదిలీ చేయించగలిగారంటే ఈ అవకతవకల అధికారికి పైస్థాయిలో గల పలుకుబడి ఎంత వుందో అర్థమవుతున్నది.



మతసామరస్యదీక్షా శిబిరంలో ప్రసంగిస్తున్న మల్కాజిగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ జి.సూర్యనారాయణరెడ్డి.

మల్కాజిగిరిలో మతసామరస్యానికి కాంగ్రెస్ నిరశన

హైదరాబాద్, డిసెంబర్ 20: నగరంలో శాంతి, సభ్యత, మతసామరస్యాలకోసం మల్కాజిగిరి చైర్మన్ శ్రీ సూర్యనారాయణరెడ్డి నాయకత్వంలో 19న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిరాహారదీక్ష జరిపారు. ప్రారంభంలో ఇటవల అల్లర్లలో మృతి చెందినవారి ఆత్మశాంతికై మౌనం పాటించారు. ఎం.పి శ్రీ నంది ఎల్లయ్య, శ్రీ సూర్యనారాయణరెడ్డికి పూలమాల వేసి దీక్ష ప్రారంభించారు.

హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ మతాలకు చెందిన ఇద్దరేసి ప్రముఖులు వేదికనలంకరించారు. ఎం.ఎల్.ఎ శ్రీ డి.నరసింగరావు, మాజీ ఎం.ఎల్.ఎ శ్రీ సర్వే సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితర కాంగ్రెస్ వాదులు దక్షలో కూర్చున్నారు.

శ్రీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నగరంలో జరిగిన దారుణ హత్యలను అంతా ఖండించాలని కోరారు. పట్టణ పౌరుల రక్షణ యీ దీక్ష లక్ష్యమన్నారు.

మతతత్వ శక్తులను సంఘ విద్రోహులను త్రిప్పికొట్టాలని శాంతిబాటకు వచ్చాదులు పట్టేటం చేయాలని శ్రీ నంది ఎల్లయ్య ఉద్బోధించారు. శ్రీ నరసింగరావు, తదితర ప్రతినిధులు ఇట్టి హత్యాకాండ మానవాళి మనుగడకే ప్రమాదకరమని అన్నారు. శ్రీ కలీల్ (హౌలాలి), శ్రీ పి.ఎల్లయ్యగౌడ్, శ్రీ సర్వే సత్యనారాయణ, శ్రీ జి.రామకృష్ణ, శ్రీ లింగారెడ్డి, శ్రీ వీరేష్‌యాదవ్ ప్రసంగించారు. (కం)

చమురు ధరలతో ఋణ భారాలతో కొత్తసమస్యలు

వాషింగ్టన్, డిసెంబరు 20: సింధు శాఖ సంక్షోభం మూలంగా చమురుధరల విపరీత పెరుగుదలవలన వర్తమాన, పేదదేశాల ఋణ సంక్షోభం నిభాయించుకోటంలో, కొత్త సమస్యలు ఎదురయినాయి. అయితే ఆర్థిక అభివృద్ధికి అనువైన పరిస్థితులను ఋణగ్రస్త దేశాలు క్రియాశూన్యంగా వున్న విషయం కూడా, చమురు ధరల విపరీత పెరుగుదలవలన ప్రస్ఫుటం అయిందని, ప్రపంచ బ్యాంకి తెలియచేసింది.

వరుసగా మూడు సంవత్సరాల పాటు సుస్థిరత దరిమిలా, తృతీయ ప్రపంచ దేశాలుగా పేర్కొనబడుతున్న వర్ధమాన, పేద దేశాల ఋణం యీ సంవత్సరం 6 శాతం హెచ్చి, 1.34 ట్రిలియన్ డాలర్‌లపై చిలుకుకు చెరుకొంటుందని బ్యాంకి వివరించింది.

ఋణం పెరుగుదలలో కొత్తగా చేసిన అప్పులూ వేరే కరెన్సీలలో చేకూరిన ఋణాలకు సంబంధించి డాలర్‌లలో వాటి వాస్తవికమైన విలువ కూడా ప్రస్ఫుటం అవుతవని, బ్యాంకి వివరించింది. అయినప్పటికీ, ఋణాలు తిరిగి చెల్లింపులో అయి వ్యయాలకు, ఎగుమతి ఆర్జనలకు మధ్య విస్తృతి స్వల్పంగా అయినా మెఱుగుపడటం కారణంగా మొత్తంమీద ఋణ సంక్షోభం ప్రస్తుతం "కొంచెం తక్కువ తీవ్రత"లోనే వుందని ప్రపంచ బ్యాంకి విపేదిక వివరించింది.

అన్నాడి.ఎం.కె.కార్యాలయభవనం స్వాధీనం

మద్రాసు, డిసెంబరు 20: ఇక్కడ లాయిడ్స్ రోడ్డులోని అఖిలభారత అన్నా డి.ఎం.కె ప్రధాన కార్యాలయ భవనమును కుమారి జయలలిత నాయకత్వంలోని పార్టి బుధవారం స్వాధీనం చేసుకుంది.

ఈనెల 14న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశంమేరకు, ఆవరణలో ఎలాంటి రాజకీయ కార్యకలాపాల ప్రదర్శన లేకుండా ప్రశాంతంగా భవనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పార్టీ అధినేత కుమారి జయలలిత పార్టీ ప్రధాన కార్యాలయానికి రాలేదని గట్టి సోమవారమే ఆమెకు భవనం తాళం చెవిని న్యాయవాది శ్రీ కె.సుబ్రహ్మణ్యం అందజేశారని ఆఫీసు కార్యదర్శి శ్రీ సి.అరంగనాయకం విలేకరులకు చెప్పారు.

పార్టీనుండి విడిపోయిన శ్రీ తిరునావుక్కరసు నాయకత్వంలోని వర్గంవారు ఈ ఆఫీసు భవనం తమదని వేసి పెట్టినందున కోర్టుకెక్కవలసివచ్చింది.

తమిళనటుడు రామనాథన్ మృతి

మద్రాసు, డిసెంబర్ 20: ఒకనాటి ప్రఖ్యాత తమిళనటుడు, సినీనటి మనోరమ భర్త ఎస్.ఎం.రామనాథన్ గుండెపోటుతో తమ 61వ ఏట 18న మృతిచెందారు. ఆయన మొదట్లో నాటకాలలో నటించారు.1954లో మనోరమతో విడిపోయారు.

నర్సింగరావు మృతిక ఎ.బి.వి.పి. విచారం

హైదరాబాద్, డిసెంబర్ 20: నగర బి.జె.పి.నాయకుడు, బర్కత్‌పురా డివిజన్ కార్పొరేటర్ శ్రీ అది నర్సింగరావు ఆకస్మిక మృతి వల్ల ఎ.బి.వి.పి. రాష్ట్రశాఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. యువకుడు, స్నేహశీలి కష్టించి పైకివచ్చిన ప్రజానాయకుని మరణం నగర భారతీయజనతాపార్టికి, భాగ్యనగరం ప్రజలకు తీరనిలోటని తెలుపుతూ తన సంతాపాన్ని వెలిబుచ్చింది.

శ్రీ నర్సింగరావు భౌతికకాయానికి ఎ.బి.వి.పి. రాష్ట్రనాయకులు శ్రీ గౌరి శంకర్, ప్రేమేందర్, షణ్ముఖులతో పాటు అనేకమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు నివాళులు అర్పించారు.

మలక్‌పేటలో శాంతిసంఘం

హైదరాబాద్, డిసెంబర్ 20: ఘర్షణల నివారణకు శాంతిపరిరక్షణకు మలక్‌పేటలోని ఆఫీసర్స్‌కాలనీలో ఒక సంఘం ఏర్పాటుచేశారు. అందులో 20మంది సభ్యులున్నారు. రాత్రులు యువకులు ఇండ్లకప్పలపై కూర్చుని నిఘావేసి వుంచుతున్నారు. వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

నిర్మల్ ఎం.ఎల్.ఎ శ్రీ ఎస్.వేణుగోపాలాచారి, ఆదిలాబాద్ జడ్.పి.పి చైర్మన్ శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి.

కడెంలోసరస్వతి చక్కెర ఫ్యాక్టరీ

నిర్మల్, డిసెంబర్ 20: ఆదిలాబాద్ జిల్లా కడెం మండలంలో సరస్వతి కోఆపరేటివ్ చక్కెర కర్మాగార నిర్మాణానికి లైసెన్స్ వచ్చినట్లు ఆదిలాబాద్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ శాసనసభ్యులు డా. సముద్రాల వేణుగోపాల్ సంయుక్తంగా తెలిపారు.

చక్కెర ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై ఇటీవల ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అధికారులు, రైతులను తీసుకొని మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలోగల 'ప్రవర' సహకార చక్కెర ఫ్యాక్టరీ సందర్శించి వచ్చారు. ఈ సందర్భంగా వారు నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవర చక్కెర ఫ్యాక్టరీ స్ఫూర్తితో జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.

భారత్-అమెరికా ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: ఆదాయపన్ను ఎగవేతను అరికట్టేందుకు రెండుదేశాల పన్నుపడకుండా చూచేందుకు అమెరికా, భారతదేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మకఒప్పందం 1991లో అమలులోకి వస్తుంది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు రెండు దేశాలూ తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా అమెరికన్ కీగల్ ప్రాసీజర్లు పూర్తి అయ్యాయని అమెరికా మనదేశానికి తెలిపింది.

ఈ ఒప్పందం భారతదేశంలో 1991 ఏప్రిల్ 1 నుంచి, అమెరికాలో 1991 జనవరి 1 నుంచి అమలులోకి వస్తుంది. వ్యాపారులకు, వ్యక్తిగత పేరులకు, విదేశాలనుంచి వచ్చి స్థిరనివాసమేర్పరచుకున్న వారికి ఈ రెండు దేశాలలో న్యాయసమ్మతమయిన పన్ను విధానాన్ని ఈ ఒప్పందం ప్రవేశపెడుతుంది. వ్యాపారాన్ని పెట్టుబడులను బట్టి ఆదాయపన్ను విధించడం జరుగుతుంది. ఇతర సంస్థలకు ఎంత ఆదాయం వరకు పన్ను విధించాలనే విషయమై రెండుదేశాల మధ్య ఒక అవగాహన కుదరవలసివుంది. ఈ ఒప్పందం ప్రకారం ఒక దేశంలో ఏదైనా సంస్థకు వ్యాపారలాభాలు వచ్చినట్లైతే విదేశాలలో ఆ సంస్థకు సంబంధించి శాఖలుంటే అక్కడ కూడా పన్ను విధిస్తారు.

నేడేవిడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

శోభన, లక్ష్మీకళ, గీత(రామచంద్రాపురం)నందు రోజూ 4 ఆటలు ఇతర థియేటర్లలో రోజూ 3 ఆటలు.

ముఖ్య గమనిక: అన్ని థియేటర్లలో ఉదయం ఆటలు ప్రదర్శించబడుచున్నవి. ప్రేక్షకుల సౌకర్యార్థం సెకండ్‌షోలు రద్దు చేయడమైనది.

ప్రతిరోజూ రాత్రి 9.00 గం.ల తదుపరి వివిధ భారతినుండి ప్రత్యేక రేడియో కార్యక్రమంను వినగలరు.



దేవి70ఎం.ఎంఎ/సి, హైదరాబాద్, నేడు 4 ఆటలు 8.30, 10.45, 1.45, 5.45; **మనోహర్**ఎ/సి, సికింద్రాబాద్, 10.45, 2.00, 6.00; **పరమేశ్వరి 35ఎం.ఎం** ఎ/సి, హైదరాబాద్, 10.45, 2.45, 6.45; **మీరాథియేటర్**ఎ/సి, ఖైరతాబాద్, 11.00, 2.00, 6.00; **సత్యం70ఎం.ఎం**ఎ/సి, అమీర్‌పేట్, 11.45, 2.45, 6.45; **కోఠార్క్70ఎం.ఎం**ఎ/సి, దిల్‌సుక్‌నగర్, 11.45, 2.45, 6.45; **శ్రీద్వారకామాయి**ఎ/సి, మల్కాజిగిరి, 12.00, 2.45, 6.45; **శ్రీరమణ70ఎం.ఎం**ఎ/సి, అంబర్‌పేట, 11.00, 2.00, 6.00; **అరాధన70ఎం.ఎం**ఎ/సి, తార్నాక, 12.15, 2.45, 6.45; **శోభన** ఎ/సి, బాలానగర్; **లక్ష్మీకళా70ఎం.ఎం.**ఎ/సి, మూసాపేట, 11.00, 2.00, 6.00, 9.00; **గీత**ఎ/సి, రామచంద్రాపురం, 12.00, 3.00, 7.00, 10.00

ఉదయం ఆటలు

శాంతిఎ/సి, నారాయణగూడ, ఉదయం 11.30 గం.లకు; **మంజీరా** ఎ/సి, సికింద్రాబాద్, ఉదయం 11.15 గం.లకు.

అడ్వాన్స్ బుకింగ్: దేవి70ఎం.ఎంనందు ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.వరకు, సా.4.00 గం.లనుండి 5.00 గం.ల వరకు కలదు.

రామయ్యచిత్రమందిర్ఎ/సి, వరంగల్; **సునిల్**ఎ/సి, వరంగల్; **శ్రీదేవి**ఎ/సి, హన్మకొండ; **శ్రీనివాస**, ఖమ్మం; **లలితమహల్70ఎం.ఎం** ఎ/సి, నిజామాబాద్; **నటరాజ్**ఎ/సి, నిజామాబాద్; **సత్యం70ఎం.ఎం**ఎ/సి, ఖమ్మం, ఉదయంఆటలు; **వెంకటసాయి70ఎం.ఎం**ఎ/సి, కరీంనగర్; **తిరుమల70ఎం.ఎం**ఎ/సి, కరీంనగర్; **శకుంతల**, కోదాడ

ప్రారంభ చిత్రం **కిన్నెరథియేటర్**ఎ/సి, కోరుట్ల

—లక్ష్మీనరసింహాఫిలిమ్స్(ప్రై)లిమిటెడ్.

క్రిస్మస్ వేడుకులకు
ఆప్కో సంతరించే అందాలు

20% ప్రత్యేక తగ్గింపు
అన్ని రకాల వస్త్రాలపైన*

కుటుంబానికి కావలసిన క్రిస్మస్ వస్త్రాలు ప్రేమతో అంచించువారు ఆప్కో. అందమైన సిల్క్ మరియు చేనేత చీరలు. అద్భుతమైన డ్రస్ మెటీరియల్, షర్టింగ్స్, సూటింగ్స్ మరియు రెడిమేడ్స్

కొత్త అందాలతో శుభాకాంక్షలు తెలుపుతూ-క్రిస్మస్‌కి.

ఆప్కో వస్త్రవాహిని :
● సిల్క్ చీరలు ● కాటన్ చీరలు ● బ్లౌజు మెటీరియల్ ● డ్రస్ మెటీరియల్ ● పురుషుల కోసం వస్త్రాలు ● పిల్లలకోసం వస్త్రాలు ● గృహోపకరణ వస్త్రాలు ● ఫర్నిషింగ్ మెటీరియల్ ● దుప్పట్లు

ఆప్కో

ఆంధ్రప్రదేశ్ ఔన్నత్యపు
నిలువుటద్దాలు ఆప్కో చేనేతలు

*ఇంకా 40% తగ్గింపు పొందండి పాలియెస్టర్ సూటింగ్స్ మరియు షర్టింగ్స్‌పై

జి.ఓ.యం.ఎస్.నం. 330 తేది. 16-8-1990 ప్లానింగ్ మరియు ప్లానింగ్ (F.W. A&L) డిపార్టుమెంటు వారిచే విడుదల చేయబడిన ఉత్తర్వుల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లతో సహా ఆప్కోనుండి వస్త్రాలు కొనుగోలు చేయుటకై 31-3-1991 వరకు ప్రత్యేక పండుగ అడ్వాన్సును వినియోగించు కొనడానికి ఇవ్వబడు అర్హులు.

AKSHARA (H):APSO:1452:90

Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-365/5, Gagannahal, Domalguda, Hyderabad-500029, Editor:G.Sreerama Murthy, (Hyderabad) Phones: Business: 68092: Editorial: 68037